1-8Pg1exHMNWJQE.qxd:1-8Pg1exHMNWJQE.qxd 1/1/02 6:25 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-8-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 181 పేజీలు: 12 వెల: 6.50

**ఉత్తరాదిన భారీ వర్షాలు: హిమాచల్‌లో 170 మంది మృతి**

**మాలేగాం పేలుళ్ల కేసులో ఏడుగురు నిందితులు నిర్దోషులే**

5లో

# హరిత రాజధాని అమరావతి

## ఎటు చూసినా ప్రకృతి అందాల పరిమళం

### ఔషధ మొక్కలకు ప్రాధాన్యంతో హరిత ప్రణాళిక

### సింగపూర్ బిడదారి ప్రాజెక్టు తరహా నిర్మాణాలు

### గ్రీన్, బ్లూ మాస్టర్‌ప్లాన్‌పై సిఎం చంద్రబాబు సమీక్ష



**విజయవాడ, జూలై 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నగరాన్ని అతిపెద్ద లంగ్ స్పేస్ నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అమరావతి ఇన్ నేచర్ అనే కాన్సెప్టుతో హరిత ప్రణాళికల్ని అమలు చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్‌బ్లూ మాస్టర్ ప్లాన్‌పై సిఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాజధానిలో నిర్మితం అవుతున్న ప్రధాన ట్రంక్‌రోడ్లు, అనుబంధ రహదారులు, ఎల్పీఎస్ లేఅవుట్లవద్ద నిర్మించే రహదారులు, బఫర్ జోన్లు, గ్రీన్ జోన్లు, ముఖ్యమైన కూడళ్లను అత్యంత ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు వీలుగా పచ్చదనాన్ని పెంపొందించాలని సిఎం స్పష్టంచేశారు. రహదారుల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఔషధమొక్కలు నాటటంతోపాటురాజధాని ప్రాంతం అంతా జీవ వైవిధ్య ప్రాంతంగా మారాలని పేర్కొన్నారు. గ్రీన్ బెల్ట్, బఫర్ జోన్లలో దేశీయ వృక్ష జాతులు ఉండేలా చూడాలని సూచించారు. అలాగే రివర్ ఫ్రంట్‌ను అత్యంత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు.

**బ్లూ, గ్రీన్, పుష్ప వికసిత రాజధాని.**

గ్రీన్, బ్లూ నగరంగా అమరావతిని తీర్చిదిద్దటంతో పాటు ఏడాది పొడవునా వివిధ కాలాల్లో వేర్వేరు జాతుల పుష్పాలు వికసించి ఆహ్లాద పరిచేలా మొక్కలు నాటాలని సిఎం పేర్కొన్నారు. ప్రజలు, పర్యాటకులు వాటి గురించి మాట్లాడుకునేలా ఈ పుష్పాలు సీజన్ల వారీగా వచ్చేలా ప్రణాళిక చేపట్టాలని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో వివిధ ఫల, పుష్ప జాతులకు చెందిన మొక్కలు, చెట్లు ఉండేలా కార్యాచరణ చేపట్టాలని ఎడిసి అధికారులకు సూచించారు.

అమరావతిని సుందరంగా తీర్చిదిద్దేందుకు బెంగళూరు నగరంతో పాటు సింగపూర్ సహా వివిధ ప్రాంతాలను కూడా పరిశీలించాలని పేర్కొన్నారు. అలాగే ఔషధ మొక్కలు, అరుదైన, అంతరించి పోతున్న జాతుల మొక్కలు, వృక్షాలను కూడా సంరక్షిస్తున్న ప్రాంతంగా అమరావతి ఉండాలని సూచించారు. ఔషధ మొక్కలను పెంచేందుకు ప్రముఖ యోగాగురు బాబారామ్ దేవ్ నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎపిలో నర్సరీలు కలిగిన ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన కడియంను కూడా ప్రోత్సహించేలా చూడాలన్నారు. హిమాలయాల నుంచి కన్యాకుమారి వరకూ వివిధ ప్రాంతాల్లో ఉన్న దేశీయ వృక్ష జాతులను కూడా అమరావతిలో పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ గ్రీన్ ప్రాంతం అంతా కాలుష్యాన్ని నియంత్రించటంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేలా ఉండాలని స్పష్టం చేశారు. అమరావతి బ్యూటిఫికేషన్ ప్రణాళికలో స్థానికంగాఉన్న యూనివర్సిటీలు, విద్యార్థుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. చారిత్రక నగరంగా అమరావతి సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడటంతో పాటు ఆధునికంగా పార్కులను తీర్చిదిద్దాలని అన్నారు.

**సేదదీరేలా కృష్ణా రివర్ ఫ్రంట్**

రాజధాని అమరావతి నగరంలోనూ అత్యంత నాణ్యమైన, అందరికీ అందుబాటులో గృహ నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సింగపూర్‌లోని బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలోనే రాజధాని నగరంలో గృహ నిర్మాణ ప్రాజెక్టుల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చెట్లు, పార్కులు నిర్మించాలని స్పష్టం

>>2



# సిఐడి మాజీ చీఫ్ సంజయ్‌కి షాక్

### ముందస్తు బెయిలును రద్దు చేసిన 'సుప్రీం'

### 3 వారాల్లో లొంగిపోవాలని ఆదేశం

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సిఐడి మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ ఈ మేరకు గురువారం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ముందు లొంగిపోవడానికి సంజయ్‌కు 3 వారాల సమయం ఇచ్చింది. సంజయ్ కస్టడీ కోసం మేజిస్ట్రేట్ కోర్టులో దర్యాప్తు సంస్థ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని, అదే విధంగా బెయిల్ కోరుతూ నిందితుడు మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది.

అగ్నిమాపక విభాగం డిజిగా చేసిన సమయంలో నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ నిర్ధారించినట్లు వివరాలను రాష్ట్రప్రభుత్వం కోర్టుకు అందజేసింది. అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో సంజయ్‌పై ఎపి ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో ఆయనకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ అమానుల్లా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి ధర్మాసనం తాజాగా గురువారం తీర్పు వెలువరించింది. సంజయ్‌కి ముందస్తు బెయిల్ ఇస్తూ రాష్ట్ర హైకోర్టు 49 పేజీల తీర్పు ఇవ్వడంపైనా గత విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్ పూర్తిచేసినట్లు ఉందంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

>>2

# రేపటి నుంచి 'అన్నదాతా సుఖీభవ'

### మొదటి విడతలో ఒక్కో రైతుకు రూ. 5 వేలు

**విజయవాడ, జూలై 31,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఆగస్ట్ 2న అమలు చేయాలని నిర్ణయించినట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. రైతులకు విడుతల వారిగా అందించే పెట్టుబడి సాయంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో ఈపథకాన్ని సిఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. దీంతో రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు లబ్ది పొందుతారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున మొత్తం రూ.2,342.92 కోట్ల నిధుల్ని వారి ఖాతాలో ప్రభుత్వం నేరుగా జమ చేయనుంది. 'అన్నదాత సుఖీభవ' అమలు సన్నద్ధతపై గురువారం సచివాలయంలో ఆర్థిక, రెవెన్యూ, జలవనరులు, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలోపాల్గొన్న జిల్లా కలెక్టర్లకు సిఎం పలు ఆదేశాలు జారీ చేశారు.

అర్హులైన ప్రతీ రైతుకూ అన్నదాత సుఖీభవ అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యతగా గుర్తు పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

>>2

# 31న కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు హంద్రీనీవా నీళ్లు

**విజయవాడ, జూలై31, ప్రభాతవార్త ప్రతినిధి:** సముద్రంలోకి వృధాగా పోతున్న నీటితో రిజర్వాయర్లు నింపాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లోని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులకు ఈ నీటిని తరలించాలని సిఎం దిశానిర్దేశం చేశారు. గురువారం సచివాలయంలో సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు సమర్ధ నీటి నిర్వహణపై జల వనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతీ నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక ఉండాలని సిఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల్లో 771 టీఎంసీల మేర నీటినిల్వలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే మధ్య స్థాయి ప్రాజెక్టుల్లో 43 టీఎంసీలు, చిన్న నీటి చెరువుల్లో 67 టీఎంసీల మేర నీరు నిల్వ ఉందని తెలిపారు. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా రిజర్వాయర్లు, చెరువుల్లో 882 టీఎంసీల మేర నీరుఉన్నట్టు వివరించారు. ప్రస్తుతం కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రవాహాలు కొనసాగుతున్నందున రాయలసీమలోని ప్రాజెక్టులకు నీటిని తరలించే అంశంపై సీఎం అధికారులకు దిశా నిర్దేశంచేశారు. నదుల్లోకి ఇంకా ఎన్నిరోజుల పాటు ప్రవాహాలు కొనసాగే అవకాశం ఉందని ఆరా తీశారు. సోమశిల, కండలేరు, గండికోట,తదితర రిజర్వాయర్లన్నీ నింపాలని సిఎం ఆదేశించారు.

## సింగపూర్ పెట్టుబడులు

# రూ. 45 వేల కోట్లు!

### వచ్చే ఐదేళ్లలో రానున్న వివిధ ప్రాజెక్టులు

### రికార్డులను సరిచేయడానికే సింగపూర్ పర్యటన

### 4 రోజుల్లో సిఎం 26 ముఖాముఖి సమావేశాలు

### పర్యటన వివరాలు వెల్లడించిన మంత్రి లోకేష్



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే అయిదేళ్లలో గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్టిమెంట్ కార్పొరేషన్ (జిఐసి) సింగపూర్ సావరిన్ ఫండ్ ద్వారా ఎపిలో 45వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామని రాష్ట్ర విద్య, ఐటి, శాఖల మంత్రి నారా లోకేష్. తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 4రోజులపాటు విజయవంతంగా సింగపూర్‌లో పర్యటన పూర్తిచేశాం, ఇది రాష్ట్రంలో యువతకు గుడ్ న్యూస్, జగన్‌కు బ్యాడ్ న్యూస్ అని రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ అన్నారు. ఉండవల్లి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రానికి పెట్టుబడుల సాధన, బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 4రోజుల పాటు నిర్వహించిన సింగపూర్ టూర్ విశేషాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. 1995నుంచి సింగపూర్‌తో సిఎం చంద్రబాబుకు అనుబంధం ఉంది. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నేరపూరిత రాజకీయాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఉదయం 8 నుంచి రాత్రి 11.30వరకు రాష్ట్రంకోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. సిఎంతోపాటే మేంకూడా పోటీపడి పనిచేస్తున్నాం. రికార్డులను సరిచేయడానికే వెళ్లామన్నారు. అధికారంలో ఉన్నా,లేకపోయినా చంద్రబాబును అక్కడి ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు.

**పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్ర..**

మురళీకృష్ణ అనే వ్యక్తి సింగపూర్ ప్రభుత్వానికి మంత్రులు, అధికారులు, హైకమీషనర్‌కు రాష్ట్రంలో అస్థిరమైన ప్రభుత్వం ఉందని, పెట్టుబడులు పెట్టొద్దని ఈ మెయిల్ పంపారు. మేం ఆరా తీస్తే ఆ వ్యక్తి పెద్దిరెడ్డికి చెందిన పిఎల్ఆర్ కంపెనీతో, వైసిపి నేతలతో తరచూ మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకునేందుకే ఇటువంటి కుట్రలకు తెరలేపారు. టిసిఎస్‌కు 99 పైసలకే భూములిస్తే కోర్టులో కేసులు వేశారు. చెన్నయ్‌లో ఒక కంపెనీకి ఇబ్బంది వస్తే రాజకీయాలకు అతీతంగా అక్కడ రాజకీయా పక్షాలన్నీ సింగపూర్ హైకమిషనర్ వద్దకు వెళ్లారు. రాజకీయ పోరాటం చెన్నయ్ వరకే, బయటకు వచ్చాక మేమంతా తమిళనాడు వాళ్లం, రాష్ట్రం కోసం కలిసికట్టుగా ప్రయత్నిస్తామని వారుచెప్పారు. మన రాష్ట్రంలో రాష్ట్రాభివృద్ధి కోసం బాండ్స్ విడుదల చేస్తే ఆర్ బిఐ నుంచి అందరికీ ఈమెయిల్ ద్వారా తప్పుడు ఫిర్యాదులు చేశారు. ఇటువంటి వారివల్లే ఎపి బ్రాండ్ పడిపోతుంది.

**పట్టుదలతో పరిశ్రమలు రప్పిస్తున్నాం**

సిబిఎన్ 4.0 అంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. 2024లో గెలిచిన వెంటనే ఆదిత్య మిట్టల్‌తో జూమ్ కాల్‌లో చర్చించాను. ఎన్ ఎండిసి రా మెటీరియల్ కోసం సిఎంతో మాట్లాడి గ్రీన్ సిగ్నల్ ఇప్పించాను. ప్రధానితో ఈ విషయమై 3సార్లు చంద్రబాబు మాట్లాడారు. త్వరలో ఆ ప్రాజెక్టు శంకుస్థాపన చేస్తాం.

2029 నాటికి కమర్షియల్ ప్రొడక్షన్ ప్రారంభమవుతుంది. భారతదేశంలోనే అతిపెద్ద డాటా సెంటర్ విశాఖకు రాబోతోంది. ముంబాయి వెళ్లి టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ తో చర్చలు జరిపామన్నారు. దాంతో టాటా పవర్, టిసిఎస్ రాష్ట్రానికి వచ్చాయి.

టాటా పవర్ 7గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులను ఏర్పాటుచేయబోతోంది. దావోస్ కి వెళ్లినపుడు కాగ్నిజెంట్ సిఇఒను కలిశా. విశాఖవస్తే 99 పైసలకు భూమి ఇస్తామని టిసిఎస్ రావడంతో ఆ తర్వాత కాగ్నిజెంట్ వచ్చింది.

రాబోయే నాలుగేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

>>2



## మహిళల ఉచిత బస్సుకు 'స్త్రీశక్తి' పేరు

### 15 నుంచి అమలుకు సర్కార్ చర్యలు

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీ అమలుకు శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకానికి పేరు ఖరారైంది. మహిళాలోకం శక్తిని చాటేలా 'స్త్రీ శక్తి' అనే పేరును రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. పేరుకు తగ్గట్టుగానే పథకాన్ని శక్తివంతంగా, సమర్థంగా అమలు చేసేందుకు సర్కారు పక్కాగా చర్యలు తీసుకుంటోంది. జీరో ఫెయిర్ టికెట్ జారీ కోసం నేటి నుంచి ఆర్టీసీ సిబ్బందికి డిపోల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. సూపర్ సిక్స్‌లో

>>2



గురువారం సింగపూర్‌లో జెటిసి పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధులతో మంత్రి నారాయణ

## అమరావతిలో అత్యాధునిక ప్రజా రవాణా వ్యవస్థ

### సింగపూర్ ల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ప్రతినిధులతో మంత్రి నారాయణ భేటీ

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతికి ప్రజా రవాణా వ్యవస్థను అత్యంత ఆధునీకంగా ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ చేసారు.ఇందులో భాగంగా సింగపూర్‌లో రవాణా, రహదారి వ్యవస్థను పరిశీలిస్తున్నామన్నారు. ఆ దిశలో సింగపూర్‌లో సంస్థల సహకారం తీసుకుంటున్నామన్నారు. సింగపూర్‌లో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణపర్యటన కొనసాగుతోంది. రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి ఆయన అధ్యయనం చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం సింగపూర్ ల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ప్రతినిధులతో మంత్రి నారాయణతో పాటు సీఆర్డీయే కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతి ప్రాంతంలో రోడ్డు రవాణాపై వారితో చర్చించారు. సింగపూర్‌లో ఉపరితల రవాణా మౌలిక వసతుల కల్పనను ల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ పర్యవేక్షిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌ల ఏర్పాటును ఈ అథారిటీ పర్యవేక్షించనుంది. ఇక సింగపూర్‌లో జెటిసి పౌల్ట్రీ ప్రాసెసింగ్ హబ్‌ను సైతం మంత్రి నారాయణ బృందం సందర్శించింది.

ఈ యూనిట్ సింగపూర్‌లోని మొట్టమొదటి వన్ స్టాప్ పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్‌గా పని చేస్తుంది. అంటే.. లైవ్ చికెన్, చికెన్ ప్రాసెసింగ్, ప్యాకింగ్, డెలివరీ చేస్తున్న విధానాలను ఈ బృందం అధ్యయనం చేసింది. ఇక చికెన్ వ్యర్థాలతో సైతం ఇతర ఉత్పత్తులను ఈ యూనిట్ తయారు చేస్తుంది. రాష్ట్రంలో చికెన్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసే ఈ తరహా యూనిట్లను ఏర్పాటు చేసే దిశా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. బ్రాండ్ ఎపి ప్రమోషన్ కోసం.. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమేలక్ష్యంగా జులై 26వ తేదీన సింగపూర్‌కు సిఎం చంద్రబాబు,

>>2

# రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన



గురువారం నెల్లూరులో మీడియాతో మాజీ సిఎం జగన్

### సూపర్ సిక్స్‌ల పేరుతో ప్రజలకు వెన్నుపోటు

### ప్రెస్‌మీట్‌లు పెడితే కేసులు నమోదా?

### ప్రతి నియోకవర్గంలో బెల్ట్ షాపులు, ఎమ్మెల్యేలకు ముడుపులు: మాజీ సిఎం జగన్ విమర్శలు

**నెల్లూరు, జూలై 31 ప్రభాతవార్త:** ప్రజలు ప్రతిపక్ష నేతను కలవకుండా రోడ్లు అడ్డంగా తొవ్వించిన నాయకుడు చంద్రబాబునాయుడు అని ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంట్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తుందని విమర్శించారు. నేను వస్తున్నానని 2 వేల మంది పోలీసుల్ని మోహరించారు. డిఐజి కూడా నెల్లూరులో తిష్ట వేయడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు.

ప్రతిపక్షనేతను చూస్తే ఎందుకయ్యా నీకంత భయం అని ఎద్దెవచేశారు. సూపర్ సిక్స్‌లపేరుతో చంద్రబాబు నాయుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. వైఎస్సార్సీ నేతలందర్ని అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారని ఈ దుర్మార్గపు పాలన ఎంతో కాలం కొనసాగదని ఆయన విమర్శించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై 14 కేసులు,మిధున్‌రెడ్డి అరెస్టు, వల్లభనేని వంశీ అరెస్టు, పెర్నేనినాని, ఆయన సతీమణిని కూడా అరెస్టు చేశారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొడుకును అరెస్టు చేయించాడు, చిన్నతనంలో జరిగిన సంఘటనను గుర్తు పెట్టుకొని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపైన కక్ష సాధిస్తున్నాడు. రైతు భరోసాని చంద్రబాబు నాయుడు కూని చేశారు. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ దిగజారిపోయింది. రెడ్‌బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో పరిపాలన సాగుతోంది. ప్రసన్న

>>2



గురువారం ఆపరేషన్ ట్రేస్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిజిపి హరీష్ గుప్తా

# 'ఆపరేషన్ ట్రేస్'

### రాష్ట్రంలో తప్పిపోయిన బాలికలను గుర్తించే ప్రత్యేక కార్యక్రమం

### నేటి నుంచి స్పెషల్ డ్రైవ్

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తప్పిపోయిన బాలికలను గుర్తించి, వారిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం ఆపరేషన్ ట్రేస్ ప్రారంభమైందని డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను

>>2

1-8pg2exHMNWJQE.qxd:1-8pg2exHMNWJQE.qxd 1/1/02 6:30 AM Page 1





గురువారం తులసీదాస్ జయంతి సందర్భంగా చిత్రకూట్‌లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించిన యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

# హరిత రాజధాని అమరావతి

>> చేశారు. 250 ఎకరాలప్రాంతంలో 10 వేల మంది నివసించేలా బిడదారి ఎస్టేట్ ను నిర్మించారన్నారు. అలాగే ప్రకృతిలో సేదదీరేలా వివిధ ప్రాంతాలను తీర్చిదిద్దాలన్నారు. రాజధానిలో నిర్మించే వివిధ పార్కుల్లో వివిధ దేశాల పేర్లను పెట్టటంతోపాటు ఆయా దేశాల్లో పెరిగే పుష్ప జాతుల మొక్కలు ఉండేలా చూడాలన్నారు. ప్రధాన రహదారులకు ప్రకృతి పేర్లు కలిసొచ్చేలా పెట్టాలని స్పష్టం చేశారు. అలాగే అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు సహా కాలువల వ్యవస్థను కూడా అత్యంత సుందరంగా కనిపించేలా ప్రణాళికలు చేయాలని స్పష్టం చేశారు. కృష్ణాతీరం ఇరువైపులా అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా మార్చాలన్నారు. రహదారి మార్గాలకు ఇరువైపులా సైక్లింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. శాఖమూరు రిజర్వాయర్‌ను 50 ఎకరాల ప్రాంతంలో సిద్ధం చేస్తున్నట్టు ఎడిసి అధికారులు సిఎంకు వివరించారు. ఆ సరస్సు చుట్టూ గ్రీనింగ్‌తో పాటు సేదతీరేందుకు వీలుగా చెట్లను నాటాలని సిఎం సూచించారు. రహదారుల వెంట వెళ్తున్న వారు కూడా ప్రకృతిని ఆస్వాదించేలా బ్యూటిఫికేషన్ జరగాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మరోవైపు కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజికి ఎగువన ఉన్న ఆరు దీవుల్ని కూడా సుందరంగా తీర్చిదిద్ది రివర్ ఫ్రంట్‌లను ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు వివరించారు. అయితే పర్యావరణానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉండవల్లి కొండ ఉన్న ప్రాంతం నగరంలో మధ్యన ఉంటుందని ఎక్కడి నుంచి చూసినా పూలతో అందమైన వనంలా కనిపించేలా మొక్కలు నాటాలని అన్నారు.

# ‘ఆపరేషన్ ట్రేస్’

>> డిజిపి హరీష్ కుమార్ గుప్తా తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్ రూపంలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డిజిపి హరీష్ కుమార్‌గుప్తా మాట్లాడుతూ“బాలికల అపహరణలు, తప్పిపోవడాలను పూర్తిగా అదుపులోకి తెచ్చేందుకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఆగష్టు 1వ తేదీ నుండి 31వతేదీ వరకు ప్రత్యేక డ్రైవ్‌ను చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం పూర్తి సమన్వయంతో ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమంలో పాల్గొంటుందన్నారు. కుటుంబాల నుండి దూరమైన బాలికలను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందించి, తిరిగి వారి కుటుంబాల వద్దకు చేర్చడమే ఆపరేషన్ ట్రేస లక్ష్యం” అని డిజిపి తెలిపారు. ట్రేస్‌లో టీ అంటే తప్పిన బాలికలను గుర్తించడం,ఆర్ అంటే గుర్తించిన కుటుంబాలను వారి కుటుంబాలకు అప్పగించడం,ఏ అంటే త్వరితగతిన వారికి మెడికల్ కేర్, ఆహారం, వసతి, దుస్తులు మరియు న్యాయసలహాలను ఏర్పాటు చేసి వారికి వయస్సు నిర్ధారణ పరీక్షలు మరియు గుర్తింపుకు సంబంధించిన పత్రాలను రూపొందించడం, వారిపై ఆకృత్యాలు జరిగినచో ఎఫ్ఐఆర్ నమోదు చేయించడం ,సీ అంటే ఎన్జీవోల ద్వారా కౌన్సిలర్స్ ని నియమించి బాధిత బాలికలకు మానసిక సంబంధమైన సమస్యలకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడం.ఇ అంటే ఎంపవర్‌మెంటని అంటే వారికి చదువు, స్కిల్ ట్రెనింగ్, కెరీర్ గైడెన్స్ మరియు ప్రభుత్వ వెల్ఫేర్ స్కీంలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆగష్టు నెల ఒకటి, రెండవ తారీఖుల్లో డేటా కలెక్షన్‌కై జిల్లా మరియు సబ్ డివిజన్ స్థాయిలో టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేయడం.ఆగష్టు నెలలో 3వ తేదీ నుంచి, 10వ తేదీ వరకు ఎన్జీవోలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న షెల్టర్‌స్ట్ తనిఖీ చేయడం. సంబంధిత ఎఫ్ఐఆర్‌లను రీక్ష వెరిఫికేషన్ చేయడం, అందులో భాగంగా టెక్నాలజీని ఉపయోగించడం. ముఖాధారిత గుర్తింపు,ఆధార్,డీఎన్ఏ పరీక్షల ద్వారా వయస్సుకు సంబంధించిన సమాచారం సేకరించడం. సంబంధిత కుటుంబ సభ్యులతో మాట్లాడటం. ఆగష్టు నెలలో 11వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రైల్వేస్టేషనలలో, బస్టాండ్లలో, ప్రార్ధనా స్థలాల్లో మరియు రెడ్ లైట్ ఏరియాలలో ప్రత్యేక తనిఖీల ద్వారా తప్పిపోయిన బాలికలను గుర్తించడం మరియు ప్రజల యొక్క భాగస్వామ్యంతో “ఫైండ్ హర్ ”అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. శక్తి యాప్‌లో ‘రిపోర్ట్ మిస్సింగ్ చిల్డ్రెన్’ అనే ఫీచర్ ద్వారా తప్పిపోయిన పిల్లల కోసం ఫిర్యాదు చేయవచ్చు మరియు ఆపద సమయంలో సహాయం కోసం ఎస్ఓఎస్ బటన్ నొక్కిన వెంటనే పోలీసులు తక్షణమే స్పంధించి సహాయం చేయగలరన్నారు. తప్పిపోయిన పిల్లలకు సంభంధించిన సమాచారాన్ని 112 నెంబర్ కి ఫోన్ చెయ్యడం ద్వారా లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181కి మరియు శక్తి వాట్స్ యాప్ నెంబర్ 7993485111కు సమాచారం ఇవ్వడం ద్వారా సహాయం పొందగలరన్నారు.

## విశాఖ రైల్వేజోన్ పిసిఎంఇగా
# అమిత్ గుప్తా

**గుంతకల్లు రైల్వే, జూలై 31,ప్రభాతవార్త :** భారతీయ రైల్వేలో విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ యాంత్రిక విభాగం ప్రిన్సిపల్ సిఎంఇగా అమిత్ గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్‌పాండే గురువారం ఆదేశాలు జారీ చేశారు. దక్షిణ మద్య రైల్వే పిసిఎంఇగా పనిచేస్తున్న మధుసూదనరావు గురువారం పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో ఆగ్నేయ రైల్వేలో పనిచేస్తున్న బి జయ కుమార్‌రథ్‌ను నియమించారు. ప్రస్తుతం దక్షిణమద్య రైల్వే చీఫ్ వర్క్‌షాప్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న అమిత్ గుప్తాను దక్షిణ కోస్తా రైల్వే పిసిఎంఇగా, వెస్ట్‌సెంట్రల్ రైల్వేలో పనిచేస్తున్న మనీష్ అగర్వాల్‌ను సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే పిసిఎంఇగా, ఈస్ట్ సెంట్రల్ రైల్వే సమస్తిపూర్ డిఆర్ఎంగా పనిచేస్తున్న వినయ్ శ్రీవాత్సవను సిఎల్‌డబ్ల్యు పిసిఎంఇగా నియమించారు.

# ఎమర్జెన్సీ పాలన

>> ఆరు సార్లు ఎమ్మెల్యే ఇంటికి వచ్చి వారి ఇంటిని ధ్వంసం చేసి, 83 సంవత్సరాల ప్రసనన్న అమ్మను బెదిరించారు.ఆ సమయంలో ప్రసనన్న ఉండిఉంటే ఆయనను చంపివేసివుండేవారు. స్టేట్‌మెంట్లు నచ్చక పోతే మనుషుల్ని చంపేందుకు ప్రయత్నిం చడం అటవిక సాంప్రదాయం కాదాఅని ప్రశ్నించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది. లిక్కర్ మాఫీయాచేశారు. ప్రతి నియోజకవర్గంలో బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా ఉన్నాయి. జిల్లాలో సిలికామైన్స్,క్వాడ్జిలో లోకేష్‌కి ముడుపులు, ప్రతి నియోజకర్గంలో విచ్చలవిడిగా పేకాటక్లబ్‌లు, పోలీసులు, ఎమ్మెల్యేలు భాగస్వామ్యంతో పంపకాలు, అవినీతి ప్రశ్నిస్తే అరెస్టు ఇదా ప్రభుత్వం అని జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. మూడు సంవత్సరాలు అయిపోయిన తరువాత మా ప్రభుత్వమే వస్తుంది. చంద్రబాబునాయుడు మీరు వేసిన విత్తనమే రాబోయే రోజులలో వృక్షం అవుతుంది.ప్రతి అధి టకారికి చెబుతున్నా సప్తసముద్రాల అవతల ఉన్నా చట్టం ముందు నిలబెట్టి శిక్ష పడేలా చేస్తాం అన్నారు.



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి వినతిపత్రం ఇస్తున్న బాలకృష్ణ

## హిందూపురం అభివృద్ధికి
# బాలయ్య మాస్టర్ ప్లాన్
### ఢిల్లీలో ఐదుగురు కేంద్ర మంత్రులతో భేటీ

**హిందూపురం జులై 31 ప్రభాతవార్త :** ఎపిలోనే హిందూపురం నియోజకవర్గాన్ని మోడల్ గా చేయాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాస్టర్ ప్లాన్ అమలు చేసేందుకు రంగంలోకి దిగారు. ఒకవైపు సినిమాల షూటింగ్ బిజీ షెడ్యూల్, మరోవైపు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ బాధ్యతలు ఉన్నప్పటికీ నిత్యం హిందూపురం అభివృద్ధి కోసమే తపన పడే బాలయ్య ఏకంగా కేంద్ర ప్రభు త్వ పెద్దలతో కలిసి పురం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా బుధ, గురువారం ఢిల్లీలో బిజీ బిజీగా పర్యటించి లోకసభ స్పీకర్, ఐదుగురు కేంద్ర మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరి, కార్మిక శాఖ మంత్రి మాండవీయ, హౌసింగ్ అండ్ అర్బన్ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ కట్టర్, పెట్రోలియం శాఖ మంత్రి హరదీప్ సింగ్‌లతో భేటీ అయ్యారు. జిల్లాలో అతిపెద్ద పట్టణమైన హిందూపురానికి 28 కిలోమీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించి ట్రాఫిక్ సమస్య తీర్చేందుకు రూపొందించిన ప్రణాళికను గడ్కరికి అందించారు. కొడికొండ శిర జాతీయ రహదారిని ప్రస్తుతం పులివెందుల కదిరి బెంగళూరు వెళ్లే మరో జాతీయ రహదారికి అనుసంధానం చేసేందుకు ప్రతిపాదనలను అందజేశారు. కగ్గలు వద్ద జాతీయ రహదారి నుంచి కొత్తగా కిరికేర, బేవనహళ్లి, సేవామందిరం, పరిగిలను కలుపుతూ లింక్ హైవేను ఏర్పాటు చేయాలని కోరారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు అయితే హిందూపురంలో భారీ వాహనాల వల్ల కలిగే ట్రాఫిక్ కష్టాలు తీరుతాయి. అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎక్కడలేని విధంగా హిందూపురం నియోజకవర్గంలోని తూముకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడ ప్రాంతంలో అత్యధికంగా పరిశ్రమలు ఉన్నందున వేలాదిమంది కార్మికుల కోసం ఈఎస్ఐ 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కార్మిక శాఖ, ఆరోగ్య శాఖ మంత్రులను కలిసి లిఖితపూర్వకంగా బాలయ్య కోరారు. హిందూపురం పార్లమెంట్ పరిధిలో పేదలకు పెద్ద సంఖ్యలో ఇండ్ల నిర్మాణాన్ని కల్పించేందుకు హౌసింగ్ శాఖ నుంచి విరివిగా నిధుల మంజూరు చేయాలని ప్రత్యేకంగా ఆ శాఖ మంత్రిని కోరారు. కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి పనుల కోసం చేసిన విజ్ఞప్తిపై కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారని సంతోషం వ్యక్తం చేశారు.

# రవాణా వ్యవస్థ

>> మంత్రులు నారా లోకేష్, టిజి భరత్, పి నారాయణతోపాటు పలువురు ఉన్నతాధికారులు రాజధాని అమరావతి నుంచి బయలుదేరి వెళ్లారు., ఈ పర్యటనలో భాగంగా సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు ప్రతినిధి బృందం సమావేశమైంది. అలాగే పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సిఇఒలు, పారిశ్రామికవేత్తలతో సైతం సమావేశం అయింది. ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను ఈ సందర్భంగా వారికి సిఎం చంద్రబాబుతోపాటు ప్రతినిధి బృందం సోదాహరణంగా వివరించారు. అలాగే ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సదస్సుకు సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించింది. ఈ పర్యటన ముగించుకుని సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం సింగపూర్ నుంచి ఏపీకి బయలుదేరి వచ్చారు. ఇంకా మంత్రి నారాయణ ప్రతినిధి బృందం సింగపూర్‌లో పర్యటిస్తుంది. రేపు, ఎల్లుండి కూడా సింగపూర్‌లో పలు ప్రాంతాలను సందర్శించనున్నారు.

## ఆర్థిక పునరుజ్జీవానికి బాట చూపిన
# సిఎం విదేశ పర్యటన
### రాష్ట్ర ప్రతిష్టను తుడిచిపెట్టే కుట్రలకు తెరలేపిన వైఎస్సార్సీ నేతలు: టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 31, ప్రభాత వార్త :** సిఎం చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటన సత్ఫలితాలు ఇచ్చిందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ పర్యటనలో సీఎం ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశమై, రాష్ట్రంలోని మౌలిక రంగాలకు, విద్య, వైద్యం, పరిశ్రమ, నైపుణ్యాభివృద్ధి రంగాలకు పెట్టుబడులను ఆకర్షించేలా చర్చలు జరిపారని తెలిపారు. కృత్రిమ మేధస్సు నుంచి పచ్చ ఇంధనానికి.. నైపుణ్య వికాసం నుంచి ఆరోగ్య సంరక్షణ వరకు, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన దిశా నిర్దేశం విదేశీ పరిశ్రమల మెప్పును పొందిందని అన్నారు. ఈ అభివృద్ధి సంకేతాలను తట్టుకోలేక తాడేపల్లి తటాకంలో వర్షం కురిసిందని, రాష్ట్రానికి మేలు జరిగితే తట్టుకోలేని ఓ వర్గం మళ్లీ కుట్రల మకుటంతో రంగంలోకి దిగిందని అన్నారు.“ఇది కేవలం చంద్రబాబు గారిపై వ్యతిరేకత కాదని.. ఏపీ ప్రజల ఆశయాలపై దాడి అని అన్నారు. అభివృద్ధిని అడ్డుకునే పబ్బం కోసం కొందరు పట్టుబట్టి తిప్పలు పెడుతున్నారని, గత ఐదేళ్ల వైఎస్సార్సీ పాలన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, ఇప్పుడు మళ్లీ మేధావుల పాదాలు రాష్ట్రానికి చేరుతున్నాయన్న సమయంలో ఈ కుట్రల రూపం కలిగింది,” అని పల్లా అన్నారు.గతంలో లూలు సంస్థ, ఫ్రాంక్లిన్ వంటి ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులు రాష్ట్రం నుంచి వెనక్కి నడవడానికి కారణమైన రాజకీయ అస్థిరత ఇప్పుడు మరోసారి పునరావృతమవుతుందా అన్నఆందోళన వ్యక్తమవుతోందనిఅన్నారు. పెట్టుబడులకి ఆకర్షణ రాకపోవచ్చు. కానీ అడ్డగోలు ప్రచారాల వల్ల విదేశీ కంపెనీలు వెనక్కి తగ్గిపోతే, అది రాష్ట్రానికి మిగిలేది మళ్లీ పశ్చాత్తాపమేనని అన్నారు.

# మహిళల ఉచిత బస్సుకు ‘స్త్రీశక్తి’ పేరు

>> భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీని ఆగస్టు 15 నుంచి అమల్లోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ పథకాన్ని సమర్థంగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సిఎం చంద్రబాబు ఇప్పటికే పలుమార్లు సమీక్షించి సూచనలు చేశారు. సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బస్సుల్లో ప్రయాణించే మహిళామణులకు జీరో ఫెయిర్ టికెట్ల జారీ కోసం ఆర్టీసీ సాఫ్ట్ వేర్‌లో మార్పులు చేసింది. టిమ్ యంత్రాలు సహా డిపోల్లోని యుటిఎస్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలకు వీటిని పంపి డ్రైవర్లు, కండక్టర్లకు జీరో ఫెయిర్ టికెట్ జారీపై శిక్షణ ఇవ్వనున్నారు.

మహిళలకు జీరో టికెట్ జారీ చేసేలా సులభంగా మార్పులు చేశారు. మహిళలకు ఫ్రీ టికెట్లు జారీ కోసం టిమ్ యంత్రాల్లో టికెట్ ఇష్యూ ఆప్షన్ లేదా స్టార్ కీ బటన్ సెలక్ట్ చేయాలని ఆర్టీసీ తెలిపింది. మొదట వెళ్లాల్సిన ఊరును క్లిక్ చేయాలి. తర్వాత ఉమెన్స్ ఫ్రీ టికెట్ ఆప్షన్ లేదా టిమ్ యంత్రంలో 8 బటన్ నొక్కితే చాలు వెంటనే టికెట్ సిద్ధమై ప్రింట్ వచ్చేస్తుంది. ప్రస్తుతం బస్సుల్లో జారీ చేసే టికెట్ పైనే అదనపు వివరాలతో మహిళా టికెట్ ముద్రించనున్నారు. స్త్రీ శక్తి అని పెద్ద అక్షరాలతో ముద్రించారు. ప్రభుత్వ రాయితీని టిక్కెట్ పై చూపిస్తారు. ప్రయాణించిన తేదీ, సమయంతో పాటు డ్రైవర్ కండక్టర్ ఐడీ నెంబర్, ప్రయాణించిన కిలోమీటర్లు, వాహనం నెంబర్ వంటి వివరాలను సమగ్రంగా ముద్రించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు, అంతకన్నా ఎక్కువ మంది మహిళలు, ఆడపిల్లలతో పాటు ఒకే గమ్యస్థానానికి వెళ్తుంటే విడివిడిగా కాకుండా అందరికీ కలిపి ఒకే టికెట్ జారీ చేసేలా సాఫ్ట్ వేర్‌ను ఆర్టీసీ ఐటీ విభాగం సిద్ధం చేసింది. బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు వేగంగా టికెట్లు జారీ చేయడం ద్వారా సిబ్బందితో పాటు మహిళలకు సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని ఉమ్మడి జిల్లా పరిధిలో అమలు చేస్తామని చంద్రబాబు ఇప్పటికే స్పష్టం చేశారు.

# రేపటినుంచి ‘అన్నదాతా సుఖీభవ’

>> రైతులకు నిధులే కాదు.. నీళ్లూ ఇస్తున్నామని చెప్పారు.

**ప్రజల విశ్వసాన్ని నిలబెట్టుకున్నాం**

ఆగస్ట్ 2న అన్నదాత సుఖీభవ పథకం అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలి. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. నాడు ఆర్థిక విధ్వంసం జరిగింది. ప్రతీ వ్యవస్థను పునర్నిర్మిస్తున్నాం. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రైతులకు హామీ ఇచ్చినట్టుగానే అన్నదాత సుఖీభవను అమలు చేసి చూపించాం. పథకాలు అమలు చేస్తూ ప్రజల విశ్వసాన్ని నిలబెట్టుకున్నాం. చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి. రాజకీయ నేతలు పాలసీలు మాత్రమే తయారు చేస్తారు... వాటిని అమలు చేసేది అధికారులే. వ్యవస్థలో అందరూ జావాబుదారీతనంతో వ్యవహరించాలి. అన్నదాత సుఖీభవ అందుకునే రైతులకు సెల్ ఫోన్లకు ఒకరోజు ముందే మనమిత్ర ద్వారా సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించండి. అని ముఖ్యమంత్రి అన్నారు.

**వ్యవసాయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావం**

ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. బొప్పాయి ధర తగ్గిందని కథనాలు వస్తున్నాయి. వాటిపైనా సమీక్ష చేసి రైతులకు న్యాయం చేయాలి. ఎరువుల విషయంలో కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలి... ఎక్కడా కొరత రానీయొద్దు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద కొనసాగుతోంది. గండికోట, బ్రహ్మంసాగర్, సోమశిల, కండలేరు ప్రాజెక్టులను వందశాతం నీటితో నింపాలి. రిజర్వాయర్లలో ఎంత నీరు ఉందనే సమాచారం ఉండాలి. నీటి నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలి. భారత్‌పై అమెరికా 25 శాతం సుంకాలు విధించింది. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్ని దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొనాలి. ఇప్పటి వరకు రైతులకు ప్రభుత్వం అందించిన సాయం, ఇతర వివరాలతో కరపత్రం రూపొందించి క్షేత్రస్థాయిలో ఇవ్వాల్లి అని ముఖ్యమంత్రి కలెక్టర్లకు సూచించారు.

**ఆగస్ట్ 2న ఒక్కో రైతుకు మొత్తం రూ.7,000 జమ**

ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20,000 చొప్పున అందిస్తామన్న కూటమి హామీని అన్నదాత సుఖీభవ, “పీఎం కిసాన్ అమలుతో నెరవేర్చినట్టయ్యింది. ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14,000 ఇవ్వనుంది. మొదటి, రెండో విడత రూ.5 వేల చొప్పున, అలాగే మూడో విడత రూ.4 వేలు రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. రూ.14 వేలను 3 విడతలుగా అందించాలని గతంలోనే నిర్ణయించారు. కేంద్రం మొదటివిడతగా రూ.2,000 చొప్పున రూ.831.51 కోట్లు రైతులకు సాయం చేయనుంది. దీంతో ఆగస్ట్ 2న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేసినట్టు అవుతుంది. మరోవైపు “అన్నదాత సుఖీభవ్వకు సంబంధించి 59,750 గ్రీవెన్సులు నమోదుకాగా... వాటిలో 58,464 దరఖాస్తులను పరిష్కరించారు. ఈ పథకంపై సందేహాలను నివృత్తి చేసేందుకు 155251 టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులో ఉంచారు.

# రూ. 45 వేల కోట్లు!

>> **యువతకు ఉద్యోగాల కోసమే కంపెనీలకు భూములు..**

మేము భారతీ సిమెంట్స్, హెరిటేజ్‌కు భూములు ఇవ్వలేదు, యువతకు ఉద్యోగాలు ఇచ్చే టిసిఎస్, కాగ్నిజెంట్స్, డాటా సెంటర్ లకు ఇచ్చాం, ఎస్ఐపిబి పెట్టి మూడురోజుల్లో కేబినెట్ కు తెచ్చి ఐటి సంస్థలకు అనుమతులు ఇచ్చాం. ఎపికి పెట్టుబడులు రావాలి, 2029కల్లా ఉద్యోగాలు ఇవ్వాలన్న కండీషన్ తో భూములిచ్చాం. ప్రధాని మోడీజీ నుంచే మాకు 99 పైసలకు భూములు కేటాయించే ఐడియా వచ్చింది. మోడీ గుజరాత్ సిఎంగా ఉన్నపుడు పశ్చిమ బెంగాల్ అంగీకరించకపోతే టాటా మోటార్స్ నానో పరిశ్రమకు తక్కువ ధరకు భూములు ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆ నిర్ణయం కరెక్టు అని చెప్పింది, వేలకోట్ల భూములు కట్టబెడుతున్నామని ఆరోపణలు చేసేవారు గత ప్రభుత్వంలో ఒక్క ఎకరం ఎందుకు అమ్మలేకపోయారు? లులూకి ఇచ్చిన భూమి ఆక్షన్‌కు పెడితే గతంలో ఒక్కడూ ముందుకు రాలేదు. వాళ్ల మాటవింటే రాష్ట్రం నష్టపోతుంది. పెట్టుబడుల కోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. 1995లో కంప్యూటర్ అన్నం పెడుతుందా అని హేళన చేశారు. సైబర్ టవర్స్ నిర్మాణం తర్వాత హైదరాబాద్ రూపురేఖలు మారాయి. హాస్పిటాలిటీ, రిటైల్ రంగంలో మాగ్జిమమ్ జాబ్స్ వస్తాయి. రాబోయే అయిదేళ్లలో రాష్ట్రంలో 50వేల హోటల్ రూమ్ లు రావాలని సిఎం డైరక్షన్ ఇచ్చారు. విశాఖ, తిరుపతి, కర్నూలు, అమరావతి, కాకినాడ, రాజమండ్రిలో పెద్దఎత్తున హోటల్స్ రాబోతున్నాయి. ఉద్యోగాల కల్పనే మా ప్రభుత్వ లక్ష్యం.. రాష్ట్రంలో గత14నెలల్లో పెద్దఎత్తున ఎంఎస్ఎంఇ పరిశ్రమల రిజిస్ట్రేషన్స్ జరిగాయి. త్వరలోనే ప్రోత్సాహకాలు విడుదల చేస్తాం. ఎంఎస్ ఎంఇల కోసం ఒక ప్రత్యేక మోడల్ వర్కవుట్ చేయమని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఒక నెలలో ఆ మోడల్ ను కేబినెట్ ముందుకు తెస్తామన్నారు.

**రాష్ట్రాభివృద్ధికి రోడ్ సింగపూర్ రోడ్ మ్యాప్..**

సింగపూర్ పారిశ్రామికవేత్తలతో జరిగిన చర్చల్లో చంద్రబాబు గారు మేము మీతో ఉన్నాం, కలసికట్టుగా పనిచేద్దామని భరోసా ఇచ్చారు, రాష్ట్రానివృద్ధి కోసం అద్భుతమైన రోడ్ మ్యాప్, ఫ్రేమ్ వర్క్ ఏర్పాటుచేశామని భరోసా చెప్పారు. అమరావతితోపాటు ఎస్ఇజడ్‌లు, పోర్టుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులు పెడతామని వారు చెప్పారు. ప్రతి పారిశ్రామిక విప్లవం ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఏదేశం మార్పునకు సిద్ధంగా ఉంటుందో ఆ దేశం ఎక్కువ ఉద్యోగాలను సాధిస్తుంది. అందుకే కరిక్యులమ్‌లో ఎఐ అండ్ ఎంఎల్ ఉండాలని ఉన్నత విద్య చైర్మన్ కు స్పష్టంగా చెప్పాం, క్వాంటమ్ కంప్యూటింగ్ తెస్తున్నాం.

**సెప్టెంబర్‌లో విశాఖకు టిసిఎస్!..**

ఈ యేడాది సెప్టెంబర్‌లో విశాఖపట్నంలో టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. అక్టోబర్‌లో కాగ్నిజెంట్ వస్తుంది. ఎపి బ్రాండ్ దెబ్బతీయడానికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన సిఎం సింగపూర్ నుంచే ఆదేశాలు ఇచ్చారు. తప్పుడు ప్రచారం వల్ల స్టార్టప్ కంపెనీలకు అనుమానాలు వస్తాయి. అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గతంలో ఆర్ బిఐ, సెబీకి మెయిల్స్ పంపారు, ఇప్పుడు సింగపూర్‌లో మినిస్టర్స్, సెక్రటరీలకు పంపారు, నిన్నకోర్టులో కేసువేశారు. అయితే చంద్రబాబు గురించి సింగపూర్ ప్రభుత్వానికి తెలుసు. అందుకే వారి ఫిర్యాదులను పక్కన బెట్టారు. పరిశ్రమలకు సంబందించి మేం సరైన నిర్ణయమే తీసుకున్నాం. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 5వేల ఎకరాలు ఎందుకు అని ఆనాడు ప్రశ్నించారు. ఈరోజు భారత్ లోనే బెస్ట్ ఎయిర్ పోర్టుగా హైదరాబాద్ తయారైంది. వందేళ్లకు సరిపడా విస్తరించే అవకాశం కూడా ఉంది.

ప్రస్తుతం ఉన్న ఎయిర్ పోర్టు సరిపోకపోవడంతో బెంగుళూరులో రెండో ఎయిర్ పోర్టు కడుతున్నారు. ముందుచూపుతో ఆలోచించి చంద్రబాబుగారు సిఎంగా ఉన్నపుడు హైదరాబాద్‌లో అవుటర్ రింగ్ రోడ్డు, మెట్రో డిజైన్ చేశారు, బాబు గారి తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు వాటిని కొనసాగించారు, అదే హైదరాబాద్ అదృష్టం, జగన్ మాదిరిగా అక్కడ అడ్డుపడలేదు, జగన్ లాంటి నాయకుడు ఉండటం మన రాష్ట్ర దౌర్భాగ్యన్నారు,.ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్ర అభివృద్ధి ఆగదన్నారు.

## వారం - వర్జ్యం

01-08-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
అష్టమి పూర్తి
స్వాతి రా.3.41
వర్జ్యం : ఉ.9.57-11.44
దు.ఉ.10.38-12.15,
2) రా.11.51-12.43
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** జీవితభాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. కొత్త పెట్టుబడులు అనుకూలంగా వుంటాయి.

**వృషభం :** భూములకు సంబంధించి వివాదాలు తొలుగుతాయి. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మిథునం:** వాహనాలు, ఆభరణాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. ఉద్యోగాలలో హోదాలు లభిస్తాయి.

**కర్కాటకం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. దూర ప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. దీర్ఘకాలిక రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**కన్య :** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ఆరోగ్యంపట్ల మెలుకవ అవసరం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**తుల :** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. కార్యాలయంలో ప్రతికూల వాతావరణం నెలకొంటుంది.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి. సెల్ఫ్ డ్రైవింగ్ పట్ల మెలకువ అవసరం.

**మకరం:** ఆర్థికపరమైన లావాదేవీలు సంతృప్తికరంగా సాగుతాయి. సన్నిహితుల నుండి ముఖ్యమైన సమాచారం అందుతుంది.

**కుంభం:** కీలక వ్యవహారాలలో పూర్తి చేస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**మీనం :** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. దూరపు బంధువులను కలిసి సంతోషంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిఐడి మాజీ చీఫ్ సంజయ్‌కి షాక్

>> నిర్వహించిన ప్రతి సదస్సులో 350 మంది హాజరయ్యారని చూపారని, ఇదెలా సాధ్యమంటూ ప్రశ్నించింది. అన్ని సదస్సుల్లో ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ లేకుండా ఎలా ఉంటారని విస్మయం సుప్రీం ధర్మాసనం వ్యక్తం చేసింది. ముఖ్యమైన పదవుల్లో ఉన్న అధికారులు అన్ని చూసుకోవాలి కదా, ఇష్టానుసారం చేస్తే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. అగ్నిమాపక శాఖలో నిరభ్యంతర పత్రాలు ఆన్‌లైన్‌లో జారీ చేసేందుకు అగ్నిఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు 59.93 లక్షల రూపాయల బిల్లులు చెల్లించేశారు. సిఐడి తరఫున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కోసం క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌కు కాంట్రాక్టు ఇచ్చి, 1.19 కోట్ల రూపాయలు చెల్లించారు.

దళితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన పేరిట నిధుల దుర్వినియోగం చేశారని, పనులు జరగకుండానే చెల్లింపులపై ఆధారాలను రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఒక ప్రైవేటు సంస్థతో కలిసి సంజయ్ దుర్వినియోగానికి పాల్పడ్డారని తేల్చింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ సమర్పించిన నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు తెలిపారు.సదస్సులు మొత్తం సిఐడి అధికారులే నిర్వహించారని, క్రిత్వ్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించకపోయినా బిల్లుల పేరిట దోచేశారని పేర్కొన్నారు. దీనివలన ప్రభుత్వ ఖజానాకు సుమారు 2 కోట్ల రూపాయల మేర నష్టం కలిగించారని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి 2 వేర్వేరు రిపోర్టులు సమర్పించింది. వాటి ఆధారంగా సంజయ్‌పై ఎసిబి కేసు నమోదు చేసింది.

# నష్టపరిహారం ఇప్పించిన ఉపలోకాయుక్త
### భూ సేకరణలో రైతుకు రూ.20 లక్షలు చెల్లింపు

**కర్నూలు, జూలై 31, ప్రభాతవార్త :** జాతీయ రహదారికి సంబంధించి సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించే విషయంలో లోకాయుక్త సంస్థ కీలకంగా వ్యవహరించారు. ఆ మేరకు లోకాయుక్తను ఆశ్రయించిన వ్యక్తి ఫిర్యాదును విచారించిన ఉపలోపయుక్త జస్టిస్.రజిని నష్టపరిహారం చెల్లించేలా ఆదేశాలు ఇచ్చారు. ప్రకాశం జిల్లా, సి.యస్ పురం మండలం, ముసునూరు గ్రామ పరిధిలో జరిగిన భూసేకరణ విషయంలో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థ నష్టపరిహారం ఇప్పించింది. బెంగులూరుకడపవిజయవాడ ఆర్థిక కారిడార్ కోసం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా సేకరించిన ఎ.1.72 సెంట్లు భూమికి పరిహారం చెల్లించలేదని, ప్రకాశం జిల్లా కలెక్టరు మరియు ప్రత్యేక జిల్లా కలెక్టరు (భూసేకరణ) చర్యల తీసుకోలేదని ఫిర్యాదిదారుడు పి.ఓం శివయ్య లోకాయుక్త సంస్థ నందు ఆరోపించారు. అంతేకాక సదరు భూమిని పట్టా భూమిగా నిర్ధారిస్తూ, జిల్లా కలెక్టరు మరియు ప్రత్యేక జిల్లా కలెక్టరు (భూసేకరణ) నష్టపరిహారం కోసం చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఉప లోకాయుక్త జస్టిస్ పి.రజని ఆదేశాల నేపథ్యంలో జిల్లా కలెక్టరు, మరియు ప్రత్యేక జిల్లా కలెక్టరు (భూసేకరణ) సమగ్ర నివేదికలు సమర్పించారు.

అందులో సదరు భూమి ప్రైవేట్ పట్టాభూమిగా గుర్తించబడిందని, నిషేధిత జాబితా నుండి తొలగించామని పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డులలో తహశీల్దార్ అవసరమైన మార్పులు చేసారు. అనంతరం ఫిర్యాదిదారుడు ఓం శివయ్యకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్, ద్వారా రూ.20,11,645/లు భూమి నష్టపరిహారంగా చెల్లించారు.

## రైల్వేలో నేటి నుంచి స్వచ్ఛత అభియాన్

గుంతకల్లు రైల్వే, జూలై 31,ప్రభాతవార్త భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ రైల్వేలో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ ఆదేశించారు. రైల్వేలోని రైల్వే స్టేషన్లు, రైళ్లు,రైల్వే కాలనీలలో, కార్యాలయాల్లో వివిధ విభాగాలకు సంబంధించిన డిపోలలో వర్క్‌షాప్‌లలో శుభ్రత, పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలని తద్వారా రైల్వే పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని, గార్బేజీని తొలగించాలని ఆయన తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇందులో భాగంగా తొలిదశలో ఆగస్టు 1నుంచి 15వరకు, మలి దశలో ఆగస్టు 16నుంచి అక్టోబరు 31వరకు దేశవ్యాప్తంగా అన్ని రైల్వే జోన్లు, డివిజన్లు,ఉత్పత్తి కర్మాగారాల్లో స్వచ్ఛత అభియాన్ పథకం అమలు చేయాలని ఆయన ఆదేశించారు.



## జగన్ ఉద్దేశపూర్వకంగా శాంతి భద్రతల పరిస్థితికి భంగం కలిగిస్తున్నారు

### - హోం మంత్రి అనిత

విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై బల ప్రదర్శన కోసమే అన్నట్లు ఉన్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.ఆయన ఉద్దేశపూర్వకంగా శాంతి భద్రతల పరిస్థితికి భంగం కలిగిస్తున్నారన్నారు. జగన్ మానసిక పరిస్థితిపై చర్చ జరగాలన్నారు. మహిళలపై నీచాతి నీచంగా మాట్లాడిన వ్యక్తిని జగన్ పరామర్శించడం జుగుప్సాకరంగా ఉందని ఆమె అన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై ప్రసన్న కుమార్ రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా? అని హోంమంత్రి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుతో హోంమంత్రి అనిత సమావేశం అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలు, సిట్ దర్యాప్తు, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. "ప్రస్తుతం వైఎస్ జగన్ జైల్ యాత్రలు జరుగుతున్నాయి. రాష్ట్రం కోసం సీఎం చంద్రబాబు కష్టపడి దేశాలు పట్టుకు తిరుగుతుంటే.. జగన్ బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నారు. పొగాకు రైతుల పరామర్శ పేరుతో తొక్కిసలాట జరుగుతున్నాయి. జగన్ మానసిక పరిస్థితిపై చర్చ జరగాలి. మహిళలపై నీచాతి నీచంగా మాట్లాడిన వ్యక్తిని జగన్ పరామర్శించడం జుగుప్సాకరంగా ఉంది. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిని ధ్వంసం చేసిన వారిపై కేసులు పెట్టాము. ప్రసన్నకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చెల్లి అవుతారు. అయినా చెల్లి వరస అయ్యే మహిళపై నీచాతి నీచంగా మాట్లాడారు. అంటే ప్రసన్న మాటలని జగన్ సమర్థిస్తున్నారా?" అని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. వైఎస్ జగన్ మానసిక పరిస్థితి దారుణంగా ఉంది. ఏం ఉందంటే.. తల్లి, చెల్లిపై మాట్లాడినా కూడా నోరు మెదపని పరిస్థితి ఆయనది. మేం ప్రజాసేవ కోసం కుటుంబ సభ్యులను వదిలి వస్తున్నాం. ఎన్ఎల్ఈటీలో తల్లిపై గెలిస్తే విజయమా?.. మాట్లాడితే జగన్ పోలీసులపై పడుతున్నారు. ఈ మధ్య జగన్ తన పర్యటన సమాచారం పోలీస్ శాఖకు కూడా జగన్ చెప్పాలి. ఒక చనిపోయిన వారి ఇంటికి వెళ్లి బలప్రదర్శన చేస్తారా?. మీటింగ్ పెడతాము అంటే పర్మిషన్ ఇస్తాం.



## కాకాణితో జైలులో మాజీ సీఎం జగన్ ములాఖత్

### - పోలీస్ ఆంక్షల నడుమ నెల్లూరులో జగన్ పర్యటన

### - దారి పొడవునా జన నీరాజనం

నెల్లూరు క్రైమ్, జూలై 31, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారంలో ఉన్న మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డిని గురువారం ములాఖత్ ద్వారా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలుసుకున్నారు. ఉదయం 10.40కు కారాగార సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు జగన్ హెలికాఫ్టర్ ద్వారా చేరుకున్నారు. అక్కడ నుండి రోడ్డు మార్గంలో జైలు వద్దకు చేరుకుని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తిలతో కలిసి కాకాణిని కలిశారు. ఆ సమయంలో కాకాణి కుమార్తె పూజిత కూడా జైలు వద్ద ఉన్నప్పటికీ ముగ్గురికి మాత్రమే లోపలికి అనుమతి ఇవ్వడంతో ఆమె బయటే ఉండిపోయారు. సుమారు 20 నిమిషాలు పైగా ఆయన మాజీ మంత్రి కాకాణితో భేటీ అయ్యారు. అంతకు ముందు పోలీసుల అనుమతి కలిగిన జిల్లాకు చెందిన సీనియర్ వైసీపీ నేతలు హెలిప్యాడు వద్ద జగన్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తన వాహనంలో జగన్‌కు స్వాగతం పలికేందుకు హెలిపాడు వద్దకు చేరుకుంటున్న సమయంలో అక్కడ ఉన్న పోలీసులు కారు తనిఖీ చేసి ముందస్తు అనుమతి ఉన్న వారిని మాత్రమే హెలిప్యాడ్ వద్దకు పంపగలమని చెప్పగా, వారికి సమాధానం ఇవ్వకుండా అనిల్ కుమార్ కారుని అక్కడి నుంచి వేగంగా హెలిప్యాడ్ వద్దకు తీసుకెళ్లిపోయారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిని కలిసి ఎందుకు జిల్లా జైలు వద్దకు వచ్చిన జగన్మోహన్ రెడ్డిని చూసేందుకు వైసిపి కార్యకర్తలు భారీ ఎత్తున అక్కడికి చేరుకునే ప్రయత్నం చేశారు. అయితే పోలీస్ అధికారులు ఎక్కడికి అక్కడే బారికేడ్లు, ఫెన్సింగులు, రోప్ పార్టీలతో జైలు వైపు వెళ్లే దారులన్నీ మూసి వేయడంతో జైలు వద్దకు చేరుకోలేకపోయారు. అయితే జైలు బయట నుండి జగన్ కాన్వాయ్ బయలుదేరగానే ఎక్కడెక్కడో ఉన్న కార్యకర్తలు అందరూ ఒక్కసారిగా జైలు మార్గం వైపుకు దూసుకు వచ్చారు. కాన్వాయ్ జాతీయ రహదారి పైకి రాగానే వందల సంఖ్యలో రహదారిపై చేరుకున్న వైసిపి కార్యకర్తలు, అభిమానులు జగన్ వాహనానికి అడ్డు తగలకుండా చూసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. కార్యకర్తల సందోహాన్ని చూసిన జగన్ వాహనం బయటకు వచ్చి అభివాదం చేస్తూ అందరినీ పలకరిస్తూ వెళ్లా రు. అక్కడి నుం డి జగన్ కాన్వా య్ నెల్లూరు నగరంలోకి ప్రవే శించగానే అయ్యప్ప గుడి కూడలి నుండి వైసీపీ కార్యకర్తల అత్యుత్సాహాన్ని నిలువరిస్తూ కాన్వాయిని ముందుకు నడిపించడం పోలీసులకు శ్రమకు మించిపోయింది. కాన్వాయ్‌కు అడుగడుగునా కార్యకర్తలు, జగన్ అభిమానులు పరుగులు తీస్తూ వెళ్లారు. జన సందోహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జగన్ బయటికి వస్తూ అందర్నీ పలకరిస్తూ అభివాదం చేస్తూ వెళ్లారు. సర్వేపల్లి, నెల్లూరు రూరల్, నెల్లూరు, కోవూరు నియోజకవర్గాల నుండి వైసీపీ శ్రేణులు భారీ జన సమీకరణ చేపట్టడంతో జిల్లా కారాగారం నుండి కొండాయపాలెం గేటు ప్రాంతం వరకు వైసిపి కార్యకర్తలు భారీ ఎత్తున కదిలి వచ్చారు.

## పదో తరగతి ప్రశ్నపత్రం వెయిటేజీలో మార్పులు

### - 'పరాఖ్' విధానంలో ప్రశ్నపత్రాల రూపకల్పన

విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి: పదో తరగతి ప్రశ్నాపత్రాల్లో ప్రభుత్వ పరీక్షల విభాగం మార్పులు చేసింది.ఇప్పటి వరకు అకడమిక్ ప్రమాణాల ప్రకారం ప్రశ్నలు ఇస్తుండగా...ఇప్పుడు ఆరు లక్ష్యాలతో పరాఖ్ విధానంలో ప్రశ్నలు ఇవ్వనున్నారు. ఈ మేరకు కొత్త ప్రశ్నాపత్రాల బ్లూప్రింట్లను పరీక్షల విభాగం విడుదల చేసింది.నూతన విద్యా విధానం ప్రకారం సమగ్ర అభివృద్ధి కోసం జ్ఞానం, పనితీరు అంచనా,సమీక్ష విశ్లేషణ(పరాఖ్) ఆధారంగా ఈ ప్రశ్నాపత్రాలను రూపొందించారు. భాషేతర సబ్జెక్టుల్లో నాలెడ్జ్‌కు 20%,అవగాహనకు 25%,అన్వయానికి 20%,విశ్లేషణకు 15%,మూల్యాం కనానికి 10%,సృజనాత్మకతకు,10% చొప్పు వెయిటేజి ఇచ్చారు. ప్రశ్నాపత్రాల డిజైన్‌లో ఎలాంటి మార్పు చేయలేదు. గతంలో లనే ఒక్క మార్కు ప్రశ్నలు 12,రెండు మార్కులవి 8,నాలుగు మార్కు లవి-8,8 మార్కులవి 5 ప్రశ్నలు ఇస్తారు.బాషా సబ్జెక్టులకు వచ్చేసరికి అవగాహన ప్రతిస్పందనకు 24%,వ్యక్తీకరణ సృజనాత్మకతకు 44%,బాషాంశాలకు 32%,వెయిటేజి ఇస్తారు. ఎనిమిది మార్కుల వ్యాసరూప ప్రశ్నలు 7,నాలుగు మార్కుల లఘు ప్రశ్నలు-3,రెండు మార్కుల అతి లఘు ప్రశ్నలు-9,ఒక్క మార్కు లక్ష్మాత్మక ప్రశ్నలు-14 ఇస్తారు.8,9 తరగతులకు సంబంధించి ప్రశ్నాపత్రాల డిజైన్‌లో మార్పులు చేశారు.

## మూడు జిల్లాల్లో పేద, బలహీన వర్గాలకు ఇళ్ల స్థలాలు

### - విశాఖ, విజయనగరం, అనకాపల్లిలో 1941 ఎకరాల భూ సమీకరణకు అనుమతి

విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి: ఎదలు బలహీనవర్గాల ఇళ్ళ నిర్మాణం కోసం విశాఖ పట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో భూ సమీకరణ పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ నిర్ణయించింది. మూడు జిల్లాల్లో మొత్తం 1941.19 ఎకరాలు సమీకరించ నున్నారు. ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ) పరిధిలో భూ సమీకరణ కోసం విశాఖ కలెక్టర్ చైర మన్‌గా ప్రభుత్వం నియమించిన కమిటీ ఇటీవల నివేదిక ఇచ్చింది.విజయనగరం, అనకాపల్లిలో ఆయా జిల్లాల ఆర్టీఓలు అధికారాలు కల్పించారు. విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలంలో గిడిజాల,శొంఠ్యాం, బీడీపాలెం, పద్మనాభం మండలం కొవ్వాడలో మొత్తం 1,132.90 ఎకరాలువిజయనగరం జిల్లా డెంకాడ మండలం మోదవలస,భోగాపురం మండలం రావాడలో 23.41 ఎకరాలు, అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలో అంతకాపల్లి, బాటతజం గాలపాలెం, ఎ.శిరసపల్లి, నల్లరేగుడుపాలెం,పైడివాడ అగ్రహారం,అనకాపల్లి మండలం తగరంపూడిలో మొత్తం 783.69 ఎకరాలుభూ సమీకరణ పథకంలో సేకరించిన భూములు అభివృద్ధి చేశాక ఎసైన్డ్ భూములపై ఎకరాకు 900 చదరపు గజాల ప్లాట్ కేటాయిస్తారు. పదేళ్ళకు పైగా ఆక్రమణలో ఉన్న భూములపై ఎకరాకు 450 చదరపు గజాల ప్లాట్ ఇస్తారు. విశాఖపట్నం, అనకాపల్లి, విజయ నగరం జిల్లాల్లోని ఆరు మండలాల్లో అందుబాటులో ఉన్న భూముల వివరాలను నివేదికలో పేర్కొంది.

## మధ్యవర్తిత్వంతో వివాదాల పరిష్కారం

### - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరీ

విజయవాడ,జులై 31,ప్రభాతవార్త ప్రతినిధి వివాహ,వ్యాపార సంబంధ వివాదాలకు మధ్యవర్తిత్వం మంచి పరిష్కార మార్గమని ఏపీ న్యాయయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్,హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరీ పేర్కొన్నారు. మధ్యవర్తి సమక్షంలో జరిగే చర్చలు గోప్యంగా ఉంటాయని,తద్వారా లభించే పరిష్కారం శాశ్వతమైందని తెలిపారు. దేశ వ్యాప్తంగా 90 రోజులుగా కొనసాగుతున్న మీడియేషన్ ఫర్ నేషన్ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా మధ్యవర్తిత్వంలో శిక్షణ పొందిన హైకోర్టు న్యాయవాదులను బుధవారం ఒక రోజు దిశా నిర్ధేశం (ఓరియంటేషన్)కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మధ్యవర్తిత్వంలో మెలుకువలు నేర్చుకొని,కక్షిదారులకు సత్వర న్యాయం అందించడంలో సాయపడాలని సూచించారు. ఏపీ హైకోర్టు న్యాయసేవల కమిటీ అధ్యక్షులు జస్టిస్ ఆర్.రఘునందనరావు మాట్లాడుతూ...మధ్యవర్తిత్వం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని, కోర్టు ఫీజులను తిరిగి పొందవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎన్.జయసూర్య,జస్టిస్ టీసీడీ శేఖర్,సీనియర్ ట్రైనర్లు అనుజా సక్సేనా,ఎస్.అరుణాచలం పాల్గొన్నార,ఏపీ హైకోర్టు మధ్యవర్తిత్వ కేంద్ర ఇన్‌ఛార్జి డైరెక్టర్ జి.మాలతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## కరవు అంచనా తగ్గించేందుకు అంతరిక్ష సాంకేతిక సాధనాలు అభివృద్ధి కాలేదు

### రాజ్యసభలో ఎంపి రఘునాథరెడ్డికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్ సమాధానం

రాజంపేట, జూలై 31 ప్రభాతవార్త సాంప్రదాయకంగా కరువు పీడిత ప్రాంతాలలో కరువులను అంచనా వేయడానికి, మరియు తగ్గించడానికి ఇంకా అంతరిక్ష సాంకేతిక సాధనాలను అభివృద్ధి జరగలేదని కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ వెల్లడించారు. అయితే, వ్యవసాయ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర సంస్థల సహకారంతో ఇస్రో, డిఓఎస్ కరువు పర్యవేక్షణ దాని ప్రభావ అంచనా కోసం నాదామ్స్ వ్యవస్థను అభివృద్ధి చేసి అమలు చేసిందని పేర్కొన్నారు. రాజ్యసభలో వైసీపీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి వ్యవసాయానికి అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం,దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి, రాయలసీమలోని కరువు పీడిత ప్రాంతాలలో వ్యవసాయంలో అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞాన అనువర్తనాలను ప్రోత్సహించడానికి తీసుకున్న చర్యలు, కరువులను అంచనా వేయడానికి, తగ్గించడానికి అందుబాటులో ఉన్న అంతరిక్ష సాంకేతిక సాధనాల వివరాలను అడిగారు. అందుకు కేంద్ర మంత్రి సమాధానం ఇస్తూ పంట వాతావరణ పరిశీలన వ్యవస్థ కింద వాతావరణ, ఉపగ్రహ ఆధారిత ఉత్పత్తులను, నేల, తేమ సూచికలు, కరువు సూచికలు ఉత్పత్తి చేయడంలో అంతరిక్ష శాఖ, వ్యవసాయం,రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖకు మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వంటి కరువు పీడిత ప్రాంతాలకు ప్రత్యేకంగా, ఈ డేటాసెట్‌లు వాతావరణ క్రమరాహిత్యాలను ముందస్తుగా గుర్తించడంలో, పంట పరిస్థితిని పర్యవేక్షించడంలో , పంట కాలంలో కరువు తీవ్రతను అంచనా వేయడంలో సహాయపడతాయని పేర్కొన్నారు.వాతావరణ, రిమోట్ సెన్సింగ్ , క్షేత్ర డేటాను నేషనల్ అగ్రికల్చరల్ డ్రౌట్ అసెస్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ ఉపయోగించి కరువును అంచనా వేయడానికి పర్యవేక్షించడానికి ఒక కార్యాచరణ పద్ధతిని అభివృద్ధి చేసిందని అన్నారు. ఈ పద్ధతిని వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ యొక్క మహాలనోబిస్ జాతీయ పంట సూచన కేంద్రానికి బదిలీ చేసిందని వివరించారు. ఉపగ్రహ రిమోట్ సెన్సింగ్ , వాతావరణ డేటాను ఉపయోగించి ఆంధ్ర, రాయలసీమతో సహా జాతీయ స్థాయి జియోస్పేషియల్ కరువు అంచనా పోర్టల్ ను అభివృద్ధి చేసిందని తెలిపారు. ఈశాన్య ప్రాంతం అన్ని రాష్ట్రాలలో కాలక్రమ జియోస్పేషియల్ డేటాను ఉపయోగించి సీజనల్ వ్యవసాయ కరువు ప్రమాద మ్యాపింగ్ (రబీ సీజన్) నిర్వహించబడిందన్నారు. ఈ విధానం కరువు పీడిత జిల్లాలను గుర్తించడంలో దోహదపడిందన్నారు.

## బంగారు కుటుంబాలను ఆదుకొనేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త బంగారు కుటుంబాలుగా తీర్చి దిద్దుటకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రతి పారిశ్రామిక వెత్త సహకరించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన గురువారం పంచాయతీరాజ్ అతిధి గృహంలో పారిశ్రామిక వెత్తలతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి 31 కంపెనీల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 'బంగారు కుటుంబాల' కార్యక్రమా లను పి4గా తీసుకున్నారన్నారు. సమాజం లోనూ, ఆంధ్ర రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని తీర్చి దిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాలను చేపట్టారన్నారు. కూటమి ప్రభుత్వంలో పరిశ్రమలను ఆహ్వానిస్తున్నామని అలాగే పరిశ్రమల స్థాపనకు అన్ని వెసులుబాట్లు కల్పిస్తున్నామని అయితే ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు సిఎం లక్ష్య సాధనకు మనం అందరం సహకరించాలని పిలుపు నిచ్చారు. తిరుపతి జిల్లాలో శ్రీకాళహస్తి పెద్ద పారిశ్రామిక హబ్‌గా ఉందని కాబట్టి ఇక్కడ ముఖ్యమంత్రి ఆదేశాలను అమలు చేస్తూ రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా ఉండాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సమాజంలోని రుగ్మతలను తొలగించుటకు పేద ధనిక అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలనే మహోన్నత లక్ష్యంతో సిఎం నిర్ణయించారు.ఈ కార్యక్రమాల్లో పరిశ్రమలు తమకు అందుబాటులో ఉంటే సిఆర్‌ఎస్ నిధులను కేటాయించాలని వివరించారు.

## మాజీ సిఎం జగన్‌కు అట్టపెట్టెల లెక్క బాగా తెలుసు:మంత్రి నారా లోకేష్

విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి: అవినీతికి మాజీ సీఎం జగన్ పర్యాయపదమని ఏపీ మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. లిక్కర్ కుంభకోణంలో పెద్దఎత్తున డబ్బు పట్టుబడటంపై గురువారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి లోకేష్ పలు అంశాలపై స్పందించారు,అట్టపెట్టెల్లో పట్టుబడిన సొమ్ముపై ఆయన మాట్లాడుతూ ఇందులో ఎంతమొత్తంలో చేతులు మారాయో జగన్ ను అడిగితే లెక్కలు ఇస్తారు. ఏ పెట్టెలో ఎంత డబ్బు పడుతుందో ఆయనకు బాగా తెలుసు. గత ప్రభుత్వ హయాంలో అమాయకుల ప్రాణాలు బలిగొన్న కల్తీ మద్యంపై పోరాడాం. కూటమి ప్రభుత్వం వచ్చాక పారదర్శకమైన పాలసీ తెచ్చాం. లిక్కర్ కుంభకోణంలో నగదుతోపాటు పలు ఎకౌంట్లకు చెక్ ద్వారా డబ్బులు వెళ్లినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. దేశంలో ఎక్కడైనా లిక్కర్ కంపెనీ 400 కోట్ల బంగారం కొంటుందా, లిక్కర్ బంగారంతో తయారుచేస్తారా? అవినీతి సొమ్ముతో కూడా అద్భుతమైన ఇన్వెస్టిమెంట్ చేయవచ్చని నిరూపించారు. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ కు ఇదొక గొప్ప ఉదాహరణ. అదాన్ డిస్టిలరీ నుంచి పిఎల్ ఆర్ కంపెనీకి డబ్బులు వెళ్లింది, అక్కడ నుంచి జగన్ కు వెళ్లింది. డబ్బు తమ ఎకౌంట్ కు వచ్చిన మాట నిజం కాదని పెద్దిరెడ్డిని చెప్పమనండి. పిఎల్‌ఆర్ సంస్థ ఒక అవినీతి కంపెనీ. లిక్కర్ కంపెనీ నుంచి పిఎల్ ఆర్‌కు ఎందుకు డబ్బు వెళ్లింది అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. పెద్దిరెడ్డిపై వ్యక్తిగత కక్ష ఉంటే 2014 నుంచి 19 నడుమ బయట తిరిగే వారా? తప్పు చేశారు కనుకే ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు ఉన్నాయన్న జగన్ వ్యాఖ్యలపై లోకేష్ స్పందిస్తూ...

అటువంటి పరిస్థితులే ఉంటే జగన్ బయట తిరిగే వారా? స్వేచ్ఛగా హెలీకాప్టర్ లో తిరుగుతున్నారు, ఆయనకు పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తున్నాం. నెల్లూరు జగన్ పర్యటించే ప్రాంతంలో కన్ స్ట్రక్షన్ జరుగుతుంటే మట్టి తీశారు, దానిని మాపై మాపై ఎలా రుద్దుతారు? అనంతపురం పర్యటన సమయంలో వైసిపి వాళ్లు హెలీకాప్టర్ అద్దం పగులగొడితే 16లక్షల నష్ట మొచ్చిందని అద్దెకు ఇచ్చిన సంస్థ వాపోయింది.

## పవిత్రతను దెబ్బతీసేలా రీల్స్ చేస్తే ఇక అంతే సంగతులు !

### - ఆలయం ముందు రీల్స్ నిషేధం - తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణం కాపాడాలి



తిరుమల,జూలై 31ప్రభాత వార్తప్రతినిధి: కలియుగ వైకుంఠం తిరుమలకొండపై భక్తులు ఆధ్యాత్మిక భావంతో మెలగాలని, పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడాలని తిరుమల తిరుపతిదేవస్థానం కోరింది. ఆధ్మాత్మిక వాతావరణం నెలకొనేలా చూస్తున్న టిటిడికి భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేసింది. తిరుమలలో ఆలయ పవిత్రతకు భంగం కలిగేలా రీల్స్ ,వీడియోలు చిత్రీకరిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి టిటిడి సిద్ధమైంది. ఇలాంటి తప్పులు చేయవద్దని భక్తులకు సూచించింది. తిరుపతి అలిపిరిలో,తిరుమలకొండపై రీల్స్ చేసి కొందరు సామాజికమాధ్యమాల్లో చేర్చడం(అప్‌లోడ్)పై తీవ్రంగా పరిగణించింది. దీనిపై టిటిడి సంచన నిర్ణయం కూడా తీసుకుంది. ఇష్టదైవమ్ ఆపదమొక్కులవాడి దర్శనానికి వచ్చి రీల్స్ ఫోటో షూట్ చేస్తూ తోటి భక్తులకు పలువురు ఇబ్బందులు కలిగించారు. అంతేగాక ఆలయం ముందు, మాఢవీధుల్లో కొంతమంది వెకిలి చేష్టలు చేస్తూ, నృత్యాలు ప్రదర్శిస్తూ వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో చేర్చడంపై టిటిడి తీవ్రంగా పరిగణించింది. గతంలో జరిగిన అనేక తప్పిదాలపై టిటిడి కేసులు నమోదు, భక్తులపట్ల సంయమనం ధోరణితో వ్యవహరించింది. అయితే ఈ రీల్స్ పిచ్చి పవిత్రతకు భంగం కలిగేలా, ఆధ్యాత్మిక వాతావరణం దెబ్బతినేలా మారింది. ఏకంగా ఆలయం ముందు రీల్స్‌చేయడాన్ని టిటిడి నిషేధించింది. దీనిపై టిటిడి విజిలెన్స్,పోలీసుశాఖలు గట్టి నిఘా ఉంచాయి.

## ఆగస్ట్ 8న సౌభాగ్యం

### - సుమంగళిద్రవ్యాలు దాత సహకారంతో సిద్ధం



తిరుమల,జూలై 31ప్రభాత వార్తప్రతి నిధి: పవిత్రమైన శ్రావణ మాసంలో ఆగస్ట్ 8న శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పర్వదినం సందర్భంగా టిటిడి,హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సౌబాగ్యం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి అవసరమైన సుమంగళిద్రవ్యాల సామాగ్రిని ఓ దాత సహకారంతో సిద్దంచేశారు. సౌభాగ్యం సామాగ్రికి గురువారం శ్వేత భవనంలో టిటిడి, డిపిపి అధికారులు, సిబ్బంది శ్రీవారి సేవకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిటిడి ఆధ్వర్యంలో రెండు తెలుగురాష్ట్రాల్లో నడుస్తున్న 51 ఆలయాల్లో సౌబాగ్యం పేరుతో మహిళలకు గాజులు ,పసుసు, కుంకుమ, అక్షింతలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. సౌభాగ్యులకు గాజులు, పద్మావతిఅమ్మవారి కుంకుమప్యాకెట్లు, కంకణాలు, పసుపుదారాలు, పద్మావతి అమ్మ వారి లక్ష్మీఅష్టోత్తర శతరామావళి పుస్తక ప్రసాదాలను అందించనున్నారు. 8లక్షలు గాజులు, 1.40లక్షలు కంకణాలు, 1.40లక్షలు పసుపుదారాలు, కుంకుమ ప్యాకెట్లు, పుస్తకప్రసాదాలను అందించ నున్నారు.

## పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో 6వేలకు పైగా తరగతి గదుల నిర్మాణం

విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలో ప్రభుత్వ పాఠశాలల్లో 'మన బడి-మన భవిష్యత్తు'కింద పనులు చేపట్టేందుకు రాష్ట్రపాఠశాల విద్య మౌలికసదుపాయాల కల్పన విభాగం చర్యలు చేపట్టింది. 2025-26 సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాల ఆధారంగా అవసరమైన చోట్ల మొదటి ప్రాధాన్యతగా పనులు చేపట్టనుంది. ఇందుకోసం జాబితాను రూపొందించింది. పాఠశాల విద్యలో తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా మౌలిక సదుపాయాల అవసరాలు మారాయి. గత ప్రభుత్వంలో 3,4,5 తరగతులను 3,692 ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలకు మార్చారు.అందుకోసం అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపట్టారు. అయితే,వైకాపా ప్రభుత్వం సకాలంలో నిధులు ఇవ్వకపోవడంతో ఆ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఇప్పుడు 3,4,5 తరగతులను చాలా చోట్ల మళ్ళీ వెనక్కి తీసుకొచ్చారు. దాంతో ఆయా తరగతి గదుల అవసరాలు మారాయి. రాష్ట్ర వ్యాప్తంగా 294 హైస్కూలు ప్లస్‌లలో ఇంటర్మీడియట్ కోసం ఒక్కో చోట మూడు తరగతి గదుల చొప్పున ప్రతిపాదించారు.

## హజ్ యాత్ర 2026 కు దరఖాస్తు గడువు పెంపు

### మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్

విజయవాడ,జూలై31,ప్రభాతవార్తరపతినిధి: హజ్ యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్2026 కు ఆన్‌లైన్ దరఖాస్తు నమోదు గడువును ఆగస్టు 7 వ తేదీ వరకు పొడిగించినట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.హజ్ యాత్ర కోసం దరఖాస్తులు అన్నీ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరించడం కోసం కేంద్రహజ్ కమిటీ దేశవ్యాప్త ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు.హజ్ దరఖాస్తుల ఫారమ్‌లను పూరించడానికి కేంద్ర హజ్ కమిటీ మొదట జులై 31వ తేదీ వరకు గడువు నిర్ణయించిందన్నారు. హజ్‌కు వెళ్లాలనుకొని గడువులోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను పూరించని ఆంధ్రప్రదేశ్ కు చెందిన యాత్రికులంతా ఆగష్టు 7వ తేదీ వరకు గడువు పెంపు సౌలభ్యంతో విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. ముఖ్యంగా ఇప్పటికే హజ్ 2026 కు దరఖాస్తు చేసుకున్న యాత్రికులందరూ కూడా ఎంబార్కేషన్ కేంద్రాల ప్రాధాన్యతలో మార్పు చేసుకుని విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని సూచించారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్ కు వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం మంజూరు చేసే రూ. లక్ష ఆర్థిక సాయాన్ని యాత్రికులు సద్వినియోగం చేసు కునేందుకు వీలుగా విజయవాడ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి హజ్ యాత్రికులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. గడువు పొడిగింపు ఉందదన్నారు..


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

నం. DY.CEE-GS-BZA-24-2025-26 తేది : 29.07.2025 PUB/0922

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, గతిశక్తి, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ వారు క్రింది పనుల కొరకు టెండరింగ్ యొక్క బహిరంగ టెండర్/సింగిల్ ప్యాకెట్ పద్ధతిలో ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.సం.: 01. టెండర్ నం: BZA-GSU-Elec-24-2025-26. తేది: 28.07.2025. పని యొక్క వివరణ : BZA డివిజన్-విజయవాడ డివిజన్ యొక్క అనకాపల్లి యార్డ్ వద్ద OHE సవరింపు పనులు మరియు డౌన్‌సైడ్‌పై ప్రతిపాదిత అదనపు లూప్ లైన్ కొరకు రెగ్యులేటెడ్ OHE- కన్వెన్షనల్ ట్రైప్ 25KV యొక్క ఏర్పాటు. టెండర్ విలువ (రూ): 2,04,24,286.10. బయానా : (రూ): 2,52,100.00. పూర్తి చేయు కాలం : 09 నెలలు, టెండర్ ఫారం ధర: (రూ): నిల్. ముగింపు యొక్క తేదీ, సమయం : 21.08.2025 మ.15:00గం.

1. బిడ్ డాక్యుమెంట్ కొరకు మరియు ఇతర వివరాలకు దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.inకు లాగిన్ అవ్వండి.
2. బయానా యొక్క చెల్లింపు, IREPS లో ఆన్‌లైన్ అందుబాటులో చేసిన చెల్లింపు గేట్‌వే సౌకర్యాలు/నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించవలెను. (లేదా) బిడ్ సెక్యూరిటీకి బ్యాంక్ గ్యారంటీ, మేన్యువల్‌గా FA & CAO/Con/ S.C. రైల్వే సికింద్రాబాద్ వారి యొక్క పేరిట దాఖలు చేయవచ్చును.
3. టెండర్‌దారులు, టెండర్ యొక్క ముగింపుకు ముందు పదిహేను రోజులలో టెండర్ దాఖలు/బిడ్డింగ్ కాలంలో ఆన్‌లైన్‌లో వారి ఆఫర్స్‌ను దాఖలు చేయవచ్చును.
4. టెండర్‌దారులు టెండర్ దాఖలు/బిడ్డింగ్ కాలం యొక్క ప్రారంభం యొక్క తేదీ వరకు (ఆన్‌లైన్ మాత్రమే జారీ) ఏ సవరణ కైనా పరిశీలించవలెను.

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, గతిశక్తి, విజయవాడ.
A1138

తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
షార్ట్ టెండరు నోటీసు
సి.టి.నెంబరు 9-16/2025-26, తేది: 25.07.2025
విశాఖపట్నం పి.ఐ.యు. డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ వారిచే విశాఖపట్నం డివిజన్ పరిధిలో గల సుమారు అంచనా విలువ రూ.22.40 లక్షలు గల 8 పనులకు టెండరు పిలువడమైనది. దరఖాస్తు స్వీకరించు ప్రథమ తేది: 04.08.2025 సా.5.00గం.ల వరకు. ఆఖరు తేది: 11.08.2025 సా.5.00గం.ల వరకు. టెండరు షెడ్యూలు జారీ చేయు తేది: 12.08.2025 సా.5.00గం.ల వరకు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, (పి.ఆర్) పి.ఐ.యు, డివిజన్, విశాఖపట్నం.
DIPR.NO. 17155/CL/ADVT/1/1/2022-23 తేది: 31.07.2025



VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam invites the following tenders on "e" Procurement Platform for 5 No. of works with a total ECV of **Rs.854.94 Lakhs** with last date varying from 11-08-2025, 13-08-2025 & 18-08-2025.
For further details logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

వార్త

కొందరు గొప్పవారుగా జన్మిస్తారు. మరి కొందరు గొప్పవారుగా జీవిస్తారు. ఇంకా కొందరు గొప్పవారుగా తయారవుతారు.

-ఫ్రాంక్లిన్

# రక్తసిక్తమవుతున్న రహదారులు


దేశంలో రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చేది గ్యారంటీ లేని అభద్రతా భావం పెరిగిపోతున్నది. అన్నెంపున్నెం ఎరుగుని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు. ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు. యేటా వేలాది మంది అసువులు భాస్తున్నారు. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే 2001-2020 వరకు తొంభైఆరు లక్షల, అరవైరెండువేలకుపైగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటే ఇరవైమూడు లక్షల, ఇరవైఐదువేల మంది మృత్యువాతపడినట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇక క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో దాదాపు ముప్పైవేల ప్రమాదాలుచోటు చేసుకున్నాయి. అంతేకాదు ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యుతో పోరాడి రోడ్లపైనే ప్రాణం వదిలినవారెందరో ఉన్నారు. మొన్న శనివారం తెలంగాణలోని రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇలా సకాలంలో వైద్యం అందక తండ్రీకూతురు ఇద్దరూ ప్రాణాలు వదిలిన హృదయవిదారక సంఘటన చోటు చేసుకున్నది. ఇంజినీరింగ్ కాలేజీలో చివరి సంవత్సరం చదువుతున్న ఏకైక కుమార్తెను కాలేజీ బస్సు ఎక్కించేందుకు ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయలుదేరి పట్టణ కూడలి వద్దకు వచ్చేసరికి ఒక ట్యాంకర్ ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో తీవ్ర గాయాలైన తండ్రి దూరంగా పడిపోగా కుమార్తె లారీ చక్రాల కింద ఇరుక్కుపోయింది. ఒకవైపు క్షతగాత్రుడైన తండ్రి, మరొకవైపు చక్రాల కింద నలిగిపోతూనే ఆ యువతి తమను కాపాడాలంటూ చేసిన ఆర్తనాదాలు చూపరులను కలచివేశాయి. ఒకపక్క తీవ్ర రక్తస్రావం అవుతున్నా తన ఇంటికి సమాచారం అందించాలని ఆమె తన సెల్‌ఫోన్‌ను అందించింది. ఆ తర్వాత అందరు కలిసి బయటకు తీసి ఆస్పత్రికి తరలించేలోపే తండ్రి కుమార్తెలు ఇద్దరూ మరణించారు. భర్తను, ఏకైక కుమార్తెను కోల్పోయిన ఆ ఇల్లాలు వేదనను వర్ణించడానికి మాటలు అందవు. అదే రోజూ విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ముగ్గురు పోలీసు అధికారులు రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు డిఎస్పీలు అక్కడికక్కడే మరణించగా మరొక అడిషనల్ ఎస్పీతోపాటు డ్రైవర్ తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం రెడ్డి చెరువు కట్టపై ఈ నెల పదమూడోతేదీ జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది కూలీలు మరణించగా మరో పన్నెండు మంది గాయపడ్డారు. రాజంపేట మండలం ఇస్కపల్లి గ్రామ పరిసరాల్లోనే తోటల నుంచి మామిడి కాయలు కోసుకొని మార్కెట్‌కు వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తాపడింది. పైభాగాన కూర్చొని ఉండడం వల్ల లారీ ఒక్కసారిగా తిరగబడడంతో మామిడి కాయలన్నీ వారిపై పడ్డాయి. ఊపిరి ఆడక కొందరు, మరికొందరు దెబ్బలతో మృతిచెందగా ఇంకొందరిని ఆస్పత్రికి తరలించారు. అక్కడ కూడా సకాలంలో సహాయం అంది ఉంటే మామిడి కాయల కింద ఉన్నవారిని బయటకు తీసే అవకాశంఉండేదని అంటున్నారు. అమెరికా లాంటి దేశాల్లో ప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మితిమీరిన వేగంతోపాటు మద్యం మత్తులో కూడా ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలా నిత్యం రక్తసిక్తం అవుతున్నాయి. అసలు పోలీసు రికార్డుల్లోకి రాని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. చనిపోయిన వారిలో అధిక శాతం పద్దెనిమిదేళ్లు, ముప్పైయేళ్ల వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడో, చేతికి అంది వస్తున్న వారిని కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయి. వారి పరిస్థితి వింటుంటే ఆ కుటుంబ సభ్యుల విషాదగాథలు చూస్తుంటే ద్రవించని హృదయం ఉండదు. యేటా వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో అసువులు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యం కాదు. అన్నిటికంటే ముఖ్యంగా మద్యం ఈ ప్రమాదాల్లో కీలక పాత్ర వహిస్తున్నది. చివరకు పిల్లలను స్కూళ్లకు తీసుకువెళ్లే బస్సుల వాహనదారులు కూడా కొందరు మద్యం మత్తులో ఉన్నారంటే ఏమనుకోవాలి. మొన్న ఈ మధ్య హైదరాబాద్ నగరవ్యాప్తంగా చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. ఇలా పిల్లలను పాఠశాలలకు చేరవేస్తున్న బస్సు డ్రైవర్లలో పద్నాలుగు మంది, ఆటో డ్రైవర్లలో ఇరవై ఆరు మంది పూర్తి మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించారు. ఇందులో కొందరు అయితే ఒళ్లు తెలియని పరిస్థితుల్లో ఉన్నట్లు కూడా సమాచారం. కేవలం మత్తు మైకంలో వాహనాలు తోలడం వల్ల దేశంలో 2022లో పదివేలకుపైగా ప్రమాదాలు జరిగితే 4,200మంది అసువులు బాశారు. మద్యం ద్వారా జరుగుతున్న ఈ అనర్థాలను పాలకులు గుర్తించడం లేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ప్రాణాలను లెక్క చేయడంలేదనిపిస్తున్నది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించడం, లేక అలక్ష్యంతో వాహనాలు నడిపి ఎంత మందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లో లాగా మరణానికి కారణమైన వాహన చోదకులు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.

సందేహాన్ని ప్రశ్నించేవాడు ఆ సమయంలో మాత్రమే మూర్ఖుడు. అసలు ఎవరినీ ప్రశ్నించనివాడు జీవితాంతం మూర్ఖుడే.



జాన్సన్

మన శక్తియుక్తుల్ని మానవ కళ్యాణానికి వినియోగించాలి. వినాశనానికి కాదు.



షేక్‌స్పియర్

# గ్రామాల్లో కనిపించని ప్రభుత్వం!

**ప్రజలు ఇవ్వనున్న ఫిర్యాదులకు 15 రోజుల్లోగా స్పందించాల్సిందే అన్న నియమాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి. అధికారులు స్వయంగా సోషల్ మీడియాలో ప్రజల ఫిర్యాదులను చూచి స్పందించే విధంగా వ్యవస్థలు బలోపేతం చేయాలి. ఒక ప్రజాస్వామ్యంలో అధికారి పదవిలో ఉండడం మానవ సేవకే నిదర్శనం. ప్రజల కష్టాలు, అవసరాలు తెలుసుకొని వాటిని పరిష్కరించడమే అసలైన పబ్లిక్ సర్వీస్. నేరుగా ప్రజలను కలిసే అధికారులే నమ్మకాన్ని కలిగిస్తారు. వారి మాటలకు బలం వస్తుంది. వారు తీసుకునే చర్యలకు ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ప్రజలకు దగ్గరగా ఉండే విధానాలు, బాధ్యతాయుత పాలన లేకుంటే ప్రజాస్వామ్యమే ఖాళీ నినాదంగా మిగులుతుంది. అధికారులు కార్యాలయాల్లోనే కాకుండా ప్రజల మధ్యకు వెళ్లి, వారి బాధలు తెలుసుకొని, తక్షణమే స్పందించగలగాలి. అప్పుడే నిజమైన ప్రజాపాలన సాధ్యమవుతుంది.**



మన్నారం నాగరాజు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయ్యాయి. రాష్ట్ర ఏర్పాటు సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆశలు, కలలు వేరు. కానీ వాస్తవిక పాలన మరోలా ఉంది. పాలనావ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉండాలని భావించి కొత్త జిల్లా కేంద్రాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పాటు చేశారు. కానీ అసలు లక్ష్యం అయిన ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వాటిని పరిష్కరించడం అనే ప్రధాన అంశం మాత్రం అధికార యంత్రాంగానికి మరచిపోయిన పనిఅయింది. ఇప్పటి పరిపాలన వ్యవస్థలో అనేకమంది తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్లు వాస్తవంగా ప్రజల అవసరాలను ఎదుర్కోనాల్సిన బాధ్యతలు ఉన్నప్పటికీ, వారు కార్యాలయాల్లోనే పరిమితంఅవుతూ ప్రజలకు అందుబాటులో లేకపోవడం గమనార్హం. ప్రజా సమస్యలు తెలుసుకోవాలంటే తాము గ్రామాల్లోకి, బస్తీల్లోకి వెళ్లి పరిశీలించాల్సిన అవసరం ఉంది. కానీ చాలా మంది అధికారులు ఫీల్డ్ విసిట్‌లు చేయకుండా, ఎయిర్ కండీషన్ గదుల్లోంచే పరిపాలన నిర్వహిస్తున్న పరిస్థితి ఏర్పడింది. తహసీల్దార్ స్థాయి నుంచీ కలెక్టర్ స్థాయి వరకు ఉన్న అధికారులలో కొందరు తప్ప మిగతావారంతా దాదాపు ఆఫీసులో పనులకే పరిమితం అవుతున్నారు. ఫలితంగాగ్రామాల్లో భూమి సమస్యలు, రేషన్ కార్డుల తడబాటు, సంక్షేమ పథకాల అమలులో తలెత్తుతున్న లోపాలు అధికారుల దృష్టికి రాకుండానే ఉంటున్నాయి. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినా, వాటిని కేవలం ఫైల్ నిప్పులు పేర్చే స్థాయిలో పరిష్కరించే ప్రయత్నమే జరుగుతోంది. ఇతరంగా చూస్తే, ప్రజలపై ప్రత్యక్ష నిఘా లేకపోవడం వల్ల స్థానిక అధికారులు, విలేజ్ సెక్రటరీలు, రెవెన్యూ సిబ్బంది తాము అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. అవినీతి పెరుగుతోంది. పై స్థాయి అధికారులు ప్రజల మధ్యకి వస్తేనే అటువంటి లోపాలు వెలుగులోకి వస్తాయి. కానీ అధికారులు తమ భద్రత, కార్యాచరణలు, 'ప్రోటోకాల్'ల పేరిట బయటకు వెళ్లడం మానేయడం వల్ల ప్రజాస్వామ్య సంబంధ పరిపాలన దెబ్బతింటోంది. పదవుల్లో ఉండే ప్రతి అధికారికి ప్రజల పట్ల నైతిక బాధ్యత ఉంటుంది. కార్యాలయంలో కూర్చొని కాకుండా, వారంలో కనీసం రెండు రోజులు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు స్వయంగా విన్నప్పుడే పరిపాలనలో నైతిక బలం ఏర్పడుతుంది. ప్రజలపై నేరుగా గమనిక పెడితేనే అర్థవంతమైన పాలన సాధ్యమవుతుంది. అధికారులు ఆఫీసుల్లో నుంచే పరిమితమైతే, పాలన అర్థాంతరంగా మారుతుంది. అధికారాల కొరత, స్టాఫ్ లేమి అనేది గ్రామీణ పాలనలో ఒక పెద్ద సమస్యగా మారుతోంది. ముఖ్యంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల వల్ల ప్రజలకు అవసరమైన సేవలు ఆలస్యమవుతున్నాయి. పటేల్స్, విఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు లేకపోవడం వల్ల నిత్య సేవలు నిలిచిపోతున్నాయి. వ్యవసాయ శాఖలో వ్యవసాయ అధికారుల కొరత రైతులకు సలహాలు, సహాయం అందే విధానాన్ని తగ్గిస్తోంది. ఈ ఖాళీలు వెంటనే నింపకపోతే, ప్రజల పనులు పెండింగ్ అయ్యి, పాలనపై నమ్మకం తక్కువవుతుంది. ప్రభుత్వం దీన్ని అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. గ్రామీణ ప్రజలకు డిజిటల్ పాలన అందుబాటులోఉందా? ప్రభుత్వాలు 'డిజిటల్ ఇండియా' 'ఈగవర్నెన్' వంటి కార్యక్రమాలద్వారా పౌరులకు సేవలు వేగంగా, పారదర్శకంగా అందించాలన్న ఆశయంతో ముందుకొస్తున్నాయి. రేషన్, పెన్షన్, విద్య, ఆరోగ్య సేవలు ఇలా అన్నింటికీ సంబంధించి మొబైల్ యాప్‌లు, పోర్టల్స్ అందుబాటులోకి తీసుకువచ్చాయి. కానీ ఇవి నిజంగా గ్రామీణ ప్రజలకు ఉపయోగపడుతున్నాయా? గ్రామాల్లో



ఇప్పటికీ అనేకచోట్ల స్థిరమైన విద్యుత్ సరఫరాలేదు. మొబైల్ సిగ్నల్ బలహీనంగా ఉండటం, ఇంటర్నెట్ వేగం తక్కువగా ఉండటం వల్ల, ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి రావడం లేదు. ఒక వృద్ధుడు పెన్షన్‌కోసం అప్లైచేయాలన్నా, ఓ మహిళ రేషన్‌లో సమస్యకు ఫిర్యాదు చేయాలన్నా – అంగలార్చాల్సిందే. యాప్‌లలో లోడవ్వకపోవడం, ఒటిపిరాకపోవడం, సాంకేతిక సమస్యలు సాధారణమే. పైగా, చాలామంది గ్రామస్తులకు యాప్‌లు ఎలావాడాలో తెలీదు. ఈ నేపథ్యంలో, అధికారులు గ్రామాల్లోకి వచ్చి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినాల్సిన అవసరం ఉంది. కానీ ఇప్పుడు మొబైల్‌యాప్ లేదా పోర్టల్ వాడలేకపోయినా, సమస్య ఎక్కడ చెప్పాలో గ్రామస్థులకు స్పష్టత లేదు. అధికారుల డిజిటల్ మాయాజాలం ప్రజలకు నిరాశను మిగులుస్తోంది. గ్రామీణ ప్రజల డిజిటల్ సౌకర్యాలపై నిజమైన అధ్యయనం లేకుండా, కేవలం గణాంకాల కోసం ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నట్టుగా చూపించడం ప్రమాదకరం. ప్రజలు తమ సమస్యల పరిష్కారాల కోసం అధికార కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే, అక్కడ వారిని ఎదుర్కొనే విధానం మాత్రం నిరాశ కలిగించేలా మారుతోంది. అధికారుల తీరులో ప్రజల పట్ల గౌరవం కాకుండా, అధికారపు అహంకారం నిండిపోయినట్టుగా అనిపిస్తోంది. సమస్యలతో వచ్చిన పౌరులకు సరైనసమాధానం చెప్పకుండా, వారికి ఏకపక్షంగా తలుపులు మూసే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపోటువలె మారుతోంది. ప్రజల సేవకులుగా ఉండాల్సిన వారు అధికార ధోరణితో ప్రవర్తించడం అసహనానికి దారితీస్తోంది. ఈ పరిస్థితిని మార్చాల్సిన అవసరం అత్యవసరం. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులుగా సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మండల స్థాయి నాయకులు పనిచేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అధికారులకు వినతుల రూపంలో అందజేస్తుంటారు. కానీ చాలా సందర్భాల్లో అధికారులు ఆ వినతులను పట్టించుకోవడం లేదు. ఇది ప్రజాప్రతినిధుల సామర్థ్యాన్ని ప్రశ్నించేలా చేస్తోంది. స్థానికంగా ఉండే సమస్యలు మంచినీటి కొరత, డ్రైనేజీ సమస్య, రహదారి మరమ్మతులు వంటి వాటికి సత్వర పరిష్కారం లభించకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించే స్థానిక నేతల వినతులను అధికారులు గౌరవించకపోతే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుంది. అందుకే అధికార యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలను సమర్థవంతంగా పరిశీలించి, వాటిపై స్పందించాల్సిన అవసరం ఉంది. అధికారులు ప్రజల వద్దకు రాకపోవడంతో, గ్రామాలు పట్టణాల స్థాయిలో నీటికొరత, డ్రైనేజ్ సమస్యలు, రోడ్ల ఘోర స్థితిగతులు వంటి ప్రాథమిక సమస్యలే కలెక్టర్ దృష్టికి రాకుండా మిగిలిపోతున్నాయి. ఫీల్డ్‌లోకి వెళ్లి ప్రజల అభిప్రాయాలు తెలుసుకునే విధానం లేకపోవడం, మధ్యస్థాయి ధికారుల నివేదికలపై మాత్రమే ఆధారపడటం వల్ల సమస్యలు అసలు రూపంలో తెలియకపోతున్నాయి. దీనివల్లప్రజల ఇబ్బందులు పెరిగిపోతుండగా, పాలన మాత్రం ఫైలులపైనే నడుస్తోంది. ఇకధాన్యం కొనుగోలు కేంద్రాల సమస్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమవుతున్నాయి. రైతులు అనేక కష్టాలతో పండించిన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకొచ్చినా, కొనుగోలు కేంద్రాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు వారి ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. వర్షాల కారణంగా ధాన్యం కొంతమేర తడిసిపోవడం సహజం. కానీ, అధికారులు సడలింపులు లేకుండా కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు మూడోపార్టీ వ్యాపారుల వద్ద కనీస ధరకు కూడా రాని ధరకు విక్రయించాల్సిన పరిస్థితిలో ఉన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద బాధ్యత వహించాల్సిన అధికారులు ఫీల్డ్‌కి రావడం లేదు. దీంతో రైతులు అక్కడ గంటల తరబడి నిలబడాల్సిన, వారి సమస్యలు వినడానికి ఎవరూ లేకపోవడం గమనార్హం. ప్రజలు ఇవ్వనున్న ఫిర్యాదులకు 15 రోజుల్లోగా స్పందించాల్సిందే అన్న నియమాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి. అధికారులు స్వయంగా సోషల్ మీడియాలో ప్రజల ఫిర్యాదులను చూచి స్పందించే విధంగా వ్యవస్థలు బలోపేతం చేయాలి. ఒక ప్రజా స్వామ్యంలో అధికారి పదవిలో ఉండడం మానవ సేవకే నిదర్శనం. ప్రజలకష్టాలు, అవసరాలు తెలుసుకొని వాటిని పరిష్కరించడమే అసలైన పబ్లిక్ సర్వీస్. నేరుగా ప్రజలను కలిసే అధికారులే నమ్మకాన్ని కలిగిస్తారు. వారి మాటలకు బలం వస్తుంది. వారు తీసుకునే చర్యలకు ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ప్రజలకు దగ్గరగా ఉండే విధానాలు, బాధ్యతాయుత పాలన లేకుంటే ప్రజాస్వామ్యమే ఖాళీ నినాదంగా మిగులుతుంది. అధికారులు కార్యాలయాల్లోనే కాకుండా ప్రజలమధ్యకు వెళ్లి, వారి బాధలు తెలుసుకొని, తక్షణమే స్పందించగలగాలి. అప్పుడే నిజమైన ప్రజాపాలన సాధ్యమవుతుంది. •

# సీనియర్ సిటిజన్ కార్డుల నిలిపివేత సమంజసమా!

డాక్టర్ నీలం సంపత్

అరవై ఏళ్ల పాటు వారి కుటుంబాలతో పాటు సమాజ నిర్మాణంలో క్రియాశీలక భూమికను నిర్వర్తించి, ఎనలేని సేవలు అందించిన వయోవృద్ధుల సంక్షేమం కోసం, వారితో పాటు రాష్ట్రంలో ప్రత్యేక కెటగిరికి చెందిన వికలాంగులు, ట్రాన్స్ జెండర్‌లకు సైతం ప్రత్యేక గుర్తింపు కార్డులను జారీ చేయడం ద్వారా ప్రభుత్వం రూపొందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతోపాటు బస్ ప్రయాణంలో, రైలు ప్రయాణంలో, విమాన ప్రయాణంలోనూ నిర్దిష్ట రాయితీలను సమకూర్చాలనే ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమే. సదరు ప్రభుత్వ పథకాల అమలుకు, సదుపాయాలను అనుభవించడానికి సీనియర్ సిటిజన్ కార్డులను కలిగివుండాలనే షరతుని విధించి వాటి జారీబాధ్యతను జిల్లా మహిళా శిశు సంక్షేమ, వికలాంగుల ట్రాన్స్ జెండర్‌ల శాఖకు అప్పగించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా నివసిస్తున్న వయోవృద్ధులైనా తమ నివాసాన్ని గుర్తించే ఆధార్ లేదా రేషన్ కార్డులతో పాటు వయస్సుని ధృవీకరించే స్కూల్ రికార్డుల ప్రకారం డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ గ్రామ పంచాయతీ లేదా మున్సిపాలిటీ, నగరపాలక సంస్థలు జారీ చేసే జననధృవీకరణ పత్రాలతో నిర్దిష్టదరఖాస్తు ఫారాన్ని సంబంధిత అధికారులకు సమర్పించడం ద్వారా సీనియర్ సిటిజన్ కార్డులను పొందవచ్చుననేది ప్రభుత్వ విధానం. ఈనేపథ్యంలో 3కోట్ల ఎనభై లక్షల పైచిలుకు జనాభా కలిగిన తెలంగాణ రాష్ట్రంలో 11శాతంగా వున్న వయోవృద్ధులు ప్రారంభంలో సదరుకార్డులను పొందడానికి పెద్దగా ఆసక్తి చూపకపోవడం ఫలితంగా ప్రభుత్వం, ప్రింట్‌ఎలక్ట్రానిక్ మీడియాతోపాటు సోషల్ మీడియాచేసిన విస్తృత ప్రచారం నేపథ్యంలో ఇటీవల సదరు కార్డులను పొందడం కోసం భారీ సంఖ్యలో వయోవృద్ధులు సంబంధిత శాఖ అధికారులను సంప్రదించడం ప్రారంభించారు. ప్రతిజిల్లాలో ఆయా జిల్లాల సంక్షేమ అధికారుల కార్యాలయాల్లో వందల సంఖ్యలో సీనియర్ సిటిజన్ కార్డులు సంతకాల కోసం కుప్పలు, కుప్పలుగా పడి వుంటున్నాయని అంటున్నారు. గత పదిహేను రోజుల క్రితం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సంబంధిత శాఖలో వున్న కార్డుల కోసం దరఖాస్తుదారులు జిల్లా అధికారులను సంప్రదించినప్పుడు ప్రభుత్వం సీనియర్ సిటిజన్ కార్డులను తాత్కాలికంగా నిలుపుదల చేయమని జూమ్ మీటింగ్‌లో రాష్ట్ర సంక్షేమ కమీషనం చెప్పినందున కార్డుల జారీని ఆపుతున్నామని చెబుతున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ ప్రక్రియను విజయవంతం చేయడం కోసం హెల్ప్ లైన్ నెంబర్‌ని నిర్వహిస్తుంది. సదరు నెంబర్‌ని సంప్రదించగా సీనియర్ సిటిజన్‌కార్డుల జారీ నిలుపుదలకు సంబంధించి తమ దగ్గర ఏ సమాచారం లేదని చెప్పడం అనేక అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్ర శాఖ అధికారుల నుండి ఎలాంటి వ్రాతపూర్వక ఉత్తర్వులు లేకపోయినా, కనీసం మౌఖిక ఆదేశాలు రాకపోయినా కేవలం జూమ్ మీటింగ్‌లో రాష్ట్రస్థాయి అధికారుల సూచనల ప్రస్తావనతో సీనియర్ సిటిజన్ కార్డుల జారీనిలుపుదల నిస్సందేహంగా వయోవృద్ధుల ప్రయోజనాలకు భంగం కలిగించడంతో పాటు వారిపట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నార్థకంగామారుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాల జారీతో సీనియర్ సిటిజన్ కార్డుల జారీ కొనసాగింపు లేదా రద్దుపట్లతమవైఖరిని స్పష్టంచేయాల్సిన అవసరం వుంది. •

# ఏపిలో బిసిల ఆశలు నెరవేరేనా!

కైలసాని శివప్రసాద్

తెలుగుదేశం పార్టీకి, రాష్ట్ర జనాభాలో 52 శాతం పైగా ఉన్న వెనుకబడిన తరగతి జాతులవారికి విడదీయరాని అనుబంధం ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. 1982లో ఆవిర్భావం జరిగిన నాటి నుండి నేటివరకు గత 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ మనుగడకు, ఉన్నతికి ఉన్న బిసిల పాత్రను ప్రముఖంగా చెప్పుకోవచ్చు. మా పార్టీ బిసిల పార్టీ అని స్వయంగా తెలుగుదేశం పార్టీ అధిష్టానమే ప్రతినిత్యం చెపుతూ ఉంటుంది. ఈ వ్యాఖ్యలే టిడిపికి బిసిలకు ఉన్న అవినాభావ సంబంధానికి నిదర్శనంగా భావించవచ్చు. ఈ నాలుగన్నర దశాబ్దాలలో తెలుగుదేశం పార్టీ గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చెక్కు చెదరని రీతిలో పటిష్టంగా రూపుదిద్దుకుంది. పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటివరకు సుమారు 23 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండడం విశేషం. ప్రస్తుతం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉంది. ఇంకా నాలుగు సంవత్సరాలు తెలుగుదేశం పార్టీనే అధికారంలో ఉంటుంది. అదేసమయంలో రాష్ట్ర రాజకీయాలతో పాటూ జాతీయ రాజకీయాలను శాసించే స్థాయికి తెలుగుదేశం పార్టీ చేరుకుంది. ఒక సందర్భంలో కొద్ది కాలం పాటూ దేశానికి దశ దిశ నిర్దేశించే పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా కూడా తెలగుదేశం పార్టీ వ్యవహరించడం గొప్ప పరిణామం. జాతీయ స్థాయిలో లోక్‌సభ స్పీకర్, కేంద్రంలో మంత్రి పదవులు లాంటి ఉన్నత పదవులను అనేక పర్యాయాలు తెలుగుదేశం పార్టీ నిర్వహించింది. ప్రధానమంత్రి, రాష్ట్రపతి లాంటి దేశ అత్యున్నత పదవుల నియామకాలలో కూడా తెలుగుదేశం పార్టీ చాలా క్రియాశీలకంగా వ్యవహరించింది. టిడిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలనలో అనుసరించిన సరికొత్త పందా దేశానికే ఆదర్శంగా నిలిచింది. దేశంలో మొట్టమొదటి పర్యాయం రెండు రూపాయలకు కిలోబియ్యం లాంటి అనేక సంక్షేమ పథకాలు, బిసిలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల కల్పన, మండల వ్యవస్థ ఏర్పాటు, పటేల్ పట్వారీ, రెడ్డి కరణం వ్యవస్థలను రద్దు చేయడం వంటి అనేక పాలనా సంస్కరణలు అమలు చేసి తెలుగుదేశం పార్టీ సంచలనం సృష్టించింది. సంక్షేమ పథకాలు, అభివృద్ధి సమ పాళ్లలో చేసి పాలనంటే ఇలా ఉండాలని టిడిపి దేశానికి చూపించింది. పాలనలో టిడిపి అనుసరిస్తున్న వైఖరినే దేశంలోని అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. అనేక విషయాలలో టిడిపి చూపిన దారిలోనే దేశాన్ని ఏలుతున్న పార్టీలు కూడా అనుసరించడం గమనార్హం. అదేవిధంగా పార్టీ వ్యవహారాలలో కూడా తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న నిర్ణయాత్మక నమూనా దేశంలోని జాతీయ రాజకీయ పార్టీలతో పాటూ, ప్రాంతీయ పార్టీలకు





మార్గదర్శకంగా మారిందని కచ్చితంగా చెప్పవచ్చు. తెలుగుదేశం పార్టీ అంతటి ఘనమైన చారిత్రిక నేపథ్యాన్ని పొందింది. కానీ గత నాలుగున్నర దశాబ్దాలుగా టీడీపి జెండా మోస్తున్న వెనుకబడిన తరగతి జాతుల వారి జీవితాలలో మాత్రం చెప్పుకోదగ్గ స్థాయిలో మార్పు రాకపోవడం బాధాకరం. నిజం చెప్పాలంటే బిసిల బ్రతుకులు నానాటికీ దిగజారిపోతున్నాయనేది నిర్వివాదాంశం. వెనుకబడిన తరగతి జాతుల వారందరి జీవనాధారం కులవృత్తులు. గత కొద్ది సంవత్సరాలుగా డ్రైవాష్, మెన్స్ బ్యూటీ పార్లర్, ఫ్యాబ్రిక్స్, రెడీమేడ్ డ్రస్‌లు లాంటి పేర్లతో దాదాపు బిసిల కుల వృత్తులన్నింటిలోకి కార్పొరేట్ సంస్థలతో పాటూ ఇతర పెట్టుబడిదారులు ప్రవేశించారు. దీంతో బిసిల బ్రతుకులు ఆగమ్యగోచరంగా తయారయ్యాయి. ఈదుర్భర పరిస్థితుల దృష్ట్యా నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుంచి బిసిలు తమ బ్రతుకులు బాగు చేస్తాయని, ప్రభుత్వాలపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా 2014-19 మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన నారా చంద్రబాబు నాయుడిపై అధికంగా ఆశలు పెట్టుకొన్నారు. 2014 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ అధినేతగా నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన బిసి డిక్లరేషన్ కూడా దానికి ఒక ప్రధాన కారణంగా తెలుస్తోంది. కానీ ఆ సమయంలో వారి ఆశలు అడియాశలు అయ్యాయి. 2019-24 మధ్య ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన జగన్ మోహన్‌రెడ్డి బిసి కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేయడంతో బిసిల నోట్లో వెలక్కాయ పడ్డట్లు అయ్యింది. దీంతో అప్పటి వరకు ప్రభుత్వం నుండి అందుతున్న అరకొర సాయం కూడా బిసిలకు అందకుండా పోయింది. 2024లో నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో బిసిల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్‌కు సారథ్యం వహిస్తున్నందువలన ఈ పర్యాయం తమ ఆశలు కచ్చితంగా నెరవేర్చి తమ జీవితాలలో వెలుగులు నింపుతారని బిసిలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై మునుపటి కంటే ఎక్కువగా ఆశలు పెట్టుకోవడం గమనార్హం. బిసిలు చంద్రబాబు నాయుడుని కొత్త కోర్కెలు, గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు. గతంలో ప్రకటించిన బిసి డిక్లరేషన్‌లో తెలుగుదేశం పార్టీ పొందుపరచిన హామీలు నెరవేర్చి తమను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి పరచమని బిసిలు కోరుతున్నారు. 2014 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బిసి డిక్లరేషన్ ద్వారా బిసి లకు ప్రతి సంవత్సరం 10 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించడం, చేనేతలకు ప్రత్యేకంగా సంవత్సరానికి వెయ్యి కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టడం, ఉద్యోగుల ప్రమోషన్లలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించడం, కాంట్రాక్టులలో బిసిలకు వాటా కల్పించడం, అన్నిరకాల నామినేటెడ్ పోస్టులలో 33 శాతం కేటాయించడం, స్థానిక సంస్థలలో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను బిసి జనాభా ధామాషా ప్రకారం పెంచడం, ప్రతిసాధారణ ఎన్నికలలో 100శాసనసభా స్థానాలు కేటాయించడం, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక బడ్జెట్‌కొరకు, ప్రత్యేక బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటుకు, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడం కొరకు కృషి చేయడం వంటి ప్రధాన హామీలతో పాటూ ఇతర సంక్షేమ హామీలు అనేకం ఇవ్వడం జరిగినది. ఈ హామీలు అన్నీ నిజంగా నెరవేరిస్తే బిసిల జీవితాలలో వెలుగులు వస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు. •

# ప్రజావాక్కు



## ఉద్యోగులకు బై బై చెప్పిన టాటా

ప్రముఖ ఐటీకంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఒకేసారి 12,200మంది ఉద్యోగులను తొలగించబోతున్నట్లు ప్రకటించడం అందరినీ షాక్‌కి గురిచేసింది. ఆ సంఖ్య తన మొత్తం ఉద్యోగుల సంఖ్యలో రెండు శాతం. ఈ స్థాయిలో ఉద్యోగాలకు ఉద్వాసన పలకడం భవిష్యత్‌లో జాబ్ మార్కెట్‌లో జరగబోతున్నపరిణామాలకు తొలి సంకేతం. ప్రమాద హెచ్చరిక. ఉద్యోగాల తొలగింపు అన్నది ఒక ఐటీ రంగానికి, లేదాభారత్‌కి మాత్రమే సంబంధించిన కుదుపు కాదు. ప్రపంచవ్యాప్తంగా, అన్నిరంగాల్లో ఎదురవ్వబోయే కీలక మార్పులకు అద్దం పడుతుంది. ఐటీ రంగంలో ఇప్పటికే కృత్రిమ మేధప్రభావం వేగంఅందుకుంది. కోడింగ్‌లో ముప్పై శాతం మేరకు కృత్రిమ మేధ ఆక్రమించుకున్నట్లు తెలుస్తోంది. మిగతా రంగాల్లో కూడా దాని ప్రభావం విస్తృతమవుతోంది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## అభివృద్ధికి దూరం చేయడం తగదు

రాష్ట్రంలో ఏప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజలందరిని సమానంగా చూడమని రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామపంచాయతీ అధికారులను హెచ్చరించాలి. పక్షపాత ధోరణితో గ్రామాల్లో రాజకీయ కక్ష్యలు, కార్పణ్యాలు ఎక్కువవుతున్నాయి. మనుషులంటే సరేసరి. ఆరాజకీయ కక్ష్యలు, కార్పణ్యాలు గతప్రభుత్వం నాటిన చెట్లు, మొక్కలపై కూడా చూపిస్తున్నారు. గ్రామంలో ఎవరు ఎవరికి ఓటు వేసినా, వేయకపోయినా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తన, మన అనే భేదం లేకుండా మనకు ఓటు వేయమని వారిని ఏ ప్రభుత్వ పథకాలు ఇచ్చి వారిని ఆ ప్రభుత్వంపై మంచి అభిప్రాయం తీసుకురావాలని ఆలోచించాలి.

- పద్మపుత్ర మల్లికార్జున్, గద్వాల్ జిల్లా

## వెల్‌నెస్ సెంటర్లో అందని సేవలు

ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా హనుమకొండలోని మెటర్నిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేయబడ్డ వెల్ నెస్ సెంటర్‌లోనిత్యంవచ్చేవారికి పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు జర్నలిస్టులు నిత్యం వెల్‌నెస్ సెంటర్‌కి వస్తారు. కానీ అన్ని సేవలు అందుబాటులోకిరావడంలేదు. న్యూరో, పీడియాట్రిక్ డాక్టర్ లేకపోవడం వల్ల నానా యాతన పడుతున్నారు.

- కె. సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ఉన్నత వర్గాల వారికే ఉద్యోగాలా..

నిజానికిమ్యాథమెటిక్స్ ఎప్పుడూ ఇంగ్లీష్ మీడియంలోనే ఉన్నది. మాతృభాషలో అర్థం అవడానికి వీలుగా కొన్ని పదాలను కలుపుతూ ఉంటారు. ఇంగ్లీష్ టీచర్లు కూడా లెసన్స్ ఇంగ్లీష్‌టు ఇంగ్లీష్‌లో చెప్పకుండా మాతృభాషలో ట్రెడిషనల్ టీచింగ్ ట్రాన్స్‌లేషన్ మెథడ్‌లోనే విద్యార్థినీవిద్యార్థులకు చేరువ కావడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. ప్లస్, మైనస్, ఈజీ ఈక్వల్ టు, ఎ స్క్వేర్, బి స్క్వేర్ మొదలగు పదాల్ని తెలుగులో ఎవరూ చెప్పలేరు. అవి ఇంగ్లీషులోనే చెబుతారు. ఫిజిక్స్ కూడా తెలుగు పదాలతో చెప్పలేరు సాధ్యమైనంత వరకు ఇంగ్లీష్ పదాలతో ఇంగ్లీష్ మీడియంలోనే చెబుతారు. నవోదయ, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో మ్యాథమెటిక్స్ సైన్స్ ఇంగ్లీష్ మీడియంలో చెబుతూ సోషల్ స్టడీస్ మాతృభాషలో చెబుతారు. హయ్యర్ ఎడ్యుకేషన్ ఖచ్చితంగా ఇంగ్లీష్ మీడియంలోనే ఉండాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## వృక్షో రక్షతి రక్షితః

శబ్ద, వాయుకాలుష్యంతో మానవుడు కకావికలం అవుతున్నాడు. ఇక పశుపక్ష్యాదుల సంగతి సరేసరి. ప్రకృతి అసమతుల్యత వైపుపయనిస్తూ ఆపదలతో విలయతాండవం చేస్తున్నా నరుడు మేలుకోలేదన్నవిషయం ఆందోళనకరం. ఇది ముమ్మాటికి మానవ తప్పిదం. మనం ఎంత భయంకర వాతావరణంలో ఉన్నా మనేది ఏదో ఒకచోట పుడమి తల్లి కన్నెర్ర కారణంగా తుఫాన్, సునామి రక్కసి విరుచుకుపడడమే ఇందుకు నిదర్శనం. అటవి సంపద, చెరువులు, భూగర్భజలాలు, ఇంకుడు గుంతలను పరిక్షించుకోవాలి. అభివృద్ధినెపంతో ఇష్టానుసారంగా పరిసరాలకు హాని తలపెట్టేపనులు ఇకనుంచి అయినా మానుకోవాలి. ప్రపంచ దేశాలకే పెను సవాళ్లుగా ఎదురవుతున్న గ్లోబల్ వార్మింగ్‌కై సమష్టి కృషితో ప్రయత్నించాలి.

-ఆర్.వెంకటేష్, బెంగళూరు

## పర్యవేక్షణ తప్పనిసరి

ప్రస్తుతం పాఠశాలలకు విద్యార్థులను చేరవేస్తున్న ఆటోల భద్రత తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రైవేటు బస్సుల ఫీజులు భరించలేక, పల్లెలనుంచి సరైన రవాణా సౌకర్యాలు లేక చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఆటోల్లో పంపించక తప్పని పరిస్థితి. ఆటోడ్రైవర్ల అత్యాశ, అధికారుల పర్యవేక్షణాలోపం విద్యార్థుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నాయి. అతివేగం, ఎక్కువ మంది పిల్లలను ఎక్కిస్తే ఎక్కువ ఆదాయం అనే డ్రైవర్ల ఆలోచన ప్రధాన ప్రమాద కారణాలుగా మారుతున్నాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

1-8Pg5.qxd:1-8Pg5.qxd 1/1/02 5:53 AM Page 1



# ఉత్తరాదిని ఊపేస్తున్న భారీ వర్షాలు



## హిమాచల్‌లో ఇప్పటివరకూ 170 మంది మృతి

## 301 రహదారుల్లో రాకపోకలు నిలిపివేత

## రాజస్థాన్, ఢిల్లీల్లోను కుంభవృష్టి

**సిమ్లా,జూలై 31:** ఉత్తరాది రాష్ట్రాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు బీభత్సాన్ని సృష్టించాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్‌లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్‌లో భారీ వర్షాల కారణంగా భారీ సంఖ్యలో ప్రాణ నష్టం సంభవించింది. కొండచరియలు విరిగిపడటం వల్ల పలు రహదారులను బ్లాక్ చేశారు. అలాగే మరో రెండు రోజులపాటు భారీవర్షాలు కరిసే అవకాశముందని భారతవాతావరణశాఖ అంచనా వేసింది. హిమాచల్ ప్రదేశ్ అత్యవసర విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపిన వివరాలు ప్రకారం జులై 31 ఉదయం 10గంటలకు నాటికి మొత్తం 301 రహదారులు ఇప్పటికే బ్లాక్ చేశారు. 436 విద్యుత్ పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురయ్యాయి. 254 నీటి సరఫరా పథకాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇక జూన్ 20న మొదలైన వర్షాల కారణంగా 170మంది మరణించారు. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, క్లౌడ్‌బరస్ట్, విద్యుదాఘాతం వంటి ఘటనల కారణంగా 94 మంది మరణించారు. రోడ్డు ప్రమాదాల్లో 76 మంది మృతి చెందినట్లు రాష్ట్ర విపత్తు కేంద్రం తెలిపింది. వర్షాల కారణంగా 400కు పైగా ఇళ్లు, 1,627 గోశాలలు, రోడ్లు, విద్యుత్ లైన్లు, నీటి వ్యవస్థలతోసహా ప్రభుత్వ ఆస్తులు గణనీయంగా దెబ్బతిన్నాయి. 2,743 హెక్టార్ల పంటలు నాశనమయ్యాయి. 680 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 22,900 పశువులు మృతి చెందినట్లు రాష్ట్ర విపత్తు కేంద్రం పేర్కొంది. అలాగే కొండచరియలు విరిగిపడటం, వరదలకు గురయ్యే ప్రాంతాల్లో అవసరమైతే తప్ప ప్రయామాలు చేయొద్దని రాష్ట్ర విపత్తు కేంద్రం సూచించింది. ప్రస్తుతం పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, వర్షాల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని సూచించిందిపేర్కొంది. ఇక రాజస్థాన్‌లో వచ్చే 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

ముఖ్యంగా అజ్మీర్, జయ్‌పుర్, బీకనేర్, జోధ్‌పూర్ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కోటా, ఉదయపుర్, భరత్‌పుర్ ప్రాంతాల్లోని కొన్ని చోట్ల మోస్తరునుంచి భారీవర్షం కురవొచ్చని తెలిపింది. ఆగస్టు 1న భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆగస్టు 2 నుంచి తేలిపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. రానున్న 24గంటల్లో తూర్పు రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉందని సూచించి. రాజస్థాన్‌లోని ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 12 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను ప్రటించింది. దీంతో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు అధికారులు. కొన్ని ప్రాంతాల్లో ఆగస్టు 2వరకు సెలవులు ప్రకటించారు. రాజస్థాన్‌లో జూన్ 15 నుంచి ఇప్పటి వరకు 80మంది మరణించినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. గడచిన కొన్ని రోజులగా దేశరాజధాని ఢిల్లీలో కూడా వర్షాలు కురుస్తున్నాయి. అయితే గురువారం కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. రోజంతా తేలికపాటి జల్లులతో ఉంటుందని అంచనా వేసింది.



# ట్రంప్ నిజం చెప్పినా తీరుమారని మోడీ

## లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,జూలై 31:** భారత ఆర్థిక వ్యవస్థ డెడ్ ఎకానమీగా మారిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌చేసిన వ్యాఖ్యలపై లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. భారత్ డెడ్ ఎకానమీ అని ప్రపంచంలో ప్రతి ఒక్కరికి తెలిసిపోయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి మినహా ప్రతి ఒక్కరికి ఈ విషయం తెలుసని ఎద్దేవా చేశారు. కేవలం ఒక అదానీకి సాయం చేసేందుకు భారత ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని బిజెపిపై మండిపడ్డారు. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం కుదిరితే ట్రంప్ చెప్పినట్లే మోడీ చేస్తారు. మన ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా ధ్వంసంచేస్తుంది. దేశాన్ని పూర్తిగా నాశనం చేస్తున్నారు. నేనే కాల్పుల విరమణ చేశానని ట్రంప్ దాదాపు ముప్పయి 32 సార్లు చెప్పారు. దీంతో పాటు 5 ఇండియన్ జెట్లు కూడా కూలాయని అన్నారు. ఇప్పుడు వచ్చి ఏకంగా 25శాతం సుంకాలు వేస్తున్నానని ప్రకటించారు. వీటన్నింటికి ప్రధాని మోడీ సమాధానం చెప్పలేకపోతున్నారు, ఎవరి చెప్పుచేతల్లో ఆయన ఉన్నట్లని విపక్ష నేత రాహుల్‌గాంధీ ధ్వజమెత్తారు. విదేశాంగ మంత్రి పార్లమెంట్‌లో మాట్లాడుతూ మనకు అద్భుతమైన విదేశాంగ విధానం ఉందని చెప్పారు. ఒకవైపు అమెరికా దూషిస్తుంది. మరోవైపు చైనా మనవెనుకపడుతుంది. మీరు ప్రపంచ వ్యాప్తంగా అఖిలపక్ష బృందాలను పంపినా ఒక్క దేశం కూడా పాకిస్థాన్ వైఖరిని ఖండించలేదు. ప్రధాని మెడీ తన ప్రసంగంలో ఎక్కడా ట్రంప్, చైనా పేరు ఎత్తలేదు. పహల్గాం ఉగ్రదాడికి కారణమైన పాకిస్థాన్ ఆర్మీ చీఫ్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి భోజనం చేసి భారీ విజయాన్ని సాధించామని అంటున్నారని రాహుల్ మండిపడ్డారు.

# భారత్-రష్యా బంధం.. 'ఐ డోంట్ కేర్'

## డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు



**వాషింగ్టన్, జూలై 31:** భారత దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడమే అందుకు కారణమని కూడా తెలిపారు. తాజాగా రష్యా, భారత్‌లను ఉద్దేశిస్తూ ఆయన మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ట్రూత్ సోషల్‌లో ఆయన ఓ పోస్టు పెట్టారు. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తనకు సంబంధం లేదన్నారు. వారి ఆర్థిక వ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీతో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నామన్నారు. ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా రష్యా, యుఎస్‌లు కలిసి ఎలాంటి వ్యాపారం చేయట్లేదని ట్రంప్ స్పష్టం చేశారు. తర్వాత ఆ దేశ మాజీ అధ్యక్షుడు దిమిత్రి మద్వెదేవ్‌పై విరుచుకుపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతుందని, అది యుద్ధానికి దారి తీయొచ్చని దిమిత్రి హెచ్చరించడంపై ట్రంప్ స్పందిస్తూ.. ఆయన ఇంకా అధ్యక్షుడిననే అనుకుంటున్నారని విమర్శించారు. ఆయనప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నారని హెచ్చరించారు. రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారీగా సుంకాలు విధిస్తాయని భారత్‌తోపాటు పలు దేశాలను ఇటీవల పలుమార్లు అమెరికా హెచ్చరిస్తూ వచ్చింది. ఈ క్రమంలో ఇదే కారణాన్ని చూపుతూ.. భారత దిగుమతులపై 25 శాతం సుంకంతోపాటు, పెనాల్టీలుకూడా విధించారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూఢిల్లీ ఒకటని ఆరోపించారు. ఆగస్టు 1నుంచి ఈనిర్ణయం అమలులోకి వస్తుందన్నారు. రష్యా నుంచి దిగుమతుల కారణంగా యుఎస్ పెనాల్టీలకు గురైన తొలి దేశం భారత్. ఈ సుంకాలపై భారత్ స్పందిస్తూ.. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# బిజెపితో ఒపిఎస్ తెగతెంపులు

## స్టాలిన్‌తో మార్నింగ్‌వాక్ .. వెనువెంటనే తన నిర్ణయం వెల్లడి

**చెన్నై,జూలై 31:** తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి, అన్నాడిఎంకే బహిష్కృత నేత ఓపిఎస్‌గా పిలుచుకునే ఓ పన్నీర్ సెల్వం ఎన్డీయేతో తెగదెంపులు చేసుకున్నట్టు గురువారం ప్రకటించారు. గతేడాది పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఒపిఎస్ బిజెపి నాయకత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరిన విషయం తెలిసిందే. అయితే, తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌తో మార్నింగ్ వాక్ సందర్భంగా సమావేశమైన కొద్ది గంటల్లోనే పన్నీర్ సెల్వం ఈ ప్రకటన చేయడం గమనార్హం. అదే సమయంలో, వచ్చే ఏడాది మార్చి-ఏప్రిల్‌లో తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఈ పరిణామం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. గత కొద్దిరోజుల నుంచి కేంద్ర ప్రభుత్వంపై పన్నీర్‌సెల్వం తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా తమిళనాడుకు 'సమగ్ర శిక్షాభియాన్' నిధులను విడుదల చేయకపోవడంపై ఆయన మండి పడ్డారు. విద్యార్థులు, ఉపాధ్యాయులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని ఒపిఎస్ ఆగ్రహంవ్యక్తం చేశారు. కాగా, 2022లోనే అన్నా డిఎంకే నుంచి పన్నీర్ సెల్వంను బహిష్కరించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు ఎన్నికల్లో అధికార డిఎంకే, నటుడు విజయం కొత్త పార్టీ టివికే, బిజెపి అన్నాడిఎంకే కూటమిమధ్య త్రిముఖ పోరు తప్పదని భావిస్తున్నారు. గతేడాది లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీ పెట్టిన విజయ్‌కు ఇవే తొలి ఎన్నికలు.

# పహల్గాం ఉగ్రదాడి లష్కరే తోయిబా పనే!

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ,జూలై 31:** పహల్గాం ఉగ్రదాడిలో లష్కరే తోయిబా హస్తం ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. ఆపరేషన్ మహదేవ్ చేపట్టి అంతం చేసిన ముగ్గురు ఉగ్రవాదులు ఆ ఉగ్రసంస్థకు చెందినవారేనని స్పష్టం చేశారు. వాస్తవానికి పహల్గాం దాడి వెనుక ఉన్న ఉగ్రవాదుల తలపై కాల్చి చంపాలని ప్రజలు కోరుకున్నారని, యాదృచ్ఛికంగా ఆ ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు తలపైనే గురిచూసి కాల్చాయని ఆయన రాజ్యసభలో చెప్పారు. మహిళలు, పిల్లల ముందు మతం అడిగి మరీ చంపేశారని, ఇంత అనాగరిక నేరం ఇంతకు ముందు ఎన్నడూ జరగలేదని అమిత్‌షా అన్నారు. కాంగ్రెస్‌కు జాతీయ భద్రత కంటే రాజకీయాలే ముఖ్యమైపోయాని అమిత్ షా విమర్శలు గుప్పించారు. ఓటు బ్యాంకు రాజకీయాలతో కాంగ్రెస్ సంతృప్తి పడుతోందని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాక్‌ఆక్రమిత కాశ్మీర్‌లను పాకిస్థాన్‌కు ఇచ్చేసిందని, కానీ బీజేపీ దానిని తిరిగి భారత్‌లో చేరుస్తుందని అమిత్‌షా స్పష్టం చేశారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల వల్లే ఉగ్రవాదం వృద్ధి చెందిందని ఆయన విమర్శించారు. వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి ఉంటే, ఉగ్రవాదులపై చర్య తీసుకునే బదులు పత్రాలను పంపి ఉండేదని ఆయన ఆరోపించారు. భారత్‌లో ఉగ్రవాదం పూర్తిగా అంతరించే దిశలో ఉందని, అది కచ్చితంగా అంతం అవుతుందని అమిత్‌షా అన్నారు. హిందువులు ఎప్పటికీ ఉగ్రవాదులు కాలేరని, ఈ విషయాన్ని ప్రపంచానికి గర్వంగా ప్రకటిస్తున్నానని తెలిపారు. మరోవైపు అమిత్‌షా మాట్లాడడం ప్రారంభించగానే ప్రతిపక్ష పార్టీలు నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడాలని డిమాండ్ చేశాయి. కానీ సభాధ్యక్షులు విపక్షాల డిమాండ్‌ను అంగీకరించలేదు. దీంతో వారు వాకౌట్‌చేశారు. అమిత్‌షా ప్రసంగాన్ని కొనసాగిస్తూ, కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర హోంమంత్రి చిదంబరంపై విమర్శలు గుప్పించారు. చిదంబరం నా రాజీనామా కోరారు. పహల్గాంలో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందినవారని రుజువు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు ఆపరేషన్ సిందూర్ సమర్థతను కూడా చిదంబరం సవాల్ చేశారు. అంటే కాంగ్రెస్‌కు జాతీయ భద్రత కన్నా రాజకీయాలు ముఖ్యం. అది ఓటు బ్యాంకు రాజకీయాలు, బుజ్జగింపు రాజకీయాల్లో మునిగిపోయింది. కాంగ్రెస్ మనస్తత్వాన్ని చిదంబరం ప్రపంచానికి బహిర్గతం చేశారు. ఓటు బ్యాంకు కోసం వారు పాకిస్థాన్, లష్కరే తోయిబాతో సహా ఉగ్రవాదులు అందరికీ మద్దతు ఇస్తారని అమిత్‌షా విమర్శలతో ధ్వజమెత్తారు. శివాజీ మహారాజ్ మొఘలులపై పోరాడినప్పుడు, ఆయన యుద్ధ నినాదం హరహర మహాదేవ్. వాస్తవానికి భారతీయ సైనికులు వివిధ యుద్ధ నినాదాలు మతాలపై ఆధారపడి ఉంటాయి. అయితే వాటికి హిందూ, ముస్లింలతో సంబంధంలేదు. ఉగ్రవాదులను తుదముట్టించేందుకు మన సిఆర్‌పిఎఫ్, సైన్యం, జమ్మూకశ్మీర్ పోలీసులు చాలా కృషి చేశారు. కష్టతరమైన భూభాగంలో ఉంటూ, డ్రోన్‌ల ద్వారా పంపే ఆహారాన్ని తిన్నారు. ఇలా ఉగ్రవాదులను వెంబడించి వారికి తుదముట్టించారని రాజ్యసభలో హోంమంత్రి వివరించారు.

# మాలేగాం పేలుళ్లకేసులో ఏడుగురు నిందితులు నిర్దోషులే

## ముంబయి ఎన్ఐఎ కోర్టు తీర్పు



**ముంబయి,జూలై 31:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో ముంబయిలోని ఎన్ఐఎ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు నిందితులను నిర్దోషులుగా తేల్చింది. మాజీ ఎంపీ సాధ్వి ప్రజ్ఞా సింగ్ సహా మిగిలిన నిందితులు నేరం చేశారని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడిం చింది. మాలేగావ్‌లో బైకులోనే బాంబు పెట్టినట్లు ఎన్ఐఎ నిరూపించలేక పోయిందని కోర్టు పేర్కొంది.

మాజీ సాధ్వి ప్రజ్ఞాసింగ్‌కు సొంత బైకు ఉన్నట్లు ఆధారాల్లేవని న్యాయస్థానం పేర్కొంది. మరో నిందితుడు కర్నల్ ప్రసాద్ పురోహిత్ ఇంట్లో ఆర్డీఎక్స్ ఉన్నట్లు ఆధారాల్లే వని వివరించింది. ఘటనాస్థలం నుంచి వేలి ముద్రలు, డిఎన్ఎ నమూనాలను సేకరించలేదని తెలిపింది. నిందితుల మధ్య సమావేశాలు జరిగినట్లు, కుట్ర పన్నినట్లు దర్యాప్తు సంస్థ నిరూపించలేకపోయిందని పేర్కొంది. ఈ కేసులో తీవ్రవాద నిరోధక చట్టం చేర్చడానికి వీల్లేదని, అది చెల్లదని తీర్పులో స్పష్టంచేసింది. 2008 సెప్టెంబర్ 29న మాలేగావ్‌లో మసీదు వద్ద పార్క్ చేసిన బైకులో బాంబు పేలి ఆరుగురు దుర్మరణం చెందారు. 100 మందికిపైగా గాయ పడ్డారు. ఈ కేసులో బిజెపి నాయకురాలు, మాజీ ఎంపీ ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, లెఫ్టినెంట్ కర్నల్ ప్రసాద్ పురోహిత్, రిటైర్డ్ మేజర్ రమేష్ ఉపాధ్యాయ, అజయ్ రాహిర్కర్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణి నిందితులుగాఉన్నారు.

17 సంవత్సరాల తర్వాత ఈ కేసులో తీర్పు వెలువరించిన ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు నిందితులు అందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో 2018లో ప్రారంభమైనవిచారణ 2025 ఏప్రిల్ 19న ముగియగా, ఆ రోజే తీర్పును రిజర్వుచేసిన న్యాయస్థానం గురువారం వెలువరించింది.

ఈ కేసును దర్యాప్తు చేసిన ఎన్ఐఎ, నిందితులకు తగినశిక్ష విధించాలని వాదించింది. ముస్లిం జనాభా గణనీయంగాఉన్న మాలేగావ్‌లో ఈ పేలుడు ద్వారా ముస్లిం సమాజంలోని ఒక వర్గాన్ని భయభ్రాంతులకు గురిచేయడానికి ప్రయత్నించారని ఎన్ఐఎ ఆరోపించింది. మతపరమైన ఇందుకు కచ్చితమైనా, నిరూపించదగిన ఆధారాలు ఉన్నట్లు ఎన్ఐఎ వాదించింది. నిందితులు కుట్రలో నేరుగా పాల్గొన్నారని తెలిపింది. రంజాన్ మాసంలో, నవరాత్రికి ముందు పేలుడు జరపడం ద్వారా ముస్లిం సమాజంలోని మతకలహాల భయం సృష్టించాలనే ఉద్దేశంతోనే నిందితులు ఈ చర్యకు పాల్పడినట్లు ఎన్ఐఎ తెలిపింది.

# ఐర్లాండ్‌లో మరో జాత్యహంకార దాడి

**డబ్లిన్,జూలై 31:** ఐర్లాండ్‌లో జాత్యహంకార దాడి ఘటన చోటుచేసుకుంది. డబ్లిన్‌లో భారత్‌కు చెందిన ఓ వ్యక్తిపై అక్కడి కొందరు యువకులు దాడికి పాల్పడ్డారు. సంతోశ్ యాదవ్ అనే వ్యక్తి లెట్టర్‌కెన్ని సిటీలో ఉన్న విసార్ ల్యాబ్ అండ్ టెక్నాలజీ కంపెనీలో సీనియర్ డేటా అనలిస్టుగా పనిచేస్తున్నాడు. తనపై జరిగిన దాడిగురించి ఆయన తన లింక్డిన్ ప్రొఫైల్‌లో పోస్టు చేశారు. తల, ముఖం, మెడ, ఛాతి, చేతులు, కాళ్లపై యువకులు దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఈ ఘటనపై ఆయన సుదీర్ఘమైన పోస్టు చేశారు. భారతీయ సంతతి వ్యక్తులపై ఐర్లాండ్‌లో దాడులు పెరుగుతున్నట్లు అతను పేర్కొన్నారు.

డిన్నర్ చేసిన తర్వాత తన అపార్ట్‌మెంట్ వద్ద వాకింగ్ చేస్తున్న సమయంలో ఆరుగురు వ్యక్తులు అటాక్ చేసినట్లు సంతోశ్ యాదవ్ తెలిపారు. తన కంటి అద్దాలను తీసివేసి.. నిర్దాక్షిణ్యంగా తల, మెడపై దాడి చేశారన్నారు. రోడ్డుపైనే రక్తం కారుతున్న దశలో తనను వదిలేయడంతో అంబులెన్స్‌కు ఫోన్ చేశానని, వాళ్లు ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిపారు. తన దవడ ఎముక విరిగినట్లు మెడికల్ బృందం పేర్కొన్నట్లు తన పోస్టులో తెలిపారు. కొన్ని రోజుల క్రితం ఇదే కోవలో డబ్లిన్‌లోనే ఓ భారతీయుడిపై దాడి జరిగింది. చిన్న పిల్లలతో అనుచితంగా ప్రవర్తించాడనే నెపంతో ఒక గుంపు భారత వ్యక్తిపై దాడికి పాల్పడింది. ఈ ఘటన జరిగిన వారం తర్వాత మళ్లీ ఇప్పుడు మరో జాత్యహంకార దాడి వెలుగులోకి వచ్చింది.

# చైనాలో మెరుపు వరదలు

## కొట్టుకుపోయిన రూ. 12 కోట్ల బంగారం

## వెతుకులాటకు వీధుల్లో ఎగబడిన స్థానిక జనం!



**బీజింగ్, జూలై 31:** చైనాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చాలాచోట్ల మెరుపు వరదలు సంభవించాయి. షాంగ్జీ ప్రావిన్స్‌లో వరదల కారణంగా ఓ నగల దుకాణంలో నుంచి బంగారం, వెండి ఆభరణాలు కొట్టుకుపోయాయి. దీంతో వాటిని వెతికేందుకు వీధుల్లో స్థానికులు పోటీ పడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. షాంగ్జీ ప్రావిన్స్‌లోని వుచి కౌంటీలో జూలై 25న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతం సముద్ర తీరానికి సమీపంలో ఉంటుంది. ఇక్కడ స్థానికంగా ఉన్న లావోఫెంగ్జియాంగ్ ఆభరణాల దుకాణాన్ని ఎప్పటిలాగే ఉదయం సిబ్బంది తెరిచారు. అప్పటికే భారీ వర్షాలతో ఆ ప్రాంతమంతా జలమయమైంది. చూస్తుండగానే వరద నీరు దుకాణంలోకి చొచ్చుకువచ్చింది. వరద ఉద్ధృతి పెరగడంతో కళ్లముందే దుకాణంలోని నగలు, సేఫ్ బాక్స్ కొట్టుకుపోయాయి.

అయితే ఆ వరదల్లో కొట్టుకుపోయిన వాటిల్లో బంగారు హారాలు, గాజులు, ఉంగరాలు, చెవి దుద్దులు, వజ్రపు ఉంగరాలు, వెండి ఆభరణాలు ఉన్నట్లు దుకాణ యజమాని తెలిపారు. సేఫ్ బాక్సులో రీసైకిల్ చేసిన బంగారంతోపాటు భారీగా నగదు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. దాదాపు 20 కిలోల బంగారం, నగదు గల్లంతైనట్లు తెలిపారు. వీటి విలువ 10 మిలియన్ యువాన్లు (అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 12 కోట్ల పైమాటే) ఉంటుందని వెల్లడించారు.

బంగారం కొట్టుకుపోయిన విషయం తెలియగానే స్థానికులు పెద్దఎత్తున వీధుల్లోకి చేరి బంగారం కోసం వెతకడం ప్రారంభించారు. కొందరు స్వచ్ఛందంగా తమకు దొరికిన ఆభరణాలను వెనక్కి ఇచ్చేశారని దుకాణ యజమాని తెలిపారు. ఇప్పటివరకు కిలో బంగారం తమ వద్దకు చేరిందన్నారు. రోజులు గడుస్తున్నా మిగతా బంగారం కోసం స్థానికులు వెతుకుతూనే ఉన్నారు. ఇందుకు సంబంధించిన విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# సంక్షిప్తంగా..

## డెల్టా విమానంలో కుదుపులు.. అత్యవసర ల్యాండింగ్

**వాషింగ్టన్, జూలై 31:** డెల్టా ఎయిర్‌లైన్‌కు చెందిన విమానం కుదుపులకు లోనైంది. దీంతో ఈ విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. అసలేం జరిగిదంటే.. బుధవారం డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన డిఎల్56 విమానం సాల్ట్ లేక్ సిటీ నుంచి ఆమ్‌స్టర్‌డామ్‌కు బయలుదేరింది. ఈ క్రమంలో విమానం ఒక్కసారిగా కుదుపులకు లోనైంది. దీంతో విమానాన్ని మినియాపొలిస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఈ ఘటనలో 25 మందికిపైగా ప్రయాణికులకు గాయాలైనట్లు తెలుస్తోంది. దీంతో వెంటనే వైద్య సిబ్బంది క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి.. చికిత్స అందించారు. ఈ ఘటన సమయంలో విమానంలో 275 మంది ప్రయాణికులు, 13 మంది సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. డెల్టా ఎయిర్‌లైన్స్ కూడా దీన్ని ధ్రువీకరించింది. అయితే ఈ కుదుపులకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారని తెలిపింది.

## అండమాన్, నికోబార్‌లోని పోర్ట్‌బ్లెయిర్‌లో ఇడి దాడులు!

**న్యూఢిల్లీ, జులై 31:** ఓ మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అండమాన్ నికోబార్ దీవుల్లో సోదాలు నిర్వహించారు. ఈ దీవుల్లో ఇడి తనిఖీలు చేపట్టడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఓ సహకారబ్యాంకు రుణాల వ్యవహారంలో అవకతవకలకు పాల్పడినట్లు స్థానిక కాంగ్రెస్ మాజీ ఎంపి కుల్దీప్‌రాయ్‌శర్మ తదితరులపై ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఇడి అధికారులు పోర్ట్‌బ్లెయిర్ పరిసరాల్లోని తొమ్మిది ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. కోల్‌కతాలోనూ తనిఖీలు కొనసాగాయి. అండమాన్ నికోబార్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు ద్వారా రుణాలు, ఓవర్‌డ్రాఫ్ట్ మంజూరులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు 15 షెల్ సంస్థలు సృష్టించి బ్యాంకు నుంచి రూ.200 కోట్లకుపైగా రుణాలను మోసపూరితంగా తీసుకున్నారని అధికారులు వెల్లడించారు.

## రూ. 800 కోట్ల భూమి కబ్జా: కర్ణాటక లోకాయుక్తకు ఫిర్యాదు

**బెంగళూరు, జూలై 31:** కర్ణాటక రాజధాని బెంగళూరులో రూ. 800 కోట్ల విలువైన 108 ఎకరాల భూమిని కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్‌సి బాలకృష్ణ కబ్జా చేశారని బిజెపి నేత ఎన్ఆర్ రమేశ్ లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సన్నిహితుడు యశ్వంత్‌పూర్ ఎమ్మెల్యే ఎస్‌టి సోమశేఖర్, పలువురు ప్రభుత్వ అధికారులకు ఈ కబ్జాలో హస్తం ఉందని రమేశ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రమేశ్ లోకాయుక్తకు చేసిన ఫిర్యాదు ప్రకారం.. బెంగళూరు సౌత్ తాలూకాలోని తవరకేరె హొబ్లిలోని సర్వే నంబర్లు 233, 234, 235, 236లలో గల 108 ఎకరాల భూమి కబ్జాకు గురైంది. అందులో రూ. 165 కోట్ల విలువ చేసే 26 ఎకరాల భూమిలో ఇప్పటికే నిర్మాణాలు కూడా పూర్తయ్యాయి. కెంగెరి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఈ యేడాది ఏప్రిల్ 3న ఈ రిజిస్ట్రేషన్ జరిగింది. యశ్వంత్‌పూర్ నియోజకవర్గం కురుబరహల్లి గ్రామంలోని 158 సర్వే నంబర్‌లో మరికొంత భూమి కబ్జాకు గురైంది. మొత్తం 130.29 ఎకరాల ఈ భూమి విలువ రూ. 800 కోట్లు ఉంటుంది. అంటే అక్కడ ఒక్కో ఎకరా రూ. 6 కోట్ల చొప్పున పలుకుతోంది.

## చీటింగ్‌కేసులో తమిళనటుడు అరెస్టు!



**చెన్నై,జూలై 31:** తమిళ నటుడు ఎస్. శ్రీనివాసన్‌ను ఒక భారీ మోసం కేసులో ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.1000 కోట్ల లోన్ ఇప్పిస్తానని చెప్పి ఒక సంస్థ నుంచి రూ. 5 కోట్లు తీసుకుని మోసం చేసినట్లు ఆరోపణలు రావడంతో అతడిని బుధవారం ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2010లో ఓ సంస్థకు రూ.1000 కోట్లు రుణం ఇప్పిస్తానని శ్రీనివాసన్ హామీ ఇచ్చారు. దీనికి బదులుగా వారి వద్ద నుంచి రూ.5 కోట్లు అడ్వాన్స్‌గా తీసుకున్నారు. నెల రోజుల్లో లోన్ వస్తుందని రాకపోతే డబ్బులు తిరిగి ఇస్తానని హామీ ఇచ్చారు. అడ్వాన్స్‌గా తీసుకున్న డబ్బును వ్యక్తిగత అవసరాల కోసంతో పాటు సినిమాల నిర్మాణానికి ఉపయోగించినట్లు సమాచారం. అయితే, నెలలు గడిచినా రుణం మంజూరు కాకపోవడంతో మోసపోయామని గుర్తించిన సంస్థ యాజమాన్యం పోలీసులను ఆశ్రయించింది. దీంతో ఢిల్లీ పోలీసులు శ్రీనివాసన్‌ను చెన్నైలో అరెస్టు చేశారు. ఇక, 2010లో కోలీవుడ్‌లోకి అడుగుపెట్టిన శ్రీనివాసన్ ఇప్పటివరకు 60కి పైగా చిత్రాల్లో నటించారు.

01-8Pg6exHMNWJQE.qxd:01-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:35 AM Page 1



# దసరా ఉత్సవాల విజయవంతానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం: కలెక్టర్ లక్ష్మీశ



సమన్వయ శాఖల అధికారుల సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,జూలై 31,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంద్రకీలాద్రిపై గతేడాది దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు విజయవంతాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరింత మిన్నగా సామాన్య భక్తులకు తొలి ప్రాధాన్యతనిస్తూ ప్రణాళిక ప్రకారం భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సాంకేతికత, ఏఐ టూల్స్ అనుసంధానంతో భక్తులకు మధురానుభూతి కలిగించేలా ఈ ఏడాది దసరా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబులు తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు 11 రోజులపాటు జరగనున్న దసరా ఉత్సవాలపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారుల సమావేశం జరిగింది. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయ ఈవో వీకే శీనానాయక్ తదితరులు హాజరైన సమావేశంలో రెవెన్యూ, దేవాదాయ, పోలీస్, వీఎంసీ, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, విద్యుత్, రవాణా, ఆర్ అండ్ బీ, సమాచార, పౌర సంబంధాలు తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ప్రత్యేక పూజలు, ఉత్సవాలు, అమ్మవారి అలంకరణలు, భక్తుల క్యూలైన్లు, బ్యారికేడింగ్, ఆన్‌లైన్, కరెంట్ బుకింగ్ కౌంటర్లు, పార్కింగ్, మంచి నీటి సరఫరా, పారిశుద్ధం, ఘాట్ల వద్ద షవర్ల ఏర్పాటు, భద్రతా వ్యవస్థ, ప్రసాదాల తయారీ, పంపిణీ, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, వైద్య శిబిరాలు, పాస్‌ల జారీ, సూచిక బోర్డుల ఏర్పాటు తదితరాలపై చర్చించి.. గత జాగ్రత్తలుపై దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ఏటా దసరా ఉత్సవాలకు విజయవాడ వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోందని.. ఈ ఏడాది రోజుకు దాదాపు లక్ష మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చే అవకాశముందని.. అదేవిధంగా మూలా నక్షత్రం రోజున దాదాపు 1,50,000 నుంచి రెండు లక్షల వరకు భక్తులు రావొచ్చన్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తారని.. ఎంత మంది నగరానికి వచ్చినా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

## కరవు పరిస్థితులు కనిపిస్తున్నా పాలకులు స్పందించరా..



**వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం, జులై 31 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లాలో వర్షాభావ పరిస్థితులతో కరువు పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నా జిల్లాలోని మంత్రులు, ప్రజా ప్రతినిధులు రైతాంగాన్ని ఆదుకునే దిశగా ప్రయత్నం చేయరా అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఖరీఫ్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందన్నారు. ఖరీఫ్ ప్రారంభంలో అరకొరగా వర్షాలు కురిస్తే వేరుశనగ, పత్తి, ఆముదం, కందులు వంటి పంటలు సాగు చేస్తే వర్షాలు రాకపోవడంతో పంటలు కూడా ఎండిపోయే పరిస్థితి ఏర్పడి గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కరువు పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. సాదారణ సాగు విస్తీర్ణం జిల్లాలో 15 లక్షలు ఎకరాలు కాగా ఇప్పటి వరకు 3.9 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగుచేసిని పరిస్థితి కనిపిస్తోం దన్నారు.

## అత్యధిక కాలం ప్రధానిగా సేవలు అందించిన నేతగా మోడీ

### నిబద్ధతతో పని చేసినందుకే మాధవ్‌కు రాష్ట్ర అధ్యక్ష వోదా: మంత్రి సత్య కుమార్



శోభాయాత్రలో పాల్గొన్న మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు

**పుట్టపర్తి టౌన్, జులై 31,ప్రభాతవార్త** భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో జరిగిన శోభయాత్ర మరియు విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఉత్సాహంగా జరిగింది. గురువారం జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పీఎస్ఎన్ మాధవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణంలోని విద్యాగిరి నుండి ఆర్.వి.జే. కళ్యాణ మండపం వరకు జరిగిన శోభయాత్ర ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం జరిగిన జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన జవహర్లాల్ నెహ్రూ తర్వాత నరేంద్ర మోడీ మొదటి స్థానంలో ఉన్నారన్నారు. మోదీ నాయకత్వంలో భారతదేశ పటం పై తన గుర్తింపు మరింత బలంగా చాటిందన్నారు. ఇది ప్రతి దేశ పౌరునికి గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. నిబద్ధతతో పని చేసినందుకే రాష్ట్ర అధ్యక్షుడిగా పివిఎన్ మాధవ్‌కి అవకాశం దక్కిందన్నారు. ఆయనకు నిబద్ధత అహంభావం లేని ఆచరణ కార్యకర్త స్థాయిలో మొదలై విశ్వాస ప్రయాణం ఫలితమేనన్నారు.

## పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని నింపడంలో విజయవంతమైన మంత్రి లోకేష్

### - సింగపూర్ టూర్ సక్సెస్‌తో స్వదేశానికి బయలుదేరిన యువనేత



పర్యటన అనంతరం లోకేష్‌కు వీడ్కోలు పలుకుతున్న ఏపి ఎన్ఆర్‌టి చైర్మన్ రవి.వేమూరి

**సచివాలయం,జూలై 31,ప్రభాతవార్త :** రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలసి రాష్ట్ర విద ,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేసిన సింగపూర్ పర్యటన విజయవంతమైంది. 4రోజుల పర్యటన ముగించుకొని గురువారం ఉదయం స్వరాష్ట్రానికి బయలుదేరిన మంత్రి లోకేష్‌కు అక్కడి తెలుగు ప్రవాస భారతీయులు,ఏపి ఎన్ఆర్‌టి చైర్మన్ రవి.వేమూరి ఆత్మీయ వీడ్కోలు పలికారు. కనీవిని ఎరుగని రీతిలో సింగపూర్ ప్రభుత్వ పెద్దలు,పారిశ్రామికవేత్తల నుంచి లభించిన స్పందన ఏపి బ్రాండ్ ఇమేజ్‌ను ఇనుమడింపచేసింది. ఈ పర్యటనలో సీఎంతో కొన్ని,విడిగా మరికొన్ని కార్యక్రమాల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పారిశ్రామికవేత్తలతో వన్ టు వన్ చర్చలు 19, జి టు జి (గవర్నమెంట్ టు గవర్నమెంట్) సమావేశాలు 6,4, రౌండ్ టేబుల్ సమావేశాలు, 4 సైట్ విజిట్లు, రోడ్ షో/ దయాస్పోరా ఈవెంట్స్ 2 కలిపి మొత్తం 35కార్యక్రమాలకు లోకేష్ హాజరయ్యారు.

## ఎస్ఆర్ పురంలో డెయిరీ రీజినల్ మేనేజర్ అనుమానాస్పద మృతి

**శ్రీరంగరాజపురం, జులై 31 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలంలో ఓ ప్రైవేటు డైరీలో రీజినల్ డైరీ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించే కొండల్‌గౌడ్(35) గురువారం తెల్లవారుజాము ఎస్ఆర్ పురం మండలం ఎస్ఆర్ పురం గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో మృతదేహమై కన్పించాడు. ఈ వ్యవసాయ బావిలో కొండల్ గౌడ్‌ను ఎవరైనా హత్య చేసి తోసివేశారా! లేక అతనే ప్రమాదవశాత్తు జారి పడి బావిలో మృతి చెందాడా! అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వివరాలు ఇలా వున్నాయి. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మహబూబ్‌నగర్ మండలం సంగమ్మపల్లి గ్రామంకు చెందిన జగయ్య కుమారుడు కొండల్‌గౌడ్ గంగాధరనెల్లూరు నియోజక వర్గంలోని కార్వేటినగరం మండలం కొల్లాగుంట గ్రామంలో నివాసం వుంటూ పాలసముద్రం మండలంలోని ఓ ప్రైవేటు డైరీలో రీజినల్ డైరీ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కొండల్‌గౌడ్ మంగళవారం రాత్రి ఎస్ఆర్ పురం మండలం పెద్దకొండపల్లి వద్ద వున్న డైరీ సెంటర్‌లో తన విధులు నిర్వర్తించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో అంకనపల్లి గ్రామం సమీపంలో వున్న ఓ వ్యవసాయ బావిలో పడినట్లు తెలుస్తోంది.

## సమాచార శాఖ పబ్లిసిటీ అసిస్టెంట్ చోరగుడి జాక్సన్ బాబు పదవీ విరమణ

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** సమాచార శాఖ పబ్లిసిటీ అసిస్టెంట్ చోరగుడి జాక్సన్ బాబు పదవి విరమణ చేసారు. రాష్ట్ర సమాచార కేంద్రం, విజయవాడలో పబ్లిసిటీ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదవి విరమణ చేసిన చోరగుడి జాక్సన్ బాబు యొక్క వీడ్కోలు సమావేశాన్ని రాష్ట్ర సమచార , పౌర సంబంధాల కమిషనర్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. 30 సంవత్సరాలు విధిగా తన భాధ్యతలను నిర్వర్తిస్తూ తనదైన శైలిలో సేవలు అందించిన చోరగుడి జాక్సన్ బాబుకు పదవి విరమణ శుభాకాంక్షలను తెలియజేస్తూ తను సేవలకు గుర్తుగా సమాచార శాఖ ఉద్యోగులంతా కలిసి ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమచార మరియు పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సమచార పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్ .స్వర్ణలత మాట్లాడుతూ, జాక్సన్ బాబు దాదాపు 30 సంవత్సరాల పాటు నిర్విరామంగా పుబ్లిసిటీ అసిస్టెంట్ గా సేవలు అందించారని, ఉద్యోగ రిత్యా ఎన్నో రోజులు కుటుంబానికి దూరంగా ఉండాల్సి వచ్చిన సందర్భంలో కూడా సంయమనం కోల్పోకుండా భాధ్యతలు నిర్వర్తించారని తెలియజేస్తూ పదవి విరమణ చేపడుతున్న జాక్సన్ బాబుకి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర సమచార,పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ జాక్సన్ బాబుకు పదవి విరమణ శుభాకాంక్షలను తెలియచేసారు.

## ప్రకాశం బ్యారేజీ వద్ద కొనసాగుతున్న వరద ఉధృతి

**విజయవాడ,జూలై 31,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద కవరద ఉధృతి పెరుగుతోంది. ఎగువ నుంచి బ్యారేజీకి వస్తోన్న వరద నీరు 2 లక్షల 65 వేల క్యూసెక్కులుగా ఉంది. పులిచింతల నుంచి దిగువకు నీరు వస్తుండటంతో ప్రకాశం బ్యారేజీ వద్ద వరద తీవ్రత పెరుగుతుందికృష్ణా తూర్పు ప్రధాన కాలువ, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువ, గుంటూరు ఛానల్లతోపాటు బ్యారేజీ దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. బ్యారేజీలోని 70 గేట్లు తెరిచి 10 గేట్లను 5 అడుగుల మేర, 60 గేట్లను 6 అడుగుల మేర ఎత్తి నీటిని వదులుతున్నారు. కృష్ణా నదీ పరీవాహక ప్రాంత ప్రజలు, లంకగ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టరు జి. లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం చినలంక, ఫెర్రీ ఘాట్ ప్రాంతాల్లో కలెక్టరు లక్ష్మీశపర్యటించారు. ఎగువన నాగార్జునసాగర్ నుంచి వస్తున్న వరదతో పులిచింతల ప్రాజెక్టు నిండు కుండలా మారింది. 41.58 టీఎంసీల నీరు చేరడంతో 12 గేట్లను మూడు అడుగులకు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువనున్న ప్రకాశం బ్యారేజీకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 3,01,167 క్యూసెక్కులు ఉంది. గంట గంటకూ సాగర్ నుంచి ప్రవాహం పెరుగుతోందని పులిచింతల ప్రాజెక్టు డీఈ వెంకట్ తెలిపారు. భారీగా వరద వస్తుండటంతో ప్రకాశం బ్యారేజీ 70 గేట్లను ఎత్తి సముద్రంలోకి నీటిని విడుదల చేస్తున్నారు. నదీ తీరాల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 94,679 క్యూసెక్కులు ఉందని, ఇది 3 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉంది.

## జగన్ లాంటి వ్యక్తిని ప్రజలు దూరంగా పెట్టాలి

### - ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, జూలై 31, ప్రభాతవార్త** గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఫ్రస్టేషన్ ఎక్కువై అనవసర మాటలు మాట్లాడుతున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పక్కన వాళ్లు చెప్పింది వింటూ మాట్లాడుతున్నారని విమర్శించారు. రూరల్ నియోజకవర్గం బుజబుజ నెల్లూరులో గురువారం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డితో కలిసి 61 లక్షల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో 61 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఎక్కడి నుంచైనా నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని కోటంరెడ్డి సోదరులను అభినందించారు. అన్నకు తోడుగా గిరిధర్‌రెడ్డి ప్రజల సమస్యలను పరిష్కరించేలా పనిచేస్తున్నారని కొనియాడారు. నెల్లూరుకు వచ్చిన జగన్ మోహన్‌రెడ్డి అనవసరంగా మాట్లాడుతున్నారని చెప్పారు. ఈ ఐదేళ్ల కాలంలో ఏ గ్రామానికైనా జగన్‌మోహన్ రెడ్డి తిరిగారా అని ప్రశ్నించారు. ఏ ఒక్క మంచి పని చేయలేదని, బూతులు మాట్లాడే వారినే లీడర్లుగా తన పక్కన పెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. ఇలాంటి వ్యక్తిని ప్రజలు దూరంగా పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మద్యం కుంభకోణం కేసులో సీజ్ చేసిన నగదును బ్యాంకులో డిపాజిట్ చేయండి - సిట్‌కు విజయవాడ ఎసిబి కోర్టు ఆదేశం

**విజయవాడ, జులై 31,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు.

## 'లులు'కు భూ కేటాయింపుపై హైకోర్టు విచారణ సవరణ పిటిషన్ వేసేందుకు వెసులుబాటు

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** లులు సంస్థకు విశాఖపట్నం,విజయవాడలలో భూ కేటాయింపునకు సంబంధించి ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జీఓను సవాలు చేస్తూ సవరణ పిటీషన్ దాఖలు చేసేందుకు పిటీషనర్‌కు హైకోర్టు వెసులుబాటు ఇచ్చింది. న్యాయవాది పాక సతయనారాయణ గురువారం తెలిపారు విశాఖ షాపింగ్ మాల్ ఏర్పాటుకు లులు గ్రూప్ ఇంటర్నేషనల్ సంస్థకు ప్రభుత్వం నామమాత్రపు ధరతో 13.83 ఎకరాలను కేటాయించబోతోందంటూ న్యాయవాది పాక సత్యన్నారాయణనే పిల్ వేసారు. విచారణను వారం రోజులకు వాయిదా వేసింది. సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. విశ న్యాయవాది అశోక్‌రాం వాదనలు వినిపిస్తూ...'లులు' గ్రూప్‌నకు విశాఖలో ఓసారి భూములు కేటాయించి, రద్దు చేశారు. ఆ సంస్థ చైర్మన్ లేఖ రాశారనే కారణంతో బిడ్‌లను ఆహ్వానించకుండానే ప్రభుత్వం మళ్ళీ భూములు కేటాయించబోతోంది. తాజాగా విజయవాడ లోనూ భూ కేటాయింపునకు అంగీకరిస్తూ జీఓ ఇచ్చింది. ' ఆ జివోను సవాలు చేస్తూ సవరణ పిటీషన్ వేసేందుకు అనుమతి ఇవ్వాలి' అని కోరగా ధర్మాసనం అంగీకరించింది.

## తిరుపతి జూపార్కు అటవీప్రాంతంలో వ్యక్తి ఆత్మహత్య

**తిరుపతి,జూలై 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి అలిపిరి-చెర్లోపల్లి బైపాస్‌మార్గంలోని ఎస్వీజూపార్కుఅటవీప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి(55) ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం మధ్యాహ్నం ఈ విషయాన్ని కొందరు గమనించి తిరుపతి నగర వెస్టుపోలీసులకు సమాచారం అందించారు. వెస్టు పోలీసులు అటవీప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని క్రిందకు దించారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఎవరైనా స్థానికుడై ఉండవచ్చని, కుటుంబకలహాలు కారణంగా ఈ ఆత్యహత్యకు పాల్పడిఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని తిరుపతి ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు, తిరుపతి వెస్ట్ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుని ఒంటిపై బ్లూరంగు చొక్కా, నలుపురంగు ఫ్యాంటు ఉంది. అలాగే తిరుపతి వెస్ట్ రైల్వేస్టేషన్ సమీపంలోని రైలుపట్టాలపై గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. రైలునుండి క్రిందపడ్డాడా లేక ఆత్మహత్య చేసుకున్నాడా తెలియడం లేదు. మృతుని కుడిచేతిపై కృష్ణమూర్తి పచ్చబొట్టు, రాగికంకణం ధరించి ఉన్నాడు. రిబ్స్ వద్ద పిజికె పచబొట్టు ఉంది.

## ప్రత్తిపాడు మండలంలో పెన్షన్ సొమ్ము గోల్‌మాల్..

### రూ.14 లక్షలు దుర్వినియోగం

**ప్రతిపాడు, జూలై 31( ప్రభాతవార్త ):** ప్రత్తిపాడు మండల ప్రజాపరిషత్ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ నిమిత్తం విడుదలైన నిధులు పంపిణీ చేయగా మిగిలిన సొమ్మును ప్రభుత్వ ఖజానాకు తిరిగి జమ చేయకుండా వ్యక్తిగత అవసరాలకు వినియోగించిన అవినీతి ఘటన వెలుగులోకి రావడం తీవ్ర దుమారం రేపుతోంది. దీనికి సంబంధించి చిన్న శంకర్లపూడి, ఒమ్మంగి, గోకవరం, చింతలూరు, గజ్జనపూడి గ్రామాల్లో సుమారు రూ.14 లక్షల పెన్షన్ సొమ్ము ప్రభుత్వ ఖాతాలోకి జమ చేయకుండా మాయమయ్యిందని తాజా విచారణల్లో తేలింది. గామాల వారీగా దుర్వినియోగ వివరాలు ఇలా ఉన్నాయి.

చిన్న శంకర్లపూడిలో రూ 7,46,250లు, ఒమ్మంగిలో రూ 3,75,000లు,గోకవరంలో రూ 2,03,250లు, చింతలూరులో రూ 1,90,250లు,గజ్జనపూడిలో రూ 45,000 లు గ్రామాల్లో నిధులు దుర్వినియోగం అయినట్లు ఎంపీడీవో ఇచ్చిన షోకాజు నోటీసులో పేర్కొన్నారు. ఈ నోటీసు అందిన 24 గంటల్లో ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని ఆదేశించారు. లేనియెడల క్రమశిక్షణ చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎండిఓ షోకాజ్ నోటీసులో హెచ్చరించారు.

# తిరుమల సమాచారం

## ఆగస్ట్ 5నుండి పవిత్రోత్సవాలు - 4న అంకురార్పణ



**తిరుమల,జూలై 31ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు, సేవలు జరిగే తిరుమల శ్రీవేంకటేశ్వం స్వామి ఆలయంలో ఆగస్ట్ 5వతేదీ నుండి 7వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో ఈ పవిత్రోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో టిటిడి ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా చేపడతారు. ఆలయంలో పలురకాలుగా భక్తులవల్ల గానీ,ఆలయ అధికారులు, అర్చకుల వల్ల తెలిసీతెలియక చేసిన తప్పిదాలు, పొరబాట్లు వల్ల దోష నివృత్తికి ఈ పవిత్రోత్సవాలు జరిపించడం ఆనవాయితీ. ఆగస్ట్ 5వతేదీ నుండి మూడురోజులు జరిగే ఈ ఉత్సవాలకు 4వతేదీ సోమవారం రాత్రి అంకురార్పణ కార్యక్రమం చేపడతారు. 5వతేదీ మంగళవారం ఉదయం నుండి 7వతేదీ గురువారం పవిత్రాలు సమర్పణతో ముగుస్తాయి. ప్రతిరోజూ ఉదయం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవర్లకు విశేష స్నపనతిరుమంజన అభిషేకాలు జరిపిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో కొన్ని ఆర్జితసేవలు రద్దయ్యాయి. పవిత్రోత్సవాలకు గృహస్థ భక్తులను అనుమతినిస్తారు.

## ముగిసిన సద్గమయ శిక్షణ తరగతులు



**తిరుమల,జూలై 31ప్రభాతవార్తప్రతినిధి:** యువత మేలుకో మీ శక్తిని తెలుసుకో అనే నినాదంతో ఐదురోజులపాటు తిరుపతిలోని టిటిడి విద్యా సంస్థలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులకు సద్గమయ శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. జీవన వికాసం,నిజమైన వ్యక్తిత్వం, మానసిక శక్తులు ,స్వామివివేకానంద,దృఢ సంకల్పం,కనిపించే దేవతలు,అవరోధాలే అవకాశాలు, వ్యక్తిత్వ వికాస కథలు, శ్రీరామకృష్ణ పరమహంస,నీతికథ రత్నములు, బుద్ధివికాసం ,సక్సెస్ఆఫ్ స్టూడెంట్స్ పుస్తకప్రసాదాలను విద్యార్థులకు అందించారు. 700మంది విద్యార్థులకు 7పాఠశాలలకు చెందిన వారికి ఈ శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు భక్తిభావం అలవరచుకోవాలని, సనాతన హిందు ధర్మపరిరక్షణపై అధ్యాపకులు బోధించారు.

## అక్రమ కేసులకు అధైర్యపడవద్దు అండగా ఉంటాం

### -'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ ప్రారంభంలో భూమన




**తిరుపతిరూరల్, జూలై 31 ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్రమ కేసులకు భయపడవద్దు...అధైర్య పడవద్దు ఎల్లవేళల పార్టీ మీకు అండగా ఉంటుందని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. గురువారం తుమ్మలగుంటలో 'బాబు షూరిటీ...మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని భూమన కరుణాకర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రజలకు సంక్షేమం అందిందని...ప్రస్తుత కూటమి పాలనలో సంక్షోభం తప్ప సంక్షేమం కంటికి కనబడలేదని ఆవేదన వ్యక్తం చేసారు. చంద్రబాబు ప్రజలను మోసం చేయడం తప్ప...ఇచ్చిన హామీలను ఏనాడు అమలు చేయలేదన్నారు. గడిచిన ఏడాది కూటమిపాలనలో ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని ఏద్దేవ చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని నమ్మబలికి ప్రజలను నట్టేట ముంచేసారన్నారు. ఉచిత గ్యాస్ ఇస్తామని తుస్సుమనిపించారు. ఇదిగో తల్లికి వందనం అన్నారు...ఎవ్వరికి అందకుండా చేసారు. ఆడబిడ్డ నిధి అన్నారు...ఆ పథకాన్ని ఆమడ దూరాన నిలిపేసారు. నిరుద్యోగులకు బృతి అన్నాడు...నిరుద్యోగుల నెత్తిన శఠగోపం పెట్టాడు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారుడు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఎన్నికలలో ఇచ్చిన 143 హామీలను చంద్రబాబు విస్మరించాడన్నారు.

## నైపుణ్యం కలిగిన యువత కొరత ప్రపంచదేశాలను వేధిస్తున్నది

### - నైపుణ్య ఉద్యోగుల నియామక విభాగాధిపతి డా. బాల సుబ్రమణియన్ రమణి

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** నైపుణ్యం కలిగిన యువత కొరత ప్రపంచదేశాలను వేధిస్తుందని, జర్మన్ దేశంలో నైపుణ్యం కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని జర్మనీలోని లోయర్ సాక్సోనీ రాష్ట్రం, ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖలో నైపుణ్య ఉద్యోగుల నియామక విభాగాధిపతి డా. బాల సుబ్రమణియన్ రమణి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు లోయర్ సాక్సోనీ రాష్ట్రం మధ్య నైపుణ్యాభివృద్ధి, జర్మన్ భాష శిక్షణ , ఇతర రంగాల్లో ద్వైపాక్షిక సహకార అవకాశాలపై డా. బాల సుబ్రమణియన్ రమణి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బాల సుబ్రమణియన్ రమణి మాట్లాడుతూ జర్మనీలో ప్రస్తుతం 7 లక్షల పైగా ఉద్యోగ ఖాళీలు ఉండగా, 2035 నాటికి మరో 70 లక్షల నిపుణుల అవసరం ఉంటుందని అంచనావేశామన్నారు. రవాణా, నిర్మాణం, ఆరోగ్య సంరక్షణ, ఇంజినీరింగ్, ఐటీ వంటి కీలక రంగాల్లో నైపుణ్య నిపుణుల కొరత ఉండనుందని వివరించారు. ఈ సమస్యకు పరిష్కారంగా జర్మనీ భారతదేశాన్ని వ్యూహాత్మక భాగస్వామిగా గుర్తించిందని, 2024లో ప్రారంభించిన ఇండియా స్కిల్డ్ లేబర్ స్ట్రాటజీ మరియు వలస గమనం భాగస్వామ్య ఒప్పందం ఈ సహకారానికి బలం చేకూర్చాయన్నారు. ఏపీ యువత నైపుణ్య విద్యతో పాటు జర్మన్ లాంగ్వేజీ పై పట్టు సాధించాలని కోరారు. స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ , హయ్యర్ ఎడ్యుకేషన్, మరియు స్కూల్ ఎడ్యుకేషన్ విభాగాల కార్యదర్శి కోన శశిధం తెలిపారు.

## వివాదాలకు ఆస్కారం లేకుండా మార్గదర్శులను గుర్తించండి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**జులై 31, ప్రభాతవార్త ప్రతినిధి :** స్వర్ణాంధ్ర పి4 కార్యక్రమం అమల్లో భాగంగా మార్గదర్శులను గుర్తించే విషయంలో ఎటు వంటి వివాదాలకు, విమర్శలకు తావు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశించిన విధంగా స్వచ్ఛంధంగా ముందుకు వచ్చే మార్గదర్శులకే బంగారు కుటుంబాలను దతత్త నివ్వాలని, అప్పుడే బంగారు కుటుంబాల అభివృద్ధి సాధ్యమవుతుందని తద్వారా ప్రభుత్వం యొక్క ఆకాంక్ష కూడా నెరవేరుతుందన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి స్వర్ణాంధ్ర శ4 ఫౌండేషన్, నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ, గ్రీన్ హైడ్రోజన్ హబ్ మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు కుటుంబాలను దత్తత చేసుకునే విషయంలో ఎవరినీ వత్తిడి చేయవద్దని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చే మార్గదర్శులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వాలన్నారు. సమాజంలో మంచి స్థానాల్లో ఉన్న వారు మార్గదర్శులుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చే విధంగా మోటివేట్ చేయాలని తద్వారా మార్గదర్శులకు పెద్ద ఎత్తున గుర్తించాలన్నారు. ఆగస్టు 16న ఈ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో ప్రారంభించే ఆలోచనలో ప్రభుత్వం ఉందున, ఆగస్టు 15 కల్లా నిర్ణీత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్లకు ఆయన సూచించారు. సమాజంలో జ్ఞాన పరంగా, ఆర్థిక పరంగా మరియు వృత్తి నైపుణ్య పరంగా ఉన్న వ్యత్యాలను రూపుమాపడానికే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని, ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించి విజయవంతంగా అమలు పర్చాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమం అమలుకు సంబందించి కమ్యునికేట్ చేస్తున్న ఎస్.ఓ.పి.లను సక్రమంగా అనుసరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

రాష్టాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి దోహదపడే విధంగా రాష్ట్రంలో నున్న జల వనరులను అన్నింటిని పరిరక్షింకునేందుకై అవసరమైన మరామత్తులు, పునరుద్దరణ పనులను నిర్వహించేందుకు ప్రతిపాదనలను సత్వరమే ప్రభుత్వానికి నివేదించాలని జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం పథకం క్రింద కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం వాటా నిధులతో రాష్ట్రంలోని జలవరులను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని, ఈ కార్యక్రమం విజయవంతం చేసే అంశంపై కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు.

## గూగుల్‌కు విశాఖలో 50 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు రంగం సిద్ధం

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 31, ప్రభాత వార్త :** విశాఖలో గూగుల్ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టబోతోందన్న ప్రచారం చాలా రోజులుగా జరుగుతోంది. గతంలో ఎంవోయూ కూడా చేసుకున్నారు. అయితే ఏ విభాగంలో పెట్టుబడులు పెడతారన్నదానిపై ఇప్పుడిప్పుడే క్లారిటీ వస్తోంది. అమెరికా తర్వాత అతి పెద్ద డేటా సెంటర్ ను విశాఖలోనే ఏర్పాటు చేయాలని గూగుల్ నిర్ణయించుకున్నట్లుగా అంతర్జాతీయ మీడియా సంస్థ రాయిటర్స్ ప్రకటించింది. గూగుల్ విశాఖపట్నంలో 1 గిగావాట్ డేటా సెంటర్‌ను నిర్మించడానికి 6 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుందని రాయిటర్స్ రిపోర్ట్ చేసింది. అంటే మన రూపాయల్లో 50 వేల కోట్లు. ఈ పెట్టుబడిలో 2 బిలియన్లు రెన్యూవబుల్ ఎనర్జీ కెపాసిటీ కోసం కేటాయిస్తారు. ఇది డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ అందిస్తుంది. ఈ డేటా సెంటర్ ఆసియాలో అతిపెద్దదిగా ఉంటుందని, సింగపూర్, మలేషియా, థాయిలాండ్‌లలో గూగుల్ డేటా సెంటర్ విస్తరణలో భాగంగా ఉంటుందని రాయిటర్స్ చెబుతోంది. ఈ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌ను ఒక టెక్ హబ్‌గా మార్చడంలో భాగంగా, విశాఖపట్నంలో మూడు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడానికి కూడా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు.



# జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 31, ప్రభాతవార్త

తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. జగన్ తో నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాలు, పలు అంశాలు పై చర్చించారు. అదీప్‌తో పాటు కార్యదర్శి పైలా శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షుడు శరగడం చిన్న అప్పలనాయుడు, సీనియర్ నాయకులు గండి రవికుమార్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన హోంమంత్రి అనిత



సింగపూర్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని రాష్ట్ర రాజధానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు.

నక్కపల్లి, ప్రభాతవార్త

# పరిశ్రమల నిర్వహణకు, కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు పూర్తి సహకారం



8లో

డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ -పేదరిక నిర్మూలనలో భాగంగా పారిశ్రామకవేత్తలంతా పీ-4లో చేరాలని విజ్ఞప్తి

# గూగుల్‌కు అమెరికా తర్వాత విశాఖనే !



విశాఖలో 50 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు రంగం సిద్ధం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 31, ప్రభాతవార్త

విశాఖలో గూగుల్ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టబోతోందన్న ప్రచారం చాలా రోజులుగా జరుగుతోంది. గతంలో ఎంవోయూ కూడా చేసుకున్నారు. అయితే ఏ విభాగంలో పెట్టుబడులు పెడతారన్నదానిపై ఇప్పుడిప్పుడే క్లారిటీ వస్తోంది. అమెరికా తర్వాత అతి పెద్ద డేటా సెంటర్‌ను విశాఖలోనే ఏర్పాటు 8వ పేజీలో

# 27 వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 31, ప్రభాతవార్త

జీవీఎంసీ 27 వార్డులో గురువారం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి పర్యటించారు. నెహ్రూ బజార్ నుంచి డైమండ్ పార్క్ వరకు విస్తృతంగా పర్యటించారు. నెహ్రూ బజార్ ను అత్యాధునిక సదుపాయాలతో మోడల్ బజారుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. డైమండ్ పార్క్‌లో మెరుగైన సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామన్నారు. ఉదయం 7 గంటల నుంచి 8:30 గంటల వరకు వార్డులో తిరిగి ప్రజలు నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నెహ్రూ బజార్ ఆధునీకరణ, నూతన నిర్మాణంపై స్థానిక వ్యాపారస్తులు, వినియోగదారులతో మాట్లాడి, వారి సూచనలు సలహాలు అడిగి తెలుసు కున్నారు. డైమండ్ పార్క్‌లో సుచి శుభ్రతపై స్థానిక వాకర్స్‌తో



# ఏడాదిలో 80 శాతం హామీలు నెరవేర్చాం



## భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 31, ప్రభాతవార్త

ఏడాదిలోనే 80 శాతం హామీలు నెరవేర్చడమనేది ఒక చరిత్రగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు. సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారంలో భాగంగా గురువారం భీమిలి మండలం టి.నగరపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఆయన ప్రజలను కలుసుకున్నారు. నియోజకవర్గానికి కొత్తగా 768 వితంతువు పెన్షన్లు మంజూరయ్యాయని.. ఇదేవిధంగా అర్హత గల ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని చెప్పారు. 2014-19లో మంత్రిగా, ఎమ్మెల్యేగా రూ.4,700 కోట్లతో భీమిలిని అభివృద్ధి చేశానని.. ఈసారి కూడా 8వ పేజీలో

# నర్సీపట్నం మున్సిపాలిటీకి రూ.5 కోట్ల మంజూరు

## కౌన్సిలర్ చింతకాయల పద్మావతి



8లో

# వెల్ఫేర్ అసిస్టెంట్‌ను కత్తులు, తుపాకులతో బెదిరించి రూ.15 లక్షల 62వేల పింఛను డబ్బులతో గుర్తు తెలియని దుండగుల పరార్



8లో

నిందితులను వెంటాడిన వెల్ఫేర్ అసిస్టెంట్ మత్స్యరాజు, సీతగుంట సెక్రటరీ లక్ష్మణరావులు -పాడువ బయలు గూడ అట్ట గూడ వద్ద వాహనం వదిలి పరారైన నిందితుడు -ద్విచక్ర వాహనం డిక్కీలో లభ్యమైన ఐదు లక్షల రూపాయల నగదును గుర్తించిన ముంచంగిపుట్టు పోలీసులు -ద్విచక్ర వాహనం (స్కూటీ) రెండు సెల్ ఫోన్లు ఐదు లక్షల రూపాయలు నగదు స్వాధీనం- మిగిలిన నగదుతో పరారైన నిందితులు - పింఛను సొమ్ము, నిందితుల కోసం గాలిస్తున్న అధికారులు పోలీసు యంత్రాంగం -అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలంలో ఘటన

# ఫ్రూట్స్ మార్కెట్ వద్ద అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

## భోజనం రుచి, నిర్వాహకుల తీరు, ఇతర పరిస్థితులపై ఆరా



8లో

# ఆర్థిక పునరుజ్జీవానికి బాట చూపిన ముఖ్యమంత్రి విదేశీ పర్యటన

## రాష్ట్ర ప్రతిష్ఠను తుడిచిపెట్టే కుట్రలకు తెరలేపిన వైకాపా నేతలు : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 31, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటన సత్ఫలితాలు ఇచ్చిందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ పర్యటనలో సీఎం ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశమై, రాష్ట్రంలోని మౌలిక రంగాలకు, విద్య, వైద్యం, పరిశ్రమ, నైపుణ్యాభివృద్ధి రంగాలకు పెట్టుబడులను ఆకర్షించేలా చర్చలు జరిపారని తెలిపారు. కృత్రిమ మేధస్సు నుంచి పచ్చ ఇంధనానికి నైపుణ్య వికాసం నుంచి ఆరోగ్య సంరక్షణ వరకు, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన దిశా నిర్దేశం విదేశీ పరిశ్రమల మెప్పును పొందిందని అన్నారు. ఈ అభివృద్ధి సంకేతాలను తట్టుకోలేక తాడేపల్లి తటాకంలో వర్షం కురిసిందని, రాష్ట్రానికి మేలు జరిగితే తట్టుకోలేని ఓ వర్గం మళ్లీ కుట్రల మకుటంతో రంగంలోకి దిగిందని అన్నారు. "ఇది కేవలం చంద్రబాబుపై వ్యతిరేకత కాదని ఏపీ ప్రజల ఆశయాలపై దాడి అని అన్నారు. అభివృద్ధిని అడ్డుకునే పబ్బం కోసం కొందరు పట్టుబట్టి తిప్పలు పెడుతున్నారని, గత ఐదేళ్ల వైకాపా పాలన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, 8వ పేజీలో

# మహిళలను మోసం చేసే వారికి అండగా మంత్రులు

## ఎమ్మెల్సీ, వైఎస్ఆర్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి



8లో

## గూగుల్‌కు అమెరికా తర్వాత

7వ తరువాయి ..

చేయాలని గూగుల్ నిర్ణయించుకున్నట్లుగా అంతర్జాతీయ మీడియా సంస్థ రాయిటర్స్ ప్రకటించింది. గూగుల్ విశాఖపట్నంలో 1 గిగావాట్ డేటా సెంటర్‌ను నిర్మించడానికి 6 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుందని రాయిటర్స్ రిపోర్ట్ చేసింది. అంటే మన రూపాయల్లో 50 వేల కోట్లు. ఈ పెట్టుబడిలో 2 బిలియన్ల రెన్యూవబుల్ ఎనర్జీ కెపాసిటీ కోసం కేటాయిస్తారు. ఇది డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ అందిస్తుంది. ఈ డేటా సెంటర్ ఆసియాలో అతిపెద్దదిగా ఉంటుందని, సింగపూర్, మలేషియా, థాయిలాండ్‌లలో గూగుల్ డేటా సెంటర్ విస్తరణలో భాగంగా ఉంటుందని రాయిటర్స్ చెబుతోంది. ఈ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌ను ఒక టెక్ హబ్‌గా మార్చడంలో భాగంగా, విశాఖపట్నంలో మూడు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడానికి కూడా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని నారా లోకేష్ ప్రకటించారు. విశాఖ అంతర్జాతీయ దిగ్గజ టెక్ కంపెనీలకు డెస్టినేషన్‌గా మారుతోంది. గతంలోనే ఇలాంటి ప్రయత్నాలు చేసినప్పటికీ.. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో మొత్తం తలకిందులు అయింది.

## పరిశ్రమల నిర్వహణకు,

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 31, ప్రభాతవార్త

పరిశ్రమల నిర్వహణకు, కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, వివిధ విభాగాల అధికారులతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో గురువారం జరిగిన డీఐఈపీసీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్‌పోర్ట్ అండ్ ప్రమోషన్ కమిటీ) సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై మాట్లాడారు. ముఖ్యంగా పారిశ్రామిక వాడల్లో అవస్థాపనా సౌకర్యాలు కల్పించటంపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఏపీఐఐసీ ద్వారా కేటాయించిన భూముల్లో నిర్ణీత సమయంలో సదరు నిర్వాహకులు పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐలా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు స్పందించిన కలెక్టర్ ఆటోనగర్, ఐటీ హిల్స్ ప్రాంతంలో ప్రత్యేక బస్ స్టాప్‌లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆటోనగర్ ప్రాంతంలో దుమ్ము, ధూళి రేగకుండా యజమానులు, అధికారులు సంయుక్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అప్రోచ్ రోడ్లు వేయాలని, ఇతర మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఐలా పరిధిలో సోలార్ యూనిట్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పర్మిట్ల వద్ద ఆర్వోబీకి సంబంధించిన పనులను పూర్తి చేయాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చూపాలని, తూనికలు కొలతల శాఖ అధికారులు వే బ్రిడ్జిలను తనిఖీ చేయాలని చెప్పారు. విశ్వకర్మ యోజన ద్వారా అర్హులకు ప్రయోజనం అందేలా చర్యలు తీసు కోవాలన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటులో మరింత చొరవ చూపాలని, ఆశాజనక ఫలితాలు సాధించాలని నిర్దేశించారు. ప్రయివేటు పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు పూర్తి సహకారం అందించాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఏఎంఆర్‌డీఏ ప్రచురించిన 2041 మాస్టర్ ప్రణాళికను ఒకసారి పరిశీలించి పారిశ్రామిక వేత్తలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏమైనా సలహాలు, సూచనలు అందించవచ్చని, ఆయా పరిశ్రామికవాడల్లో ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

### పీ-4లో చేరటం ద్వారా పేదరిక నిర్మూలనకు సహకరించండి..

పారిశ్రామికవేత్తలంతా ప్రభుత్వం సంకల్పించిన పీ-4లో చేరాలని, పేదరిక నిర్మూలనలో తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. దిగువ స్థాయిలో ఉన్న వారిని ఉత్తమ స్థాయికి తీసుకొచ్చేందుకు తోడ్పాటు అందించాలని, ఒక్కో ఇండస్ట్రీ కనీసం 50 కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరారు. పీ-4 అమలు, దత్తత విషయంలో ఎవరిపైనా ఎలాంటి ఒత్తిడీ ఉండదని, ఇదంతా పూర్తిగా స్వచ్ఛంద కార్యక్రమమని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, ఇతర రూపాల్లో కూడా సహాయం అందించవచ్చని పేర్కొన్నారు. చదువు, నైపుణ్య శిక్షణ, ఉద్యోగ కల్పన, ఉత్తమ భవిష్యత్తుకు విలువైన సలహాలు, సూచనల రూపంలో కూడా సహకారం అందించవచ్చని వివరించారు. ఈ క్రమంలో పలువురు పారిశ్రామికవేత్తలు వివిధ అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఐటీ హిల్స్ లో అప్రోచ్ రోడ్లు, పేమెంట్ పై సైకిల్ ట్రాక్ వేయాలని కోరారు. సేల్స్ టెక్స్ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందుల లను తొలగించాలని విన్నవించుకున్నారు. లారీల ద్వారా రోడ్లపై నిర్మాణ సామాగ్రి వేస్తున్నారని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బదులిచ్చారు. పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్పెక్టర్ సురేశ్ కుమార్, ఏపీఐఐసీ జెడ్‌ఎం సింహాచలం, పీసీబీ ఈఈ ముకుంద రావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక పునరుజ్జీవానికి బాట చూపిన ...

7వ తరువాయి ..

ఇప్పుడు మళ్లీ మేధావుల పాదాలు రాష్ట్రానికి చేరుతున్నాయన్న సమయంలో ఈ కుట్రల రూపం కలిగింది," అని పల్లా అన్నారు. గతంలో లులు సంస్థ, ఫ్రాంక్లిన్ వంటి ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులు రాష్ట్రం నుంచి వెనక్కి నడవడానికి కారణమైన రాజకీయ అస్థిరత ఇప్పుడు తిరిగి పునరావృతమవుతుందా అన్న ఆందోళన వ్యక్తమవుతోందని అన్నారు. "పెట్టుబడులకి ఆకర్షణ రాకపోవచ్చు. కానీ అడ్డుగోలు ప్రచారాల వల్ల విదేశీ కంపెనీలు వెనక్కి తగ్గితే, అది రాష్ట్రానికి మిగిలేది మళ్లీ పశ్చాత్తాపమేనని, ప్రతిష్టే పెట్టుబడి పునాది మారిన ఈ యుగంలో**% ఇలా సంక్షోభాన్ని నింపే ప్రయత్నాలు అత్యంత దురదృష్టకరం," అని అన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పారిశ్రామిక వృద్ధి, మౌలిక నిర్మాణం, యువతకు అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన వివరించారు. "వ్యతిరేక ఓ హక్కు కావచ్చని, కానీ అభివృద్ధికి అడ్డు తగలడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యని, ప్రజల నమ్మకాన్ని అడ్డం పెట్టుకొని కుట్రలు నడిపించడమంటే రాష్ట్ర భవిష్యత్తును తుడిచిపెట్టడం," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగపూర్ పర్యటన విజయవంతమవడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చిగురొత్తిన ఆశ అని, ఈ గర్వాన్ని పంచుకోవడంలో ప్రతి మనిషికి హక్కుందని అన్నారు.


**SBI భారతీయ స్టేట్ బ్యాంక్**
హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535, ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు:
ఋణగ్రహీత(లు): 1) శ్రీ. భాను చందర్ అమలకంటి, తండ్రి: ఎ సత్య రావు, డి.నెం. 71-31-603/1, క్రాంతి నగర్, సింధియా, గాంధీగ్రామ్, విశాఖపట్నం-530005, మరియొక చిరునామా: శ్రీ. భాను చందర్ అమలకంటి, తండ్రి: ఎ సత్య రావు, ఫ్లాట్ నెం. 406(O), మూడవ అంతస్తు, ఆర్కిడ్ బ్లాక్, చక్రి మెడోస్, విశాఖపట్నం-530049.

డియర్ సార్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 09.12.2024 న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 09.12.2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.33,55,985/- (అక్షరాల ముప్పై మూడు లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది. 11.02.2025న స్వాధీనం చేసుకున్నారు. ...

తేది : 31-07-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం భారతీయ స్టేట్ బ్యాంక్


## ఏడాదిలో 80 శాతం హామీలు నెరవేర్చాం

7వ తరువాయి ..

అందుకు ధీటుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించేలా అన్ని చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో జెడ్.పి.టి.సి. గాడు వెంకటప్పుడు, భీమిలి పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్. రాజు, సరగడ అప్పారావు, తమ్మిన సూరిబాబు, పొట్నూరి రాము, లక్ష్మణ్, గుడ్డాల ఎల్లయ్య, పోతిన సాయి కుమార్, దువ్వి సురేష్, పొట్నూరు రాము, చిట్టిబాబు, తమ్మిన వెంకటరమణ, కోరాడ అప్పలనరసయ్య, రామకృష్ణ, వెంకన్న, రామారావు పాల్గొన్నారు.

## మహిళలను మోసం చేసే వారికి అండగా మంత్రులు

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 31, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి పార్టీల నేతలే కీచకులుగా మారి మహిళ మానప్రాణాల ను, వారి ఆత్మగౌరవాన్ని హరిస్తున్నారని ఎమ్మెల్సీ, వైఎస్ఆర్‌సీపీ మహిళా విభా గం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైఎస్ఆర్ సీపీ నగర పార్టీ కార్యాలయంలో మీడి యాతో మాట్లాడుతూ మచిలీపట్నంలో కొల్లు రవీంద్ర అనుచరుడి కుమారుడు ఒక యువతిని మోసం చేస్తే, సదరు యువతికి న్యాయం చేయకుండా ఆమె జీవితానికి వెలకట్టేందుకు మంత్రి సెటిల్ మెంట్ చేయడం దారుణమని మండిపడ్డారు. చివరికి తన కుమార్తెకు న్యాయం జరగడం లేదంటూ బాధిత యువతి తల్లి ఆత్మహత్యయత్నం చేసినా కూడా కూటమి నేతల మనస్సు కరగడం లేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. మచిలీపట్నంలో టీడీపీ నాయకులు, మంత్రి కొల్లు రవీంద్ర అనుచరుడు సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి విలువలతో కూడిన విద్య నేర్పిస్తాను అంటూ హరేకృష్ణ పేరుతో ఒక స్కూల్ నడిపిస్తున్నారు. తన స్కూల్‌లో పనిచేస్తున్న యువతిని సుబ్రహ్మణ్యం కుమారుడు ప్రేమించానంటూ, పెళ్లి చేసుకుంటానని తీసుకుని వెళ్ళి, నాలుగు రోజుల పాటు బయట తిప్పి, తరువాత తిరిగి ఇంటికి తెచ్చి వదిలేశాడు. తనకు న్యాయం చేయాలని బాధిత యువతి కోరితే దానిపై పంచాయతీ చేయాలని మంత్రి కొల్లు రవీంద్రను ఆశ్రయించాడు. చట్ట ప్రకారం వ్యవహరించాల్సిన మంత్రి కొల్లు రవీంద్ర బాధిత మహిళ జీవితానికి వెలకట్టే ప్రయత్నం చేశాడు. ఇదేనా మహిళల పట్ల సీఎం, డిప్యూటీ సీఎం, హోంమంత్రి, మంత్రి కొల్లు రవీంద్రకు ఉన్న గౌరవం. తన కుమార్తెకు అన్యాయం చేస్తున్నారంటూ సదరు యువతి తల్లి పోలీస్ స్టేషన్ ఎదుటే పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించడం వల్ల ఆమె ప్రాణాలతో ఉన్నారు. ఈ ప్రభుత్వంలో తమకు న్యాయం జరగదని భావించి ప్రాణం తీసుకునే పరిస్థితి కల్పించారు. కొల్లు రవీంద్ర ఒక మంత్రిగా ఉండి బాధితుల పట్ల ఇంత దుర్మార్గంగా వ్యవహరించడం దారుణం. సదరు యువతకి న్యాయం చేయాల్సిన అవసరం లేదా..? మహిళలకు అన్యాయం జరిగితే బాదితులకు అండగా నిలబడాల్సిన స్థానంలో ఉండి, దోషులకు కొమ్ముకాయడం కూటమి ప్రభుత్వంలోనే కనిపిస్తోంది. ఈ వ్యవహారంలో బాధిత యువతికి న్యాయం చేయకపోతే వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవు. హోంమంత్రి అనిత ఒక మహిళ అయి ఉండి, మహిళలపై జరిగే అరాచకాలను పట్టించుకోవడం లేదు. కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని మహిళలు ప్రశాంతంగా నిద్రపోవచ్చని గొప్పగా ప్రకటించారు. నేడు నిత్యం రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాష్టికాలను చూస్తే ఏ మహిళ ప్రశాంతంగా నిద్రపోతోందో చెప్పాలి. తెలుగుదేశంకు చెందిన నాయకులు, కార్యకర్తలే కీచకులుగా మారి మహిళలను వేధిస్తున్నంటే హోంమంత్రిగా ఉండి కూడా అనిత స్పందించడం లేదు. మాజీ సీఎం వైయస్ జగన్‌ను దూషించడానికే ఆమె పరిమితమయ్యారు. ప్రతిచోటా పోలీసుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తోంది. మహిళల మానప్రాణాలను కాపాడేందుకు ఎటువంటి చర్యలు లేవు. డీజీపీ నుంచి కానిస్టేబుల్ వరకు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికే పరిమితమయ్యారు. దీనివల్ల తప్పుడు పనులు చేసే వారిలో ఎటువంటి భయం కనిపించడం లేదు. అందువల్లే ఈ రాష్ట్రంలో రోజుకు డెబ్బై నుంచి ఎనభై సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఎవరైనా మహిళలపై చేయి వేస్తే, అదే వారికి చివరి రోజు అంటూ సీఎం చంద్రబాబు, మహిళల జోలికి వస్తే తాట తీస్తాను అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గతంలో హెచ్చరించారు. అయితే వారి మాటలు ఎక్కడైనా కార్యరూపంలోకి వచ్చాయా అంటే ఒక్కటీ కనిపించడం లేదు. రాప్తాడు నియోజకవర్గంలో పద్నాలుగేళ్ళ దళిత బాలికపై పద్నాలుగు మంది టీడీపీ కార్యకర్తలు ఆరు నెలలుగా లైంగిక వేధింపులకు గురి చేస్తున్నా పోలీసులు కనీసం వారిపై కేసు కూడా నమోదు చేయలేదని, చివరికి వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో దీనిపై ఆందోళలు చేయడంతో వారిని అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. రెండు నెలల కిందట రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్థినిపై టీడీపీకి చెదిన నాయకుడి బంధువు దీపక్ అనే వ్యక్తి చేసిన వేధింపులకు తాళలేక సదరు విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని, ఈ కుటుంబానికి నేటికీ ప్రభుత్వం న్యాయం చేయలేదని అన్నారు. అలాగే తిరువూరులో టీడీపీ నాయకుడు రమేష్ అనే వ్యక్తి ఒక గిరిజన మహిళను లోబరుచుకునేందుకు ప్రయత్నించిన ఆడియో కూడా వెలుగుచూసినా, అతడిపై ఎటువంటి చర్య లేదన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలో ఒక దళిత యువతిని టీడీపీ రౌడీషీటర్ నవీన్ దారుణంగా కొట్టడంతో బ్రెయిన్ డెడ్ అయి చనిపోయిందని, సీఎం నివాసం ఉంటున్న జిల్లాలో జరిగిన ఈ దుర్ఘటన చంద్రబాబు కనీసం స్పందించలేదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, కార్పొరేటర్ శశికళ , రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మళ్ళ దేవి విశాలాక్షి, కార్యదర్శి కొర్ల శిరీష, సంయుక్త కార్యదర్శి బుర్ర విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి వర్మ, పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు బయ్యవరపు రాధ, వరలక్ష్మి, మజ్జి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 27 వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

7వ తరువాయి ..

మాట్లాడారు. నెహ్రూ బజార్‌లో స్థానిక వ్యాపారస్తులు, స్థానిక ప్రజలతో మాట్లాడి శానిటేషన్, మంచినీటి సౌకర్యం, వీధి దీపాలు, రోడ్లు డ్రైనేజీ వంటి అంశాలపై ఆరా తీశారు. అతి త్వరలో నెహ్రూ బజార్ మోడల్ బజార్‌గా తీర్చిదిద్దామని, పార్కింగ్, షాపింగ్ కాంప్లెక్స్‌తో పాటు ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా మోడల్ బజారుగా నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ వీరారావు (బుజ్జి), మాజీ కార్పొరేటర్ రాజు, బీజేపీ నేత ప్రకాష్ రెడ్డి, స్థానిక జనసేన, టిడిపి, బిజెపి వార్డు అధ్యక్షులు సురేష్ బాబు (చంటి), సత్యనారాయణ రెడ్డి, మహేష్ తో పాటు జీవీఎంసీ వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది, సీనియర్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నర్సీపట్నం మున్సిపాలిటీకి రూ.5 కోట్ల మంజూరు

నర్సీపట్నం, జూలై 31, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీకి ఐదు కోట్ల రూపాయలు స్పీకర్ అయ్యన్న పాత్రుడు మంజూరు చేయించారని మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి తెలిపారు. నర్సీపట్నం మున్సిపాలిటీ సాధారణ సమావేశం గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో కౌన్సిలర్ చింతకాయల పద్మావతి మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 సంవత్సరానికి నర్సీపట్నం మున్సిపాలిటీ ఓడిఎఫ్ ప్లస్ కేటగిరీలో రాష్ట్రంలో 30వ స్థానం, జాతీయ స్థాయిలో 553వ స్థానాన్ని సాధించడం గర్వకారణమని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ జంప సురేంద్రకి కౌన్సిలర్ల తరఫున ధన్యవాదాలు తెలిపారు. పారిశుద్ధ్యరంగంలో సిబ్బంది నిరంతర శ్రమ వల్లే ఈ ఫలితాన్ని సాధించగలిగామని అన్నారు. నర్సీపట్నాన్ని ఇంకా పరిశుభ్రంగా చేయడంలో తమ సహకారం ఎప్పుడూ ఉంటుందంటూ ఆమె తెలిపారు. రేపు జరగబోయే స్వచ్ఛ సర్వేలో టాప్ 10లో స్థానం సాధించాలనే ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఐదు కోట్ల రూపాయల పనులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు శాంక్షన్ ఆర్డర్ తీసుకువచ్చారని పేర్కొన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకి, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌కి ధన్యవాదాలు తెలిపారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ అనకాపల్లి వారి నిధులతో సుమారు కోటి రూపాయల అభివృద్ధి పనులకు మంజూరు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు మాట్లాడుతూ, బ్రిటిష్ సమాధుల వద్ద 2010లోనే అధికారులు 19 సెంట్లను సమాధుల కోసం కేటాయించారని, పూర్తి అవగాహన లేకుండా వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు అనవసర ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం అక్కడ వ్యాపారస్తులు ఒక్క సెంటు అదనంగా వదిలిపెట్టి మిగిలిన స్థలంలోనే నిర్మాణం చేపట్టారని తెలిపారు. గతంలో రోడ్డు వెడల్పు పేరుతో అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం అన్యాయంగా షాపులు తొలగించిందని, ఎన్టీఆర్ స్టేడియం వద్ద మున్సిపల్ షాపులు కూడా అలాగే తొలగించారని గుర్తు చేశారు. ఈరోజు అదే నేతలు వ్యాపారులకు షాపులు కట్టకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. అంతేగాక, టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండా పై అంతస్తులు నిర్మించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు సమావేశంలో డిమాండ్ చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే అనేక భవనాలు టౌన్ ప్లానింగ్ నిబంధనలను ఉల్లంఘిస్తూ దొంగ ప్లాన్లతో నిర్మించబడ్డాయని ఆరోపించారు.


## వెల్ఫేర్ అసిస్టెంట్‌ను కత్తులు, తుపాకులతో..

ముంచంగిపుట్టు, జూలై 31, ప్రభాతవార్త

వెల్ఫేర్ అసిస్టెంట్ ను కత్తులు తుపాకులు చూపించి చంపుతామని బెదిరించి సుమారు 15 లక్షల 62 వేల రూపాయల ప్రభుత్వ పింఛను సొమ్ముతో గుర్తుతెలియని దుండగులు పరారైన ఘటన గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెదబయలు మండలం ఎం.బొండాపల్లి సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మత్స్యరాజు శుక్రవారం ఒకటో తారీఖున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న పింఛను పంపిణీ కార్యక్రమానికి సంబంధించి పింఛను లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు 17లక్షల 9వేల రూపాయల నగదును గురువారం పెదబయలు స్టేట్ బ్యాంకు నుండి డ్రా చేసి బొండాపల్లి డిజిటల్ అసిస్టెంట్ కు 1 లక్ష 47 వేల రూపాయలను ఇచ్చి మిగిలిన సొమ్మును తీసుకువస్తుండగా కిలగాడ పంచాయతీ రాయిపల్లి గ్రామ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు కొంతమంది సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మత్స్య రాజును అడ్డగించి కత్తులు, తుపాకులు చూపించి చంపుతామని బెదిరించి అతని వద్ద ఉన్న సుమారు 15 లక్షల 62వేల రూపాయల నగదును బలవంతంగా లాక్కొని నిందితులు అక్కడి నుండి పరారయ్యారు. అయితే నిందితులు పెదబయలు మత్స్య గడ్డకు పై ఉన్న వంతెన పైనుండి పాడువవైపు వెళ్ళినట్లు తెలుసుకున్న వెల్ఫేర్ అసిస్టెంట్ మత్స్యరాజు సీత గుంట సెక్రటరీ లక్ష్మణరావులు నిందితులను వెంబడిస్తూ వెళ్ళగా వారిని గమనించిన నిందితులు వాహనాన్ని బయలు గూడా హట్టగూడ దగ్గరలో ఉన్న పొలంలో వాహనాన్ని వదిలి నిందితులు అక్కడి నుండి పరారయ్యారు. ఈ విషయం తెలుసుకున్న పెదబయలు పోలీసులు,మరియు అధికారులు పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపడుతున్న క్రమంలో ఒడిస్సా లోని పాడువ బయలు గూడ వద్ద పొలాల్లో ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్ లను వదిలి అక్కడ నుంచి నిందితులు పరారైనట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు వదిలి వెళ్ళిన ద్విచక్ర వాహనాన్ని మరియు ఫోన్లను స్వాధీనం చేసుకున్న పెదబయలు పోలీసులు ద్విచక్ర వాహనాన్ని మరియు నిందితులు వదిలిపెట్టిన రెండు సెల్ఫోన్లను ముంచంగి పుట్టు పోలీసులకు అప్పగించగా నిందితులు వదిలి వెళ్ళిన ద్విచక్ర వాహనం స్కూటీని పరిశీలించగా స్కూటీ డిక్కీలు 5 లక్షల రూపాయల నగదును ముంచంగిపుట్టు పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నామని ముంచింగి పుట్టు ఎస్సై జె రామకృష్ణ తెలిపారు.

## ఎలమంచిలికి కొత్త పూజారి : ధర్మశ్రీ రాకతో కూటమిలో జోష్

### దిక్కులు చూస్తున్న వైసీపీ శ్రేణులు



అనకాపల్లి, జూలై 31, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గ రాజకీయాల్లోకి ఒక కొత్త పూజారి రంగప్రవేశం చేశారు. ఈయన జిల్లా రాజకీయాల్లో పాత వ్యక్తి అయినప్పటికీ ఎలమంచిలి నియోజకవర్గానికి మాత్రం కొత్త. మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ని ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త గా పార్టీ అధినేత జగన్ పంపడం వెనుక కారణాలు ఎవరికీ అంతు చిక్కడం లేదు. ఈయన నియోజకవర్గ సమన్వయకర్త గా ఎవరిని సమన్వయం చేస్తారు ? . నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కన్నబాబు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ మధ్య ఈయన సమన్వయకర్తగా వ్యవహరిస్తారా ? వ్యవహరించగలరా ? నియోజకవర్గంలో వారిద్దరే అన్ని విధాలా బలమైన నాయకులు. ధర్మశ్రీకి నియోజకవర్గ సమస్యలపై అవగాహన లేదు. అవగాహన సంపాదించుకున్నా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు బలంగా నిర్వహించగలరా ? వైసీపీ నాయకులు బొడ్డేడ ప్రసాద్ కాని మాజీ ఎమ్మెల్యే కన్నబాబు కానీ సొంత నిధులతో కార్యక్రమాలు చేసే సత్తా ఉన్న నాయకులు. తమ సొంత నిధులతో కార్యకర్తల బాగోగులు చూస్తుంటారు. ఇరువురికీ సొంత అనుచరగణం ఉంది. వారు ఇంతవరకూ చేపట్టిన పార్టీ కార్యక్రమాల స్థాయిలో ధర్మశ్రీ కార్యక్రమాలు చేపట్టలేరని పార్టీ శ్రేణులు బాహాటంగానే చెబుతున్నారు. ఎందుకంటే ఈయన సొంత నిధులు తీయాలని చోడవరం, మాడుగుల నియోజకవర్గాలలో ఒక ప్రచారం ఉంది. మాడుగుల, చోడవరంలో కాస్త పట్టు ఉన్న ధర్మశ్రీ ఎలమంచిలి పై ఎందుకు దృష్టి సారించారు ? మాజీ ఎమ్మెల్యే కన్నబాబు, బొడ్డేడ ప్రసాద్ ను తప్ప మరో నాయకున్ని నియోజకవర్గంలో అంగీకరించే పరిస్థితి లేదు. మరి ఈ నియోజకవర్గం నుంచి టిక్కెట్ సంపాదించుకుని గెలిచి నిలిచే అవకాశాలు కష్టం అని పార్టీ శ్రేణులే చెబుతున్నారు.

### ధర్మశ్రీ రాకతో కూటమిలో జోష్..

వైసీపీ సమన్వయ కర్తగా ధర్మశ్రీ నియామకంతో కూటమి పార్టీలలో జోష్ కనిపిస్తుంది. ధర్మశ్రీ రాకతో ఇటు కన్నబాబు, అటు ప్రసాద్ వర్గీయులు కూడా ఏదో మొక్కుబడిగా కలిసి ఫొటోకు ఫోజులు ఇచ్చారు తప్ప వీరు ఎంతవరకూ సహకరిస్తారు ? పార్టీ శ్రేణులు కూడా తమ నియోజకవర్గంలో తమ నాయకులు ఎదగాలని కోరుకుంటారు గానీ అధిష్టానం బలవంతంగా తమపై ఒక నాయకున్ని తీసుకువచ్చి పనిచేయండి అంటే అందుకు అనుగుణంగా పని చేస్తారా ? నియోజకవర్గంలో ఆల్రెడీ కొందరు వైసీపీ నాయకులు కూటమి నాయకులతో దోస్తీ లో ఉన్నారు. వీరు తమ సొంత ప్రయోజనాలు చూసుకుంటారు తప్ప జగన్ మాట లేక ధర్మశ్రీ మాట ఎందుకు వింటారు ? వైసీపీ యే కాదు ఏ రాజకీయ పార్టీ శ్రేణులైనా సొంత ప్రయోజనాలే చూసుకుంటారు. ఇటువంటి పరిస్థితుల్లో ధర్మశ్రీ ఎలమంచిలి నియోజకవర్గంలో ఎలా నెగ్గుకు వస్తారన్నది ఆశక్తికరమైన అంశంగా మారింది.

## ఫ్రూట్స్ మార్కెట్ వద్ద అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 31, ప్రభాతవార్త

వన్ టౌన్ పరిధి పోర్టు జింఖానా రోడ్డులోని ఫ్రూట్స్ మార్కెట్ వద్దనున్న అన్నా క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ గురువారం సందర్శిం చారు. మధ్యాహ్నం భోజనం సమయానికి వెళ్ళిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. భోజనం చేస్తున్న యువకులు, వృద్ధులతో మాట్లాడి భోజన రుచి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ అభిప్రాయాలను వెల్లడించారు. కలెక్టర్ అన్నా క్యాంటీన్ పరిసరాలను పరిశీలించారు. చేతులు కడిగే బేసిన్లు, తాగునీటి వసతి, టికెట్ కౌంటర్ల వద్ద క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ అందుతున్న సేవలపై ప్రజలను అడిగి తెలుసు కున్నారు. రోజూ సమయపాలన పాటిస్తూ.. వేడివేడిగా ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఈ సందర్భంగా నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు.


**వార్త CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, JANGAM JAYA W/O JANGAM SURESH previously called JANGAM JAI R/O 3-95 AMBEDKAR STREET, MALLAVARAM, CHAGALLU, EAST GODAVARI, now changed my name from JANGAM JAI to JANGAM JAYA Henceforth I will be called as JANGAM JAYA for all purposes.
(Ro.No.16735)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్ లోన్ సెంటర్-2 (18241), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535, ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

(రూల్-8(1) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(2) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి తేది 18.03.2025 నాటికి మొత్తం రూ.57,46,406/- (అక్షరాల యాభై ఏడు లక్షల నలభై ఆరు వేల నాలుగు వందల ఆరు రూపాయలు మాత్రమే) + తదుపరి అన్ని ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు : 1) శ్రీ ముత్యాల మురళీ కృష్ణ, తండ్రి : ముత్యాల అప్పలరాజు, డి నెం.16-6-26, ఫ్లాట్ నెం.401, మూడవ అంతస్తు, సాయి పెరల్ బీ, అఫీషియల్ కాలనీ, కృష్ణ నగర్, రెల్లి వీధి, కలెక్టర్ ఆఫీస్ దగ్గర, మహారాణిపేట, విశాఖపట్నం. మరొక చిరునామా : ఫ్లాట్ నెం.4F-4, సాగర్ మారుతీ నివాస్, GVMC పక్కన, సాగర్ నగర్, విశాఖపట్నం-530045. 2) శ్రీమతి ముత్యాల ఇవాంజెలైన్, భర్త : మురళీ కృష్ణ, డి నెం.16-6-26, ఫ్లాట్ నెం.401, మూడవ అంతస్తు, సాయి పెరల్ బీ, అఫీషియల్ కాలనీ కృష్ణ నగర్, రెల్లి వీధి, కలెక్టర్ ఆఫీస్ దగ్గర, మహారాణిపేట, విశాఖపట్నం. మరొక చిరునామా : ఫ్లాట్ నెం.4F-4, సాగర్ మారుతీ నివాస్, GVMC పక్కన, సాగర్ నగర్, విశాఖపట్నం-530045 వారిని కోరుతూ తేది.18.03.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది 28.07.2025న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలంగా ...

... కొలతలు : తూర్పు : 99.28 అ॥లు లేదా 30.27 మీ॥లు, పడమర : 100.13 అ॥లు లేదా 30.53 మీ॥లు, దక్షిణం : 37.42 అ॥లు లేదా 11.41 మీ॥లు, ఉత్తరం : 36.21 అ॥లు లేదా 11.04 మీ॥లు. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.401 యొక్క హద్దులు: తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం : మెట్లు, కామన్ కారిడార్ మరియు లిఫ్ట్, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : ఓపెన్ స్పేస్.

తేది : 28.07.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**బ్యాంక్ ఆఫ్ బరోడా** (Bank of Baroda)
ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్
10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, వివిపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర), ఫోన్: 0891-2576003

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో ROSAR బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును ...

| | | | |
|---|---|---|---|
| 07-01-2025 | 11-04-2025 | 16-04-2025 | 07-05-2025 |

బకాయి : తేది.06.01.2025 నాటికి రూ.51,92,088.63 ...

తేది : 07-05-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, విశాఖపట్నం

## నాగబాబుని సత్కరించిన "బోడపాటి"



(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా అనకాపల్లి జిల్లా ముఖ్య నేతలతో సమావేశమైన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శాసనమండలి సభ్యులు నాగబాబును రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాయకరావుపేట నియోజకవర్గం నాయకులు మరియు రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ మాట్లాడుతూ మన సమావేశాల్లో మాట్లాడుకునే వీడియోలు వైసీపీ ఫేక్ ఐడీలతో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ మన నాయకులను చులకన చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని తిప్పికొట్టే భాధ్యత మనం తీసుకోవాలని అన్నారు, ఎలాగైతే పవన్ కళ్యాణ్ సినిమా హరిహర వీరమల్లు విషయంలో మనమంతా కలిసికట్టుగా ఎదుర్కొన్నామో అలాగే మన జనసేన పార్టీ నాయకులకు మనం అండగా నిలబడాలని ఆయన ఎదుట పిలుపునిచ్చారు.

## నేడు మున్సిపాలిటీ పట్టణంలోని మంచినీటి సరఫరాకు అంతరాయం...

ఎలమంచిలి, జూలై 31, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని పొలిమేరమ్మ గుడి సమీపంలో మంచినీటి సరఫరా కు ప్రధాన పైపులైనుకు నూతన భవనం నిర్మించే పనిలో పైప్ లైన్‌కు రంధ్రం పడడంతో మంచినీటి సరఫరాకు అంతరాయం కలిగినట్లు మున్సిపల్ ఏఈ గణపతి సుబ్బారావు తెలిపారు. ఈ ప్రధాన పైపులైను మరమ్మత్తులు నిర్వహణ బాధ్యత ఆర్డబ్ల్యూఎస్ అధికారులని కానీ ఉదయం రంధ్రం పడడంతో సాయంత్రం వరకు ఎవరు స్పందించలేదని తాము మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు ప్రదేశానికి చేరుకుని మున్సిపాలిటీ జెసిబి తో పనులు మొదలు పెట్టామని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఉదయమే స్పందిస్తే సాయంత్రానికి పైప్లైన్ మరమ్మత్తులు పూర్తయ్యేవని కానీ వారి స్పందించకపోవడంతో పట్టణంలోని నేడు మంచినీటి సరఫరా అంతరాయం ఏర్పడిందని తెలిపారు. పాత జాతీయ రహదారి ప్రక్కన గృహ నిర్మాణానికి ప్లాన్ మంజూరు చేసే ముందు ప్లానింగ్ అధికారులు కనీసం పైపులేను వెళ్తుందా లేదా అని కూడా చూడకుండా గృహ యజమానికి ప్లానింగ్ ఇవ్వడం ఏమిటి అనేది ప్రశ్నార్థకంగా మారింది. టౌన్ ప్లానింగ్ అధికారులు గానీ టౌన్ ప్లానింగ్ సెక్రటరీ గానీ ప్లాన్ ఇచ్చే ముందు గృహ యజమాని దరఖాస్తు చేసుకున్నప్పుడు స్థలాన్ని పూర్తిస్థాయి లో పరిశీలించాలి కానీ మున్సిపాలిటీలో ఎల్‌టి పి లేదే రాజ్యమేలుతున్నారు. వారు సమర్పించే ప్లాన్ ఒకలాగా నిర్మించేది మరొక లాగా ఉంటుంది. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే నూతనంగా నిర్మించే దేనికైనా ప్లాన్ అప్రూవల్ ఇవ్వవలసిందిగా పలువురు కోరుతున్నారు.

## ఘనంగా ఆది గణపతి పోస్టర్ ఆవిష్కరణ



చోడవరం, జూలై 31, ప్రభాతవార్త:

సిడివిఎం ఫౌండేషన్ వారి సద్భావ టీం, ఆదిగణపతి 108 కమిటీ ఆధ్వర్యంలో గురువారం శ్రీ స్వయంభూ విఘ్నేశ్వర ఆలయంలో 63 అడు గుల మట్టి ఆదిగణపతి విగ్రహం పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఎంపీపీ గాడి కాసులమ్మ స్వైంబు విఘ్నేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పి సాంబ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరణ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొప్పాక రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చోడవరం అభివృద్ధిని కాంక్షించి మేము ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, మతాలకు అతీతంగా అన్ని మతాలవారు విరాళాలు అందిస్తున్నారని తెలిపారు. కాబట్టి ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్రలో ఎక్కడ లేని విధంగా 63 అడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి 20 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు ఉత్తరాంధ్ర ప్రజలకు దర్శన భాగ్యం ఉచితంగా కలిగిస్తామని చెప్పారు. కాబట్టి ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా స్వాగతించి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అహర్నిశలు సేవలందించిన కిరణ్, చిరంజీవి, నల్లా తాతాజీలకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆది గణపతి కరపత్రాలను విడుదల చేసి పంపిణీ చేశారు. తదుపరి స్వయంభు ఆలయం నుంచి ఆది గణపతి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సద్భావ టీం సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## కింజరాపు కుటుంబీకులను కలిసిన 'తోట నగేష్'



(నక్కపల్లి, ప్రభాతవార్త)

జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ కింజరాపు కుటుంబీ కులను మర్యాదపూర్వకంగా శ్రీకాకుళం లోని ఒక కార్యక్రమంలో కలిశారు. మాజీ పోలీస్ అధికారి కింజరాపు ప్రభాకర్ తోపాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడులను కలిశారు.

## వైఎస్ జగన్ దృష్టికి భూ నిర్వాసితుల సమస్య.!

### అన్నదాతల సమస్యలను వివరించిన వైఎస్సార్సీపీ నేతలు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామ కృష్ణ కలిశారు. బుధ వారం తాడేపల్లిలో గల క్యాంప్ కార్యాలయంలో పార్టీ అధినేతను కలిసి విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూములు ఇచ్చిన నక్కపల్లి మండలం రైతులు నష్టపరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కోసం గత ఆరు నెలలుగా ఎలా పోరాడుతున్నారో వివరించారు. 2014లో భూములు తీసుకునే సమయంలో భూసేకరణ చట్టం-2013 ప్రకారం నష్ట పరిహారం, ప్యాకేజీ ఇస్తామని చెప్పి నాటి టీడీపీ ప్రభుత్వం ఎలా ఏమార్చిందో వివరించారు. ఇప్పుడు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం, అధికారులు ఇబ్బంది పెడుతు న్నారని తెలిపారు. ప్యాకేజీ కింద రూ.25 లక్షలు ఇవ్వాలని చందనాడ, మూలపర్ర, తమ్మయ్యపేట రైతులు డిమాండ్ చేస్తూ ఏడాది నుంచి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించు పోలేదని వివరించారు. నిర్వాసితుల్లో మేజర్లకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వడం లేదని పత్రికల్లో వచ్చిన పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ రైతుల సమస్యలను వివరిస్తున్న అమర్నాథ్, వీసం రామకృష్ణ లు రైతులు జరుగుతున్న అన్యాయాలను వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలియజేశారు. అంతేకాకుండా బల్క్ డ్రగ్ పార్క్, మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం అదనంగా మరో 3,500 ఎకరాలను సేక రించడానికి పూనుకొని, కాగిత, వేంపాడు, డి.ఎల్. పురం గ్రామాల్లో గ్రామ సభలను ఏర్పాటు చేశారని, కానీ రైతులు భూములు ఇవ్వడానికి అంగీకరిం చడం లేదన్నారు. అదనంగా భూములు సేకరించి కార్పొరేట్ పెద్దలకు కట్టబెట్టే యత్నాలు జరుగుతున్నాయని వివరించారు. బాధితులకు మద్దతుగా వైఎస్సార్సీపీ తరపున పాదయాత్రలు, ఆందోళనలు చేస్తున్నామని వివరించారు. రైతుల పక్షాన పోరాటం చేయాలని, అదనపు భూసేకరణను రైతులు వ్యతిరేకిస్తే అవసరమైతే వారి తరపున పోరాటానికి తాను కూడా హాజరవుతాయని జగన్ మోహన్ రెడ్డి చెప్పారని రామకృష్ణ స్థానిక విలేకరులకు రామకృష్ణ స్థానిక విలేకరులకు తెలిపారు.

## డిగ్రీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో(2025-26) మొదటి సంవత్సరం చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ తరగతులు నిర్వహించారు. ఉన్నత విద్యా మండలి ప్రతిపాదించిన స్కిల్ పేపర్స్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటం టెక్నాలజీలపై ప్రిన్సిపల్ డా.ఎం శివయ్య అవగాహన కల్పించారు. బీఎస్సీలో మ్యాథ్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, బీకాం కంప్యూటర్, బిఏ హిస్టరీ మేజర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, అడ్మిషన్స్ కొరకు విద్యార్థులు కళాశాలను సంప్రదించాలని తెలిపారు. ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 22వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం..



ఎలమంచిలి, జూలై 31, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని 22వ వార్డులోని సుపరిపాలనలో తొలు గడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నియో జకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ ఆదేశాల మేరకు 22వ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి వివరించామని రవికుమార్ తెలిపారు. 22వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె రత్నాజీ, యూనిట్ ఇంచార్జ్ సేనాపతి రాజా మహేష్, టౌన్ ఐటిడిపి పేయ్యల రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నుంచి తమ గ్రామాన్ని తప్పించి మా గ్రామ అభివృద్ధికి సహకరించండి... కౌన్సిలర్ రామకృష్ణ

ఎలమంచిలి, జులై 31, ప్రభాతవార్త



మునిసిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు గాను 23 వార్డులు అభివృద్ధి చెందుతున్నా యని ఒక్క కొక్కిరాపల్లి గ్రామం మాత్రం ఐదు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలే దని ఇప్పటికైనా మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి అధికారు లు స్పందించి తమ గ్రామాన్ని మున్సిపాలిటీ నుండి విభజించి పంచాయతీగా ప్రకటించే విధంగా కృషి చేయాలని రామకృష్ణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తమ గోడును వినిపించారు. ఇదా అలా ఉండగా మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి మున్సిపాలిటీ అన్ని వార్డులను అభివృద్ధి పరుస్తున్నామని మీరు కౌన్సిలర్ గా అక్కడ ఉన్నప్పుడు అక్కడ ఏ ఏ వసతులు కావాలన్నది మీరు చూసుకోవాలని అది మా దృష్టికి తీసుకువస్తే మున్సిపల్ సమావేశంలో తీర్మానం చేసి అభివృద్ధికి సహకరిస్తామని తెలియజేశారు. గతం మున్సిపల్ ఎలక్షన్ లో తాను ఒక్కడినే తెలుగుదేశం పార్టీ నుండి కౌన్సిలర్ గా ఎన్నికయ్యానని ఆ ఉద్దేశంతోటే గత ప్రభుత్వం ఏమి మంజూరు చేయలేదని కనీసం గ్రామంలో కనీసం రోడ్లు కూడా వేయలేదని మంచినీటి సదుపాయం కూడా పూర్తిస్థాయిలో లేదని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఏది ఏమైనా మున్సిపాలిటీ నుండి గ్రామాన్ని వేరుచేసి పంచాయతీగా ప్రకటించే అధికారం మాకు లేదని మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి తేల్చి చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త మిగతా కౌన్సిలర్లు అందరూ ఒక్కసారిగా కలగజేసుకుని గత ప్రభుత్వాన్ని నిందించవలసిన అవసరం లేదని అప్పుడు మీరు కౌన్సిలర్‌గా ఉన్నారు కదా మీరు ఏం చేశారని ప్రశ్నించారు. మీ సమస్య ఏమిటో దానిమీద మాట్లాడండి అంతేగాని గత ప్రభుత్వం గురించి ఏమీ చేయలేదని మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు.

## ప్రజల ఆస్తుల్ని అమ్మి పథకాలు అమలు చేస్తారా?

### అరకు ఎమ్మెల్యే మత్య లింగం



డుంబ్రిగుడరూరల్, జూలై 31ప్రభాతవార్త

ప్రజల ఆస్తులను అమ్మి పథకాలు అమలు చేస్తారా అని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ప్రశ్నించారు. మండలంలోని కించుమండ పంచాయతీ కోసంగుడ గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యూర్ పోస్టర్ ఆవిష్కరించి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంపద సృష్టించి పథకాలు ఇస్తామని ఎన్నికల్లో హామీలిచ్చి ఇప్పుడు ప్రజల ఆస్తుల్ని అమ్మి పథకాలు ఇస్తారా?మీరు సృష్టించిన సంపద ఎక్కడ అని కూటమి ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని చెప్పారు. గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు సమస్యలు పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయ, ఎంపీపీ ఈశ్వరి, మండల అధ్యక్షుడు పరశురాం, వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ జెడ్పిటిసి శ్రీరాములు, పోతంగి సర్పంచ్ వెంకట్రావు, వైస్ సర్పంచ్ జగ్గు నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గణపతి, మండల కార్యదర్శి శంకర్, మండల వైసిపి నాయకులు చిరంజీవి, విజయదశమి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రాలేఖన పోటీల్లో నాలుగు బంగారు పథకాలను సాధించిన విద్యార్థులు

రాజవొమ్మంగి, జూలై 31, ప్రభాతవార్త



జాతీయ స్థాయి చిత్ర లేఖన పోటీల్లో రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నాలుగు స్వర్ణపథకాల ను సాదించారు. రాజమండ్రిలో శ్రీ చందా సత్రంలో వి.వి భగీరధి 125 వ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా భగీరధి ఆర్ట్ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం భాగంగా వి.వి భగీరధి మనవరాలు లక్ష్మీ నిర్వహిం చిన జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలో రాజవొమ్మంగి అల్లూరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భూముల జీవన్ దుర్గేంద్ర,బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ అవార్డ్ గోల్డ్ మెడల్, నగదుని అందుకోవడం జరిగింది. ఎల్.ఇందు, ఎం.హిమశ్రీ, కె.సత్యన్నారాయణ, టీ.హారికలు బంగారు పతకాలు సాధించారు వీరికి రాజమండ్రిలో శ్రీ చందా సత్రంలో బహుమతి ప్రధానోత్సవంలో ఏ.ఎస్.పి మురళీకృష్ణ, మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం నాడు పాఠశాలలో బంగార పథకాలు పొందిన విద్యార్థులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఏ.ఆదిలక్ష్మి, పాఠశాల పి.ఎం.సి చైర్మన్ శ్రీనివాస్, డ్రాయింగ్ మాస్టర్ కొండబాబు, విద్యార్థులను అభినందించారు. జాతీయస్థాయిలో పాఠశాలకు గుర్తింపు తెచ్చినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండలంలో వివిధ పంచాయితీల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

### పంచాయతీల్లో వైఎస్సార్సిపి పంచాయతీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం : వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు



ముంచంగిపుట్టు, జూలై 31, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలంలో పలు పంచాయతీల పరిధిలో గల గ్రామాలలో గురువారం వైసిపి ముంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులంతా కలిసి బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంతో పాటు ఆయా పంచాయతీల్లో పంచాయతీ కమిటీ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం పరిధి లోగల బుంగపుట్టు, బరడ, వనుగుమ్మ, రంగబయలు, దోడి పుట్టు, కరిముఖిపుట్టు, సుజనకోట, లక్ష్మీపురం, పంచాయితీల పరిధిలో మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు గురువారం అరుకు నియోజకవర్గం శాసనసభ్యులు రేగం. మత్స్య లింగం ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షులు శ్రీపాంగి పద్మారావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పంచాయతీ కమిటీ ఎన్నిక, బాబు షూరిటీ మోశం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆయా పంచాయితీలో పంచాయితీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఇటువంటి గొడవలకు తావు లేకుండా సమన్వయం చేసుకుంటూ పంచాయతీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని పద్మారావు తెలిపారు.ఈ సందర్భంగా వైసీపీ నేతలు పార్టీ శ్రేణులు పలువురు మాట్లాడుతూ పంచాయతీ పరిధి గ్రామాలలో వైయస్ఆర్సీపీ పార్టీ బలోపేతానికి పంచాయతీ కమిటీ పనిచేయాలన సూచించారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంతో ప్రతి గడపకు వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసాలను వివరిస్తూ వారి పరిపాలన ఏవిధంగా ఉందో ప్రజలకు తెలియజేసే విధంగా ప్రతి ఒక్క పంచాయతీ కమిటి సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలని వారు కోరారు .బూటకపు హామీలు ఇచ్చి ఈరోజు వరకు హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుండడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటు అని వారు కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. బిసుపరిపాలన తో బంగారు భవిష్యత్తు అంటూ ప్రజలను చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నారని అవన్నీ నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలని వారు ఈ సందర్భంగా అన్నారు. పంచాయితీ పరిధిలో ఎన్నికైన సభ్యులు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి భరోసా ఇవ్వాలని వారు కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి నేతలు, జెవివిఎన్ మూర్తి, జయదేవ్, సన్యాసిరావు, తిరుపతి రావు , ఆయా పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పంచాయితీ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.156 కోట్ల డిప జుగా నిధులతో ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక వసతులు

### టిడబ్ల్యూ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్

అరకులోయ, జులై 31, ప్రభాతవార్త



రాష్ట్రంలోని 42 గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో డి ఏ జుగా పథకం కింద 155 కోట్ల 97 లక్షల రూపాయలతో మౌలిక వసతులు కల్పిం చేందుకు పనులు జరుగుతున్నా యని, గిరిజన సంక్షేమ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం అరకలోయ లో అరకు సబ్ డివిజన్ టి డబ్ల్యూ డిఈఈ సుబ్బారావు పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఈ శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. దీనిలో భాగంగా రాష్ట్రంలోని 42 ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం కోసం డి ఏ జుగా పథకం కింద 155 కోట్ల 97 లక్షల రూపాయలతో మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని చెప్పారు. అదేవిధంగా పీఎం జన్మన్ పథకంలో 125 బహుళ ప్రయోజన భవనాలు (ఎంపీసీ) పనులు చేపట్టడం జరిగిందన్నారు. వీటిలో 117 పనులు ఆగస్టు నెలాఖరికి పూర్తి అవుతాయని, మిగిలిన 8 పనులు అక్టోబర్ నెలాఖరికి పూర్తి చేస్తామని, సిఈ శ్రీనివాస్ తెలిపారు. అలాగే ఆర్టికల్ 275లో రాష్ట్రంలో 98 కోట్ల రూపాయలతో 55 పనులు జరుగుతున్నాయని, వీటిలో రోడ్లు, వంతెనలు, భవనాలు నిర్మాణాలు జరుగుతున్నట్లు సిఈ తెలిపారు. ఈ పనులన్నీ 6 నుండి 9 నెలల్లో పూర్తి కానున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో రహదారి సౌకర్యం 1732 గ్రామాలకు లేవని, వీటిలో 616 గ్రామాలకు రహదారుల కల్పనకు నిధులు మంజూరు అయ్యాయని పనులు కూడా సక్రమంగా జరుగుతున్నాయని తెలియజేశారు. రాబోయే నాలుగేళ్లలో వివిధ పథకాలను కూడా జ్యుడీకరిస్తూ అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సీఈ శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో అరకు సబ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వేణుగోపాల్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాడేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పాడేరు,జూలై31, ప్రభాతవార్త

ఆగస్ట్ 1వ తేదీన పాడేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సొనారి రత్నకుమారి అధ్యక్షతన జరగనుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జే.తేజ రతన్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి పాడేరు మండల పరిధిలో గల జెడ్పీటీసి, ఎంపీటీసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు విడిగా హాజరు కావాలని ఎంపీడీఓ తేజ రతన్ కోరారు. సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుందని ఎంపీడీఓ తెలియజేసారు.

## ప్రభుత్వ ఉద్యోగులు అందించే విశిష్ట సేవలతోని గుర్తింపు

### ఉద్యోగ విరమణ తప్పనిసరి.. చేసిన మంచి కార్యక్రమాల వల్లనే స్థిరమైన స్థానం..

### ఐసిడిఎస్ పిడి ఝాన్సీరామ్, ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య పడాల్


చింతపల్లి జూలై 31 ప్రభాతవార్త.



ప్రభుత్వ ఉద్యోగులు వారు ప్రజలకు విశిష్ట సేవలతోని మంచి గుర్తింపు కీర్తి లభిస్తుందని ఐసిడిఎస్ పిడి ఝాన్సీరామ్ ఎంపీపీ కోరబు అనూష దేవి జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్‌అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పదవీ విరమణ పొందిన ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ ఎం రామలక్ష్మికి ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో ఉద్యోగం పొందడం ఎంత ప్రాముఖ్యమైన విషయమో, అలాగే పదవీ విరమణ పొందడం కూడా అంతే ప్రాముఖ్యతను సంతరించుకుంటుందన్నారు. ప్రతి వ్యక్తి పదవీ విరమణ చేయవలసిన అవసరం ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. పదవీ విరమణ గావిస్తున్న రామలక్ష్మి తొలుత ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాన్ని పొంది, ఇదే ప్రాంతంలో పదవీ విరమణ పొందడం అనేది గొప్ప సంతోషదాయకమైన విషయమన్నారు . ఇటువంటి అవకాశాలు ఏ ఒక్కరికి దక్కవని అన్నారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించి ఆమె గిరిజన ప్రాంతంలో చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఝాన్సీరామ్, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, సిడిపిఓ శ్రీదేవి, సర్పంచ్ దుర్గా పుష్పలత, సూపర్వైజర్లు జయ భారతి, సౌజన్య, గౌరీ ,లక్ష్మి, తులసి, సీనియర్ అసిస్టెంట్ శర్మ అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## టెక్" ఉద్యోగిని మోసగించిన కేసులో వ్యక్తి అరెస్ట్

గోపాలపట్నం, జూలై 31, ప్రభాతవార్త



స్థానికంగా నివాసం ఉంటున్న ఒక సాఫ్ట్వేర్ ఉద్యోగిని ప్రేమ పేరుతో వంచించిన వ్యక్తి కటకటాల పాలయ్యాడు. గోపాలపట్నం పోలీసులు అందించిన వివరాల మేరకు అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, జోగంపేట గ్రామానికి చెందిన సరమండ శ్రీను ప్రేమ పేరుతో స్థానికంగా నివసిస్తూ సాఫ్ట్వేర్ ఉద్యోగినిగా పనిచేస్తున్న యువతిని ప్రేమిస్తున్నానంటూ నమ్మబలికాడు. శ్రీను మాటను నమ్మిన సదరు యువతి సన్నిహితంగా మెలుగుతూ వస్తుంది. కాలక్రమైనా శ్రీను తన అసలు రూపాన్ని బయటపెట్టాడు. వీరిద్దరి సాహిత్యంలో తీసుకున్న ఫోటోలను, వీడియోలను సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తానని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేసినట్టు తెలిసింది. దీంతో బాధితురాలు కొంత మొత్తాన్ని శ్రీనుకి ముట్ట చెప్పినట్టు వెల్లడయింది. అయినప్పటికీ శ్రీను తరచు బ్లాక్ మెయిల్ చేస్తున్నట్టు భయపడిన బాధ్యితలు పోలీసులు ఆశ్రయించింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి శ్రీను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. కాగా నిందితుడు గతంలో కూడా మరొక యువతను మోసం చేసిన కేసులో రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసినట్లుగా తెలుస్తుంది. ఈ సందర్భంగా గోపాలపట్నం స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎన్ వి ప్రభాకర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రేమ పేరుతో వంచనకు గురవుతున్న సంఘటనలు తరచు చోటుచేసుకుంటున్నాయని, ముఖ్యంగా యువత ఈ తరహా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో ఎస్ఐ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్‌పై దృష్టి పెట్టండి 'దెందుకూరి'




(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని వెలుగు కార్యాలయంలో విఓఏలకు పీఎం సూర్య ఘర్ లక్ష్యాలను చేరు కునే విధంగా తీసుకోవలసిన చర్యలపై ఎండిఓ దెందుకూరు సీతారామరాజు చర్చించారు.ఆ సమావేశంలో ఎంపిడిఓ సీతారామరాజు మాట్లా డుతూ పీఎం సూర్యఘర్ పథకం గురించి పూర్తిస్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో చలపతి, నారాయణ రావు, ఫిషరీస్ నుండీ కుర్మారావు, అగ్రికల్చర్ నుండి గాయత్రి భాగ్యలత డిపార్ట్మెంట్ ద్వారా కన్వర్జెన్స్ ప్రోగ్రామ్‌పై వివరించారు. వెలుగు ఏపీఎం శ్రీనివాస్, సిసిలు మండల సమాఖ్య అధ్యక్షురాలు అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో శానిటేషన్ పనులను పర్యవేక్షించిన ఎండిఓ" దెందుకూరి"




నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడుతో పాటు నక్కపల్లి వివిధ కాలనీతో పాటు పలు వార్డుల్లో గురువారం ఉదయం జరుగుతున్న శానిటేషన్ పనులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త సేకరించే విషయంలో పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై కార్యదర్శుల తో మాట్లాడారు. పలు బావుల్లోని ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త ఉండ కుండా చూసుకోవాలని కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావుతో పాటు సచివాలయం సిబ్బందికి తెలియచేశారు. ముందుగా గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. కూలీలకు సంబంధించిన జాబ్ కార్డు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది ఉన్నారు. అలాగే అలాగే అదనపు ఎంపీడీవో చలపతిరావు ఉన్నారు.

## బిజెపి జిల్లా ఐటీ కన్వీనర్‌గా పండఈశ్వరరావు

చింతపల్లి జూలై 31 ప్రభాతవార్త



బిజెపి అరకు పార్లమెంట్ జిల్లా ఐటీ కన్వీనర్ గా పండా ఈశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ అరకు పార్లమెంట్ జిల్లా ఐటీ కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారికి కృతజ్ఞతలు తెలిపారు. తననునమ్మి జిల్లా ఐటీ కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి సమర్థవంతంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. మొదటి నుండి పార్టీకి విధేయుడుగా ఉంటూ అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నందుకుగాను తనకు గుర్తింపు వచ్చిందని దీనిని కాపాడుకొని మునుముందు పార్టీ బలోపేతానికి పాటుపడతాన న్నారు. బిజెపి అరకు పార్లమెంట్ ఐటీ కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు మఠం శాంతకుమారి ,కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురసా ఉమామహేశ్వరరావు , జాతీయ కౌన్సిల్ సభ్యుడు పాంగి రాజారావు, ఆంధ్రప్రదేశ్ స్టైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. కార్యక్రమంలో చింతపల్లి మండల సీనియర్ నాయకుడు వసుపరి శ్రీనివాసరావు, భారతి, ఈ.శివ, మాతే లక్ష్మణరావు, మాతే శివ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో గిరిజన వివాహిత మహిళ మృతి

### పెళ్లయి రెండు నెలలకే గిరిజన కుటుంబంలో విషాదం

రాజవొమ్మంగి, జూలై 31, ప్రభాతవార్త



పెళ్లయి కేవలం రెండు నెలలు అయ్యింది. ఆషాడం ముగిసి అత్తవారింటికి వెళ్ళడానికి పిండివంటలు, బంధువులు సందడిగా ఉంది. గురువారం అందరూ ప్రయాణానికి సిద్ధం అయ్యే లోపు గిరిజన మహిళకు ఒక్కసారిగా గుండె నొప్పి రావడంతో పి.హెచ్.సికి ఫోన్ చేశారు. 108 వాహనంలో లాగరాయి పి. హెచ్. సి కి తరలిస్తూ 108 సిబ్బంది సి.పి.ఆర్ చేసినా ప్రాణం దక్కలేదు. గడుఓకుర్తి పంచాయితీ అదే గ్రామానికి చెందిన జర్తా సత్యనారాయణ, నాగమణి దంపతు లు మొదటి సంతానం అయిన రమాదేవి (చిన్నికుమారి)ని ప్రత్తిపాడు మండలం బాపన్నదార గ్రామానికి చెందిన మరిగేల చంటబ్బాయి, వెంకయ్యమ్మ దంపతుల కుమారుడు అయిన మరిగేల రాజబాబుతో జూన్ ఐదో తేదీన బాపన్నదార గ్రామంలో వివాహం కావడం జరిగింది. ఆషాడమాసం కావడంతో రమాదేవి అమ్మగారిల్లు అయిన గడుఓకుర్తిలో ఉంది. శ్రావణమాస ప్రవేశం వల్ల అత్తవారింటికి వెళ్లే ప్రయత్నంలో ఈ విషాదం జరిగింది. ఈవిషయంపై లాగరాయి పి.హెచ్.సి స్టాఫ్ నర్స్ భూలక్ష్మిని ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా రమాదేవి (చిన్నికుమారి) ఇంటి వద్ద ఒక వాంతు అయ్యి నొప్పి అనడంతో 108 ద్వారా లాగరాయి పి.హెచ్.సికి తీసుకొని వచ్చే సరికి చనిపోవడం జరిగిందన్నారు.

## సుదీర్ఘ కాలం పోలీస్ శాఖలో పనిచేయడం గొప్ప విషయం

### వన్ టౌన్ సీఐ జీడి బాబు -ఘనంగా వన్ టౌన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పదవీ విరమణ కార్యక్రమం

(విశాఖక్రైమ్ – ప్రభాతవార్త)

పోలీసుశాఖలో సుదీర్ఘకాలం సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమనీ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ జిడి బాబు అన్నారు. గురువారం వన్ టౌన్ ఉమెన్ ఏఎస్ఐ వెంకట లక్ష్మి, ఏఎస్ఐ శివకుమార్, కానిస్టేబుల్ మధు, హెడ్ కానిస్టేబుల్ పేరమ్ నాయుడు తదితరుల పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న వారు అంకిత భావంతో ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించారని కొనియాడారు. అనంతరం రిటైర్డ్ అవుతున్న వారిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.



## ఆదివాసీలకు 100% రిజర్వేషన్ ఇచ్చిన తరువాతేనే ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలి

### రాష్ట్ర జిసిసి చైర్మన్,మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ ఆఫీస్ ముట్టడి : ర్యాలీగా వెళ్లి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు వినతి పత్రం: ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ, నిరుద్యోగుల సంఘం

పాడేరు,జూలై31, ప్రభాతవార్త



ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ మరియు నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యం లో జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి నిరుద్యో గుల సంఘం జిల్లా కన్వీనర్ సత్యనారాయణ అధ్యక్షత నిర్వహించారు. ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ కోకన్వీనర్ కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ మెగా డీఎస్సీలో ఆదివాసులకు 100కు 100% ఆదివాసి ప్రాంతంలో ఆదివాసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఆదివాసి ప్రాంతంలో ప్రత్యేక స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీను తక్షణమే అమలు చేయాలని, డిమాండ్ చేస్తూ జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమారి క్యాంపు కార్యాలయంని ముట్టడిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదివాసి స్పెషల్ డిఎస్సీ ప్రకటిం చాలని అగస్ట్ ఒకటవ తేదీ నుండి జరుగుతున్న జీప్ జాతను విజయవంతం చేయాలని ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజు సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ, జిసిసి రాష్ట్ర చైర్మన్ లేకపోవడంతో టిడిపి సీనియర్ నాయకులు పాండురంగ స్వామికి వినతి పత్రం అందజేశారు. అనంతరం పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుదగ్గర ర్యాలీగా వెళ్లి ఆదివాసి స్పెషల్ డిఎస్సిపై ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచాలని, అసెంబ్లీలో ఆదివాసి స్పెషల్ డిఎస్సి, ఆదివాసి ప్రాంతంలో 100కు 100 శాతం ఉద్యోగాల కోసం పోరాటం చేయాలని కోరారు. ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కోకన్వీనర్ రాధాకృష్ణ డీఎస్సీ అభ్యర్థులు ఎం భవాని రాణి కృష్ణం పాడల్ శంకర్ రాజం నాయుడు రాజు ప్రవీణ్ విష్ణుమూర్తి. వినయ్ చలపతి జి.బాను సిహెచ్ రావు ఏజెన్సీ డిఎస్సీ సాధన కమిటీమేద భవాని ఆదివాసీ నిరుద్యోగుల సంఘం బలికే రామకృష్ణ పదాల్ శిరగం భవాని, శంకర్ కాంగు సుధీర్ చనేటి పలాసి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల భద్రత ప్రమాణాలపై బ్యాంక్ అధికారులతో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సమీక్ష

పాడేరు,జూలై31, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పోలీస్ వారి కార్యాలయంలో "భద్రత ప్రమాణాలపై జిల్లాలో బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బ్యాంకులు పకడ్బందీ భద్రతను ఏర్పాటు చేసుకోవాలనీ, నేర నివారణే ప్రథమ లక్ష్యం...దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బ్యాంకు అధికారులు ఖాతాదారులను హెచ్చరిస్తూ సైబర్ మోసాల గురించి వారిలో అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. నేర నివారణే ప్రథమ లక్ష్యంగా అల్లూరి జిల్లాలోని అన్ని బ్యాంకులు పకడ్బందీ భద్రతను ఏర్పాటు చేసుకోవాలని పలు సూచనలు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ చేసారు. ఇటీవల దేశంలో జరిగిన ప్రధాన బ్యాంకింగ్ సంబందించిన నేరాలను ఉదహరిస్తూ, అటువంటివి అల్లూరి జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు పకడ్బందీగా భద్రతను ఏర్పాటు చేసుకోవాల న్నారు. బ్యాంకు లోపల, బయట అన్ని ప్రదేశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజా భద్రత చట్టం ప్రకారం మన్నిక కలిగిన సెన్సార్ సీసీ కెమెరాలు, బ్యాంకులలో దొంగలు పడిన వెంటనే అత్యవసర పరిస్థితుల్లో సెక్యూరిటీ అలారం మోగే విధంగా అందరూ అప్రమత్తం ఉండి బ్యాంకు వారికి మెసెజ్లు, అలర్ట్స్ వచ్చే విధంగా భద్రతను ఏర్పాటు చేసుకోవాలనీ ఎస్పీ ఆదేశించారు. ప్రతి బ్యాంకులో సెక్యూరిటీ గార్డులు ఉండే విధంగా చూసుకోవా లన్నారు. కొందరి ఖాతాదారుల ఖాతాలలో పెద్ద మొత్తాలలో లావాదేవీలు జరిగినప్పుడు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్ల గురించి ఖాతా దారులను అప్రమత్తం చేయాలన్నారు. ఆధార మరియు వేలిముద్ర ఆదారిత మినీ ఏటీఎంలు వాటి భద్రత, అక్కడ జరిగే మోసాలు గురించి ఖాతాదారులకు వివరించాలి. ఓటీపీ ఫ్రాడ్స్, ఎపికె ఫైల్స్, డిజిటల్ ఫ్రాడ్స్, ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్ గురించి ఖాతాదారులకు బ్యాంకులలో హెచ్చరిస్తూ సైబర్ మోసాల గురించి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ అమిత్ బర్దర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ కే.ధీరజ్,వివిధ బ్యాంక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధాప్యంలో తలిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే

### అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్

పాడేరు,జూలై31, ప్రభాతవార్త




వృద్ధాప్యంలో తలిదండ్రులను సంరక్షించాల్సిన బాధ్యత పిల్లలపైనే ఉందని అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్ అన్నారు. విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు మరియు వయోవృద్దుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురు వారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తలిదండ్రులు సంపాదించిన ఆస్తులను తీసుకుని వదిలేయడం జీవనాధారం లేకుండా చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. పట్టణ ప్రాంతాలలో జీవనం లేక పిల్లలు పట్టించుకోక పోవడం వలన యాచన చేస్తున్న దృశ్యాలను పట్టణాల్లో చూస్తున్నామని చెప్పారు. సమాజంలో సీనియర్ సిటిజన్లను కాపాడ వలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. వృద్ధులైన తలిదండ్రులు కనీస అవసరాలు భోజన వసతి వైద్య సహాయం అందించే బాధ్యత కన్న పిల్లలపైనే ఉందని స్పష్టం చేసారు. సీనియర్ సిటిజన్ల రక్షణపై అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత మాట్లా డుతూ విద్యా సంస్థల్లో తలిదండ్రులు, వృద్ధుల సంరక్షణపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విభిన్న ప్రతిభా వంతులు హిజ్రాలు మరియు వయోవృద్దుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు కె.కవిత మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వృద్ధుల సంరక్షణ పై కళాజాతల తో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. ప్రధాన మంత్రి వయో వందన యోజన పథకం ప్రయోజనాలను వివరించారు. 70 ఏళ్లు పై బడిన వృద్ధులు ప్రధాన మంత్రి వయో వందన యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధి టి.రవి మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 గురించి వివరించారు. చట్టం యొక్క కీలక నిబంధనలు వివరించారు. తలిదండ్రుల నుండి ఆస్తులు తీసుకుని అనంతరం తలిదండ్రుల పోషణ పట్టించుకోలేదని పిల్లలపై ఫిర్యాదు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుని రూ.5వేల వరకు జరిమానా, మూడు నెలలు జైలు శిక్ష విదిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యవసాయాధికారి ఎస్బి ఎస్ నంద్, సర్వే సహాయ సంచాలకులు కె. దేవేంద్రుడు, జిల్లా సెరీకల్చర్ అధికారి కె.అప్పారావు, డి ఇ ఓ పి. బ్రహ్మాజీరావు, జిల్లా పరిశ్రమల అధికారి జి.రవిశంకర్, స్వమా పిడి డా.విద్యాసాగర్, జిల్లా పంచాయతీ అధికారి కె.పి. చంద్ర శేఖర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ధీనబంధు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి రంగానికి గాజువాక కేంద్రం కావాలి : ఎమ్మెల్యే పల్లా




గాజువాక, జులై 31, ప్రభాతవార్త

ఉద్యోగ, ఉపాధి రంగాల్లో విశాఖ నగరానికి గాజువాక ప్రాంతం తలమానికంగా నిలుస్తోంది అని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.వ్యాపార,వాణిజ్య రంగాలతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోన్న గాజువాక ఉపాధికి కేంద్రం కావాలని ఆకాంక్షించారు. పాత గాజువాక కూడలిలో భాజపా నేత కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో యువతకు ఉపాధి పేరుతో ఏర్పాటు చేసిన కెఎన్ఆర్ ఎంటర్ ప్రైజెస్ సంస్థను ఆయన గురువారం సందర్శించారు. సంస్థ ఆశయాలు,లక్ష్యాలను కెఎన్ఆర్ వివరించారు.ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ మంచి ఉద్దేశ్యంతో స్థాపించిన ఈ సంస్థ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి భవిష్యత్ కు బంగారు బాట వేయాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలు మొండిగా ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో బాటా శ్రీనివాస్,ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జలదిగ్బంధంలో మారుమూల గిరిజన గ్రామాలు

### తప్పని పరిస్థితుల్లో ప్రమాదకర వాగుల్లో సాహస ప్రయాణం చేస్తున్న మారుమూల గిరిజనులు



ముంచంగిపుట్టు జూలై 31 (ప్రభాతవార్త)

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో కురుమల గిరిజన గ్రామాల్లో ప్రమాదకర స్థాయిలో వాగులు గడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. గడిచిన రెండు వారాలుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తుండడంతో మండలంలో గల మారుమూల లక్ష్మీపురం పంచాయతీ దొరగూడ, ఉబ్బెంగుల, గిరిజన గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. భారీ వర్షాలకు రెండు గ్రామాల చుట్టూ ఉన్న వాగులో గడ్డలు ప్రమాదకర స్థాయిలో పొంగి ప్రవహిస్తున్నాయి. వాగు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్పని పరిస్థితుల్లో ప్రాణాలు పణంగా పెట్టి వాగుల్లో గడ్డల్లో సాహస ప్రయాణం చేయక తప్పడం లేదు. గిరిజనులు అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదకర వాగులు దాటుకుని సుదూర ప్రాంతాల కు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. కొన్ని గ్రామాల్లో అక్కడ ప్రజలు ప్రయాణించే ద్విచక్ర వాహనాలు ఆటోలు జీపులు తదితర వాహనాలు గెడ్డకు ఆనుకొని ఉన్న గ్రామాల్లోనే ఉండిపోయాయి. దీంతో ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మండల కేంద్రానికి చేరుకోవాలంటే నానా అవస్థలు పడుతున్నారు. కొంతమంది అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు ఉపయోగపడతాయని ద్విచక్ర వాహనాలను భుజాలపై మూసుకొని యువతల ఒడ్డు నుంచి అవతలి ఒడ్డుకు చేరుస్తున్నారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో తమ గ్రామాల పరిధిలో ఉన్న గడ్డలు పొంగి ప్రవహిస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు, రవాణా కష్టాలు ఎదుర్కొంటున్నామని అక్కడి దొర గూడ, ఉబ్బెంగుల గ్రామాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా డబ్ల్యూ డిఈఈ సుబ్బారావు పదవీ విరమణ అభినందన సభ



అరకు రూరల్, జూలై 31, ప్రభాతవార్త

అరకులోయ ప్రైవేటు అతిథి గృహంలో గురువారం టిడబ్ల్యూ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం వెంకట సుబ్బారావు పదవీ విరమణ అభినందన సభ ఘనంగా జరిగింది. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం అరకు సబ్ డివిజన్ ఆత్మీయ అభినందనలతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, కాంట్రాక్టర్లు, స్థానికులు పెద్దఎత్తున పాల్గొని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బారావుకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఈ పదవీ విరమణ అభినందన సభలో టిడబ్ల్యూ చీఫ్ ఇంజనీర్ ఎస్.శ్రీనివాస్ ప్రత్యేకంగా పాల్గొని సుబ్బారావు సేవలను కొనియాడారు. 1987లో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్‌లో వర్క్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన సుబ్బారావు అంచలంచెలుగా ఎదుగుతూ నేడు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పదవీ విరమణ చేయడం గొప్ప విషయం అన్నారు. సుబ్బారావుతో ఉన్న అనుబంధాన్ని బట్టి ఎంతో దూరంలో ఉన్న తాను కూడా పదవి విరమణ అభినందన సభలో పాల్గొన్నానని తెలిపారు. సుబ్బారావు అందించిన సేవలు అద్భుతం, అమోఘమని, అద్వితీయమని చెప్పారు. విది నిర్వహణలో అలుపెరగని యోధుడిలా, నిరంతరం పనిచేసే తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అరకు సబ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వేణుగోపాల్ మాట్లాడుతూ అరకు సబ్ డివిజన్ పరిధిలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా సుబ్బారావు అందించిన సేవలు మరుగు లేనివని కొనియాడారు. అనంతరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బారావు దంపతులను అధికారులు, స్థానికులు పుష్పగుచ్ఛాల అందించి, దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు సుబ్బారావు పదవి విరమణ సందర్భగా అభినందన చందన అక్షర సుమాల మాలను చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతగిరి గిరిజన సంక్షేమం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.గణేష్, అరకులోయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి అభిషేక్, పెదబయలు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధ్రువ కుమార్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగపు ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాత్రుడు, రంపచోడవరం డివిజన్ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.కె నాగేశ్వరరావు, కెఆర్ పురం డివిజన్ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా భూ నిర్వాసితుల ఇండ్ల స్థలాల కేటాయింపు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని ఏపీఐఐసీ పారిశ్రామిక కారిడార్ కోసం సేకరించిన భూములకు సంబంధించిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా మండలంలోని పెద్ద బోధిగలం వద్ద లేఔట్‌లో ప్రకటించిన జాబితా ప్రకారం నిర్వహించిన డ్రా కార్యక్రమం ఆర్డీవో వివి రమణ అధ్యక్షతన గురువారం ప్రశాంతంగా నిర్వహించారు. తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి గ్రామాల వారీగా కేటాయించిన ఇండ్ల స్థలాల వివరాలను నిర్వాసితులకు చదివి వినిపించారు. మండలంలోని వేంపాడు, బుచ్చిరాజుపేట ,డిఎల్ పురం, రాజయ్యపేట, చందనాడ గ్రామాలకు సంబంధించి 745 మందికి సంబంధించి పూర్తిస్థాయి వివరాలను తెలియజేశారు. ఈ మేరకు చందనాడ సర్పంచ్ భార్గవ్ అర్హులైన వారు చాలామంది ఉన్నారని వారికి కూడా న్యాయం చేయాలని ఆర్డీవో వివి రమణకు తెలియజేశారు. స్పందించిన ఆయన పూర్తిస్థాయిలో పరిశీలిస్తామని పరిహారం ఇంకా అందరి వారికి కూడా పరిహారం పూర్తిస్థాయిలో అందేటట్లు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. సభకు హాజరైన పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ లేఔట్‌కు సంబంధించి జరిగే అభివృద్ధి విషయాలను నిర్వాసితులకు తెలియ జేశారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నక్కపల్లి మండలం అభివృద్ధి చెందబోతుందని ఎవరికి ఎటువంటి నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతూ వస్తున్నారని చెప్పారు. అనంతరం ఆర్డీవో వివి రమణ ఆధ్వర్యంలో గ్రామాల వారీగా సభకు హాజరైన వెంకటేష్ తో పాటు జడ్పిటిసి గోసల కాసులమ్మ ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచులు ఎంపీటీసీలు కాళ్ల శ్రీనివాసరావు, శంకర్రావు, రోహిణి, భార్గవ్, ఏడిద నూక రత్నం, కిల్లాడ కృష్ణ, ఎంపీటీసీలు గంట తిరుపతిరావు, కొండ్ర కాసులు తదితరులు సమక్షంలో డ్రా తీశారు కేటాయించిన ఇండ్ల స్థలాలు వివరాలను తెలియజేశారు. ముందుగా కేటాయించిన లేఔట్ ఏ విధంగా తయారవుతుంది అనేది నిర్వాసితులకు డిస్ప్లే ద్వారా తెలియజేశారు. ఏపీఐఐసీ అధికారులతో పాటు ఉప తహశీల్దార్ నారాయణరావు, ఏపీఐఐసీడీటీ సత్యనారాయణ, సర్వే సత్తిబాబు పలువురు విఆర్వోలు తదితరులు ఉన్నారు.

## సజ్జల రామకృష్ణుని కలిసిన 'వీసం రామకృష్ణ'

(నక్కపల్లి, ప్రభాతవార్త)



రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ విజయ వాడలోని తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద జాతీయ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ సందర్భంగా నియోజక వర్గానికి సంబంధించిన పార్టీ విషయాలను తెలియజేశారు.

## సమాజ నిర్మాణంలో విద్యార్థుల బాధ్యత కీలకం

### ప్రతి విద్యార్థి నైతిక విలువలు కలిగిన వ్యక్తిగా ఎదగాలి -డేటాప్రో ట్రైనింగ్ సెంటర్ విద్యార్థులకు అవగాహన సదస్సు : పెందుర్తి సీఐ సతీష్ కుమార్

( విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



ప్రతి విద్యార్థి నైతిక విలువలు కలిగిన వ్యక్తిగా ఎదగాలని పెందుర్తి సిఐ సతీష్ కుమార్ అన్నారు.. గురువారం పెందుర్తిలోనీ డేటాప్రో ట్రైనింగ్ సెంటర్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీఎం మాట్లాడుతూ నేరాలు, అసాంఘిక కార్యకలా పాలకు దూరంగా ఉండాల న్నారు. చిన్న వయస్సులో చేసిన తప్పుల వల్ల భవిష్యత్తు నాశనమయ్యే ప్రమాదం ఉన్నదని స్పష్టంగా హెచ్చరించారు. ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం గంజాయి లేదా ఇతర మత్తుపదార్థాల వినియోగం, రవాణా, నిల్వ వంటి నేరాలకు 10 సంవత్సరాల నుంచి జీవిత ఖైదు వరకు శిక్షలుంటాయని తెలియజేశారు. విద్యార్థులు మాయమాటలకు లోనై ఈ దారిలోకి వెళ్లకూడదని హెచ్చరించారు.

### మహిళలపై నేరాలపై అవగాహన..

మహిళలపై వేధింపులు, అత్యాచారాలు, మోసం వంటి నేరాలకు చట్టబద్ధంగా కఠిన శిక్షలు విధించబడ తాయని వివరించారు. మహిళల గౌరవం, రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

### సైబర్ నేరాల ప్రమాదాలు...

ప్రస్తుత డిజిటల్ యుగంలో, సోషల్ మీడియా వేదికల ద్వారా మోసాలు, బ్లాక్‌మెయిలింగ్, ఫేక్ అకౌంట్స్, ఫ్రాడ్ లింకుల వల్ల యువత లక్ష్యంగా మారుతున్నారని తెలిపారు. ఎటువంటి వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, పాస్‌వర్డులు ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు. విద్య, క్రమశిక్షణ, సమయపాలన, మంచి నడవడి వంటి అంశాలు ఒక వ్యక్తిని విజేతగా మార్చుతాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలకు, పోటీ పరీక్షలకు ప్రయత్నిస్తున్న యువత తప్పనిసరిగా పోలీస్ వెరిఫికేషన్‌కు లోబడతారని, అప్పటికి అప్పటి ప్రవర్తన కీలకంగా నిలుస్తుందని చెప్పారు.ఈ సమావేశం ముగింపున ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకునే ఈ కీలక దశలో జాగ్రత్తగా ఉండాలి. ఒక్క చిన్న పొరపాటు జీవితాన్ని నాశనం చేయగలదు. మానవీయతతో, చట్టపరంగా, సమాజాన్ని గౌరవించే విధంగా తమను తాము తీర్చిదిద్దుకోవా లన్నారు. ఈ సందేశాన్ని మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో కూడా పంచుకోవాలన్నారు."ఈ తరహా అవగాహన కార్యక్రమాలు తదుపరి రోజుల్లో వివిధ విద్యాసంస్థలు, కాలనీల్లో కొనసాగుతాయని ఇన్స్పెక్టర్ తెలియజేశారు.ఈ కార్యక్రమం యువతలో విశేష స్పందన పొందింది. విద్యార్థులు తమ సందేహాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచి, భద్రతా చట్టాలపై అవగాహన పెంచుకున్నారు. సంస్థ నిర్వాహకులు, అధ్యాపకులు పోలీస్ విభాగానికి ధన్యవాదాలు తెలియజేశారు.

శ్రీకాకుళం వార్త



## మార్కెట్ యార్డ్‌ను పరిశీలించిన ఎఎంసి ఛైర్మన్



పాచిపెంట, జూలై 31, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీయార్డ్ ను సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముఖి సూర్యనారాయణ, ఎఎంసి కార్యదర్శి నరేష్, ఇంజనీరింగ్ సిబ్బంది గురువారం పరిశీలించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి నూతన పాలకవర్గం అనేక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాచిపెంట మార్కెట్ యార్డ్‌కు ప్రహరీ గోడ నిర్మాణం, పాత గోడౌన్ మరమ్మత్తులు, కొత్త గోడౌన్ వినియోగంలోకి తెచ్చుటకు మక్కువ, దుగ్గేరు యార్డుల్లో గల గోడౌన్‌లకు ప్రహరీ గోడలు నిర్మాణం, సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రహరీ గోడలు నిర్మాణంనకు పాలకవర్గం తీర్మానం మేరకు, రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సహాయ సహకారాలతో రైతు సంక్షేమమే ధ్యేయం గా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఏఎంసీ డైరెక్టర్ పువ్వల నరసింగరావు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు పల్లా ఉమా మహేశ్వరరావు పిఏసిఎస్ అధ్యక్షులు మజ్జవు, మండల టిడిపి ప్రధానకార్యదర్శి మతాల బలరాం పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ ఆవిష్కరణే ధ్యేయంగా యువత పురోగమించాలి : చీపురుపల్లి ఆర్డీవో ఆశయ్య



గరివిడి జూలై 31 ప్రభాతవార్త

డ్రగ్స్ రహిత సమాజ ఆవిష్కరణే ధ్యేయంగా యువత పురోగమించాలని చీపురుపల్లి ఆర్డీఓ బి.ఆశయ్య పిలుపు నిచ్చారు. మాదకద్రవ్యాలు లేని సమాజంతో భావితరాలు ఉజ్వల భవిష్యత్తు, మెరుగైన సమాజానికి బాటలు వేసేందుకు అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ఎస్‌డిఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాలలో నాషా ముక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో పాల్గొన్న ఆర్డీవో ఆశయ్య ఉపన్యసిస్తూ మాదకద్రవ్యాలు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలకు చైతన్య పరచాల న్నారు. చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు, గరివిడి తహశీల్దార్ చింత బంగార్రాజు, చీపురుపల్లి ఎక్సైజ్ సిఐ చక్రవర్తి, ఎస్‌డిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ.రామకృష్ణ, శ్రీరాం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.సత్య నారాయణలు పాల్గొన్న సదస్సులో వక్తలు మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రసంగించారు.

## సచివాలయ సిబ్బంది సేవలు చిరస్మరణీయం



గరివిడి జూలై31 ప్రభాత వార్త

సచివాలయం ఉద్యోగుల సేవలు చిరస్మరణీయ మని కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల,ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ అన్నారు. సచివాలయ వ్యవస్థ ఆవిర్భావం నుండి ఉద్యోగులు అలుపెరుగని విధంగా అకుంఠిత దీక్షతో పనిచేసే పంచాయతీ ఖ్యాతిని నిలిపారని వారన్నారు. కొండపాలెం(గరివిడి)మేజర్ పంచాయతీ పరిధిలో గల మూడు సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగుల బదిలీ సందర్భంగా పంచాయతీ పాలకులు, అధికారులు బదిలీ ఉద్యోగులకు ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. అలాగే పంచాయతీలో సబ్ స్టాఫ్‌గా పనిచేస్తూ రిటైర్ అయిన బి.అప్పలరాజు దంపతులను సర్పంచ్, ఉప సర్పంచ్ సత్కరించి ఆయన సేవలను కీర్తించారు. సర్పంచ్ ప్రమీల, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, పంచాయతీ కార్యదర్శి హజాథికారి ఎస్. నాగమణి, పి.కుమార్,నర్సింగ్, శ్రీను, వార్డు సభ్యులు రమణ పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌పై కార్యాలయ సిబ్బంది ఆరోపణలు



పార్వతీపురం, జూలై31, ప్రభాతవార్త

నేను ఎవరి మాట వినను, సిబ్బందికి గౌరవం ఇవ్వను నేను చెప్పింది వినాలి అంటూ మున్సిపల్ కమిషనర్ తమపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని మున్సిపల్ కార్యాలయ సిబ్బంది వాపోయారు. గురు వారం మున్సిపల్ కమిషనర్‌పై కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యే విజయ్ చంద్రకి రాతపూర్వక కంప్లైంట్ ఇచ్చారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ కమిషనర్ తోటి కార్యాలయ సిబ్బందిని కించపరుస్తూ మాట్లాడుతున్నారని మాటల్లో చెప్పలేని విధంగా తమని దుర్భాషలాడుతూ సంబోధిస్తున్నారని అన్నారు. ప్రతి విషయంలో తనకు కమిషన్ కావాలనే విధంగా మాట్లాడుతున్నారని, అది తమ సొంత కార్యాల సిబ్బంది అయినా ఆయనకి అనవసరం అని అన్నారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేరుకే కాలనీ తాగడానికి నీరులేదు వెల్లడానికి దారిలేదు ...!



సాలూరు,జూలై 31 ప్రభాతవార్త

గత వైసీపీ ప్రభుత్వం కాలనీలు కాదు ఊర్లు నిర్మిస్తామని చెప్పి నమ్మించి నట్టేట ముంచడంతో నెలిపర్తి – 2 కాలనీ వాసులు బిక్కుబిక్కుమంటు రోజులు గడుపుతున్నారు. ఎందుకంటే తాగడానికి నీరులేదు ఇంకా రాత్రిళ్ళు స్ట్రీట్ లైట్ లు లేక చిమ్మచీకటిగా ఉండటతో విషస రాలతో భయం అలాగే చిన్నపాటి వర్షమడితే కాలనీలోకి వెల్లడానికి కాలు పెట్టలేని పరిస్థితి. దీంతో మాకు కనీస మౌలికసదుపాయాల కల్పించాలని అధికారుల వద్ద మొరపెట్టుకున్న పని జరగలేదు. కాలనీకి దగ్గరలో ఉన్న 16 వార్డు కౌన్సిలర్ రాపాక మాధవరావును కాలనీ వాసులు కలసి ఆవిషయాన్ని ఆయన దెవినవేసారు. నెలిపర్తి-2 కాలనీవాసులకు కనీసమౌలిక వసతులు కల్పించాలని అలాగే వెంటనే స్పందించి అక్కడ సమస్యల క్లియర్ చేయాలని వినతిపత్రం అందించారు.

## ఉద్యోగ విరమణ అనేది వృత్తికే గాని శరీరానికి కాదు :జిల్లా ఎస్పీ



పార్వతీపురం, జూలై31, ప్రభాతవార్త

ఉద్యోగ విరమణ అనేది వృత్తికే గాని శరీరానికి కాదు అని రిటైర్మెంట్ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందమైన జీవితాన్ని గడపాలని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అన్నారు. జూలై 31వ తేదీన ఉద్యోగ పదవీవిరమణ చేయనున్న పోలీస్ అధికారులకు, సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించి ఆత్మీయ వీడుకోలు పలికారు. అదేవిధంగా జిల్లా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరుపున బహుమతిని, చెక్ ను అందజేసారు. ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో అంకిత భావంతో మంచి సేవలు అందించారని, సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వర్తించారన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఎక్కడ రాజీ పడకుండా ఉద్యోగ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారని అభినందించారు. గంగిట్ల వెంకట రమణ, యమ్మల సురేష్ మహిళ పోలీస్ స్టేషన్ సబ్- ఇన్స్పెక్టర్. ముతల మల్లేశ్వరరావు ఎఆర్ఎస్ఐ (డిఐఆర్- పార్వతీపురం మన్యం జిల్లా) రిటైర్మెంట్ అయ్యారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పదవీ విరమణ పొందిన సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎండిఎం పథకం నిధులు పెంచి బలోపేతం చేయాలి



సాలూరు,జూలై 31ప్రభాతవార్త

ప్రభుత్వం భోజనపథకం (ఎండీఎం) నిర్వాహకులకు జీతాలు, మెస్ ఛార్జీలు పెంచేలా నిధులు కేటాయించి భోజన పథకాన్ని బలోపేతం చేయాలని యూనియన్ డిమాండ్ చేసింది.గురువారం పట్టణ లైన్స్ క్లబ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో భోజన నిర్వాహకుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. దీనికి సిహెచ్ సుశీల, ఎస్.లక్ష్మి అధ్యక్షత వహించగా సంఘ నాయకులు ఎన్ వై నాయుడు, ఎం శ్రీను పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేయాలని విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచి చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలు, సామూహిక వంటశాలల నిర్వహణ ద్వారా భోజన పంపిణీ చేయాలని ఆలోచన విరమించాలని కోరారు.కార్మిక సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలు నిర్వహా ణకు సిద్ధం చేస్తామని హెచ్చరించారు.శ్రీదేవి, తవిటమ్మ, పుష్పలత, శోభ, నిర్మల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సాగులో సాయంకు ద్వాక్రా మహిళల చేతికి డ్రోన్లు

### ద్వాక్రా మహిళలకు సబ్సిడీపై డ్రోన్లు అందజేత -మన్యం జిల్లా డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి -చదువుకున్న మహిళలకు ప్రాధాన్యం -పొలాల్లో పురుగు మందులు పిచికారికి వినియోగం -"నమో డ్రోన్ దీదీ"పథకంలో రాయితీపై డ్రోన్లు



గరుగుబిల్లి, జూలై 31, ప్రభాతవార్త:

అన్నదాతలకు సాగులో సాయ పడేందుకు ద్వాక్రా మహిళలకు డ్రోన్‌లు రాయితీపై అందజేసేందు కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయిం చాయి. ఈనేపథ్యంలో కేంద్ర ప్రభు త్వం అమల్లోకి తీసుకువచ్చిన "నమో డ్రోన్ దీదీ" పథకంలో భాగంగా ద్వాక్రా మహిళలను వ్యవ సాయ రంగంలో భాగస్వామ్యము చేసి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి విడతలో జిల్లాలోని ఆయా మండలాలకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శకాలకు అనుగుణంగా ద్వాక్రా గ్రూపులలోని విద్యావంతుల్ని ఎంపిక చేయనున్నారు. వ్యవసాయంలో వ్యయంను తగ్గించడం, వేతనదారుల సమస్యలను అధిగమించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంకు అనుగుణంగా అన్ని రంగాల్లో మహి ళలకు ప్రాధాన్యత కల్పించాలన్న లక్ష్యంతో ద్వాక్రా మహిళలకు ఈ బాధ్యతను అప్పగిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధి కారులు (డిఆర్‌డిఏ) విద్యావంతులైన ద్వాక్రా మహిళలను ఎంపిక ఎంపిక చేసిన తదుపరి డ్రోన్ వినియోగంపై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నారు. అయితే వ్యవసాయ పనుల్లో రైతులకు సాయంగా నిలిచి డ్రోన్ల సాయంతో పురుగు మందులు ద్రవ ఎరువులు పిచికారి చేయనున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో ప్రస్తుతం 8 డ్రోన్‌లు మంజూరు నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ) ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి వెల్లడించారు. మిగిలిన మండలాలకు సంబంధించి వెలుగు ఏపిఎంల నుంచి ప్రతిపాద నలను తీసుకోవడం జరిగిందన్నారు, జిల్లాలోని అన్ని మండలాలకు డ్రోన్‌లు మంజూరు అయ్యేలా తగు చర్యలు చేపట్టనున్నామని ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారాణి పేర్కొన్నారు.

## జేసీబీలతో ఆక్రమణలు తొలగింపు.. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు



శృంగవరపుకోట,జూలై31,ప్రభాతవార్త

ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు విశాఖ–అరుకు రోడ్డుకు ఆనుకుని ఇరువైపులా ఉన్న ఆక్రమణలను జేసీబీల సహాయంతో తొలగించే కార్యక్రమం గురువారం తెల్లవారుజామున నుంచే ప్రారంభించారు. తహశీల్దార్ శ్రీనువాసరావు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తుతో ఆక్రమణలు తొలగించారు. వాహన, పాదచారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడంతో సమస్యలను పరిష్కారించాలని కోరుతూ పలువురు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, డీసీఎంఎస్ ఛైర్మన్ గొంపక్రిష్ణల దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించి వెంటనే ఆప్రాంతాన్ని పరిశీలించారు.సమస్యల పరిష్కారానికి వారు సముఖం వ్యక్తం చేసీ ఈమేరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న సుమారు 70 షాపుల ఆక్రమణలను పూర్తిగా తొలగింపు కార్యక్రమం చేపట్టినట్లు తెలుస్తుంది.

## దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు ఎంఏవో తిరుమల ప్రసాద్ రావు



రామభద్రపురం, జులై31, ప్రభాతవార్త

స్థానిక రామభద్రపురం దివ్యాంగుల భవిత కేంద్రంలో మండలంలో గల దివ్యాంగులకు సమగ్రశిక్ష సహకారంతో ఉచితంగా ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు మండల విద్యా శాఖాధికారి తిరుమల ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేయటం జరిగింది. ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం, దివ్యాంగులకు ఎస్కార్ట్, రవాణా భత్యం,రీడర్ ఆలవెన్సు,బాలికలకు స్టైఫండ్, ఉచిత ఉపకరణాలు, స్కాలర్షిప్స్, ఫిజియోథెరపీ, పెన్షన్, పరీక్షల్లో రాయితీలు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్స్ సౌకర్యాలను సక్రమంగా వాడుకొని తమ లోపాన్ని అధిగమించి అందరితో పాటు ఎదగాలని కోరారు. భవిత ఐఈఆర్పీలు చింతల రాజేశ్వరి, గండి తేజస్విని, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

## లైసెన్సులు లేకుండా ఆయుధాలు ఉండడం నేరం-డీఎస్పీ



శృంగవరపుకోట,జూలై31,ప్రభాతవార్త.

లైసెన్సులు లేకుండా ఆయుధాలు కలిగి ఉండడం చట్టరీత్యా నేరమని డీఎస్పీ ఎం. శ్రీనువాసరావు తెలిపారు. మండలంలోని దారపర్తి గిరిజన పంచాయతీ దుంగాడ గ్రామంలో కుటుంభ,ఆస్తుల తగాదాలు నేపథ్యంలో గత రెండు రోజుల క్రితం సిదిర రాము అనే వ్యక్తిని ఆయన సొంత పెద్దనాన్న కుమారుడు నాగరాజు నాటు తుపాకీతో కాల్చి చంపాడు. అనంతరం పోలీసులు అతనిని అరెస్ట్ చేయడం కూడా జరిగింది. దీంతో ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలు మేరకు డీఎస్పీ ఆధ్వర్యంలో ఎస్.కోట,కొత్తవలస, విజయనగరం రూరల్ సిఐలు నేతృత్వంలో 16మంది ఎస్ఐలు,85మంది పోలీసు సిబ్బందితో దారపర్తి, మూల బొడ్డవర గిరిజన పంచాయతీల్లోని కొండ ప్రాంతాల్లో దాదాపు15గ్రామాల్లో గురువారం ఉదయం నుంచి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ సెర్చ్ ఆపరేషన్‌లో నాటు తుపాకీలు గానీ గంజాయి నాటుసార వంటివి లభించలేదని తెలిపారు. లైసెన్సులు లేకుండా ఎటువంటి మారణాయుదాలు కలిగి ఉన్న చట్టరీత్యా నేరమని అటువంటి వారిపచ కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

## జనసేన పార్టీ నుండి వైసీపీలోకి 40 కుటుంబాలు చేరిక



దత్తిరాజేరు జులై 31 ప్రభాతవార్త

మంత్రిగారి నియోజకవర్గ మైన దత్తరాజేరు మండలం పెదకాద గ్రామానికి చెందిన సామిరెడ్డి లక్ష్మణరావు తో పాటుమరో 40 కుటుంబాలు జనసేన మరియు కూటమి పార్టీ నుండి వైయస్సార్ పార్టీలోకి చేరారు వైసిపి మాజీ శాసనసభ్యులు బొత్సఅప్పనరసయ్య నివాసంలో గురువారం చేరిన వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో లక్ష్మణ మాట్లాడుతూ కూటమి పార్టీ అధినేతలు చంద్రబాబు పవన్ కళ్యాణ్ పాలనలో సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మోసం చేశారని అన్నదాత సుఖీభవ అని పథకంతో రైతులకు డబ్బులు వేస్తానని వాయిదాలు వేసి అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని కూటమి ప్రభుత్వంలో ప్రజల ఎవరు సంతోషంగా లేరని గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలుతో ప్రతి కుటుంబానికి మేలు జరిగేదని ప్రజలు సంతోషంగా ఉండే వారిని రైతులను ఆదుకునే నాయకుడు జగన్మోహన్ రెడ్డికే సాధ్య మవు తుందని అందుచేత జనసేన నుండి వైయస్సార్ పార్టీలోకి చేరామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు మండల పార్టీ అధ్యక్షులు రాపాక కృష్ణార్జున రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బమ్మిడి అప్పలనాయుడు వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ నాయుడు వైసీపీ నాయకులు శ్రీను మురళి సన్యాసిరావు పాల్గొన్నారు.

## పదవికి కళంకం తెచ్చిన మున్సిపల్ చైర్పర్సన్ ! : ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

పార్వతీపురం, జులై31, ప్రభాతవార్త



మున్సిపల్ చైర్పర్సన్ ఆ పదవికి కళంకం తెచ్చారని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జరిగిన మున్సిపల్ సమావేశానికి అధ్యక్షత వహించి అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాల్సిన చైర్పర్సన్ సభ నుండి వాకౌట్ చేయడం విచారకరమన్నారు. చైర్పర్సన్ తన కుటుంబ సభ్యులకు నైట్ షెల్టర్ కావాలని, స్వయంగా ఆదేశాలు జారీ చేయడంపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ నుండి వాకౌట్ చేసి వెళ్లిపోయారని ఇది సభా నియమాలకు వ్యతిరేకమని విమర్శించారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు : ఎస్సై నారాయణరావు



కురుపాం, జూలై 28 ప్రభాతవార్త

సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని దీనిపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పి నారాయణ రావు అన్నారు. గురువారం మండల కేంద్రం గిరిజన సంక్షేమ బాలల ఆశ్రమ ఉన్నతపాఠశాల లో విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుండే చట్టల కోసం తెలుసుకోవాలని ఆయన అన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు గానేశ్వరరావు, వార్డెన్ సూర్యనారాయణ, ఉపాధ్యాయుల తోపాటు ట్రైనీ ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా**
Bank of Baroda
ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్
10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర). ఫోన్: 0891-2576003

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత ఋణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో ROSAR బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.
అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.
కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.
మీ అందరికీ ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతల వివరములు : మెస్సర్స్ నీలవేణి ఆక్వా ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ గేదెల శ్రీనివాస్, తండ్రి : గేదెల అప్పల నాయుడు, డి.నెం. 1-180, మెయిన్ రోడ్డు, వెంకటాపురం గ్రామం, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా - 532407 మరియు హామీదారు: శ్రీమతి గేదెల మంగమ్మ, భర్త : శ్రీ గేదెల అప్పల నాయుడు, డి.నెం.1-180, మెయిన్ రోడ్డు, వెంకటాపురం గ్రామం, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా - 532407. (టర్మ్‌లోన్ - 75550600001000).

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
|---|---|---|---|
| 17-10-2024 | 08-01-2025 | 11-01-2025 | 07-05-2025 |

చెల్లించవలసిన మొత్తం: తేది.17.10.2024 నాటికి రూ.37,41,533.86 పై (అక్షరాల ముప్పై ఏడు లక్షల నలభై ఒక్క వేల ఐదు వందల ముప్పై మూడు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) + తేది.07-10-2024 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.

స్థిరాస్తి వివరములు:
ఐటమ్ నెం.1: శ్రీకాకుళం జిల్లా, లావేరు మండలం, వెంకటాపురం గ్రామం, సర్వే నెం.105-11బి వద్ద 290.40 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి మరియు అందు ప్లాంట్ & మెషినరీతో గల భవనం యావత్తు ఆస్తి. హద్దులు : ఉత్తరం : గేదెల సిమ్మి నాయుడు గారి భూమి, దక్షిణం : కానూరి నారాయణరావు గారి భూమి, తూర్పు : గేదెల సిమ్మి నాయుడు గారికి చెందిన ఆస్తి, పడమర : సుభద్రాపురం నుండి చీపురుపల్లి పోవు మెయిన్ రోడ్డు.
ఐటమ్ నెం.2: శ్రీకాకుళం జిల్లా, లావేరు మండలం, వెంకటాపురం గ్రామం, సమీప డి.నెం.1-180, సర్వే నెం.60-12 పార్ట్ వద్ద 484 చ॥గ॥ల ఖాళీ స్థల విస్తీర్ణంలో నిర్మించిన 1290 చ॥అ॥ల విస్తీర్ణంతో గల నివాస భవనం యావత్తు ఆస్తి. హద్దులు : ఉత్తరం : పొడుగు రాజు, డాబా భవనం, దక్షిణం : బూరాడ చిన్నారావు గారికి చెందిన భవనం, తూర్పు : సాంబన అప్పలసూరి గారికి చెందిన ఆస్తి, పడమర : సుభద్రాపురం నుండి చీపురుపల్లి పోవు మెయిన్ రోడ్డు.
తేది : 07-05-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, విశాఖపట్నం


## ఖేల్ కూద్ పోటీల్లో నెల్లిమర్ల విద్యార్థుల ప్రతిభ



నెల్లిమర్ల, జూలై 31, ప్రభాతవార్త

విద్యాభారతి, శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన విజయనగరం, పార్వతీపురం-మన్యం జిల్లాల ఖేల్ కూద్ పోటీల్లో నెల్లిమర్ల సరస్వతి విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మామిడిపల్లి పాఠశాలలో జులై 29న నిర్వహించిన పోటీల్లో ఈ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచి, బహుమతులు సాధించారు. పతివాడ పైడినాయుడు అనే విద్యార్థి 600 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, హై జంప్, యోగా పోటీల్లో ద్వితీయ స్థానాల్లో నిలిచాడు. మీసాల లావణ్య 400 మీటర్ల పరుగు పందెం, హై జంప్‌లో ప్రథమ, లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచింది. పెదకాడ రిషి 400 మీటర్ల పరుగు పందెంలో, నక్కాన వినయ్ 100 మీటర్ల పరుగు పందెంలో, కోలా సుధీర్ 200 మీటర్ల పరుగు పందెంలో, అదపాక వెంకటేష్ లాంగ్ జంప్, ముడుమంచి కుర్మారావు కబడ్డీలో ద్వితీయ స్థానం సాధించారు. బాలికల విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో బొద్దాల పూజిత ప్రథమ, 200 మీటర్ల రన్నింగ్‌లో తాళ్ళపూడి దీక్ష ద్వితీయ, తుపాకుల యశోద హై జంప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. యోగాలో నడుపూరు మోక్షాయని ప్రథమ, గడదీసి ఆశదీప్తి ద్వితీయ, ఖోఖోలో ఇక్షిత జట్టు ద్వితీయ స్థానం సాధించారు. వీరిని పాఠశాల హెచ్ ఎం శ్రీనివాసరావు, పాఠశాల సమితి ప్రబంధకారిణి కార్యదర్శులు కందర్ప మురళీకృష్ణ, రొంగలి సత్యం, అభినందించారు.

## సత్యనారాయణ అభినందనీయుడు



కురుపాం, జూలై 31, ప్రభాతవార్త

ఎంటిఎస్ ఉపాధ్యాయునిగా తన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి విద్యార్థుల మన్ననలు పొందిన చింత సత్యనారాయణ అభినందనీయడని కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట శంకర రావు అభినందించారు. గురువారం పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా సన్మానించారు .1998 డి ఎస్సీ లో సెలెక్ట్ అయ్యి అప్పట్లో ఉద్యోగం పొందలేక రెండేళ్ల క్రితం ఎంటిఎస్ ఉపాధ్యాయునిగా చేరిన సత్యనారాయణ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఎంటిఎస్ ఉపాధ్యాయులు చింత సత్యనారాయణకి సన్మానం చేసారు. పలువురు ఉపాధ్యాయులు ఆయనకు అభినందించారు.

## కూటమి ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోంది: గుమ్మిడి

మక్కువ జూలై 31 ప్రభాతవార్త:



మక్కువ మండలంలోని డి-సిర్లం గ్రామంలో "ఇంటింటికి తెలుగుదేశం - సుపరిపాలనలో తొలిఅడుగు 4.1" కార్యక్రమాన్ని నిర్వహించారు. స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రత్యేకంగా పాల్గొన్నారు. మంత్రి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ వారి సమస్యలను, అభిప్రాయాలను ఆలోచనాత్మకంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థుల నుంచి వచ్చిన ప్రజాభిప్రాయాలను అత్యంత శ్రద్ధగా గమనించిన మంత్రివర్యులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల దాకా వేగంగా మరియు పారదర్శకంగా తీసుకువచ్చే దిశగా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామానికి అభివృద్ధి చేరాలి అన్నదే మా ప్రభుత్వ ధ్యేయం. విద్య, వైద్యం, రవాణా, తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి కోసం చర్యలు చేపడుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పోరలి సొసైటీలో రికార్డులు పరిశీలన



దత్తిరాజేరు, జూలై 31 ప్రభాతవార్త

పోరలి వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వంగపండు అలివేణి గురువారం సొసైటీకి వెళ్లి సీఈఓ బలరాం, సిబ్బందికి సలహాలు సూచనలు తెలిపారు కార్యాలయంలో రికార్డులన్నీ కరెక్ట్‌గా ఉండాలని రైతులతో సత్సంబంధాలు మెరుగుపరుచుకోని సొసైటీని మంచి లాభాల్లోకి తీసుకురావాలని సీఈఓకి, సిబ్బందికి తెలిపారు సొసైటీ కి సంబంధించిన ఏ సమస్య వచ్చిన మా దృష్టిలో పెడితే రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు టిడిపి సీనియర్ నాయకులు కొండపల్లి కొండలరావు దృష్టిలో పెట్టి సమస్యను పరిష్కారం కొరకు మా ప్రయత్నం చేస్తానన్నారు మాపై ఎంత నమ్మకంతో అప్పజెప్పిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించుకుంటూ మా వలన కానీ మీ వలన కానీ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావుకు చెడ్డ పేరు రాకుండా చూడాలని సూచించారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా**
Bank of Baroda
టెక్కలి బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్

**డిమాండ్ నోటీసు**
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత: శ్రీ రామపాత్రుని రామారావు, తండ్రి : కృష్ణమూర్తి రామపాత్రుని, ఇ.నెం. 1-139, పెద్ద వీధి, కొత్త అగ్రహారం, నందిగం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532220.
సహ-ఋణగ్రహీత: శ్రీమతి రామపాత్రుని అరుణ కుమారి, భర్త : రామపాత్రుని రామారావు, ఇ.నెం. 1-139, పెద్ద వీధి, కొత్త అగ్రహారం, నందిగం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532220.
విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, టెక్కలి బ్రాంచ్ మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - బరోడా హోమ్ లోన్ స్కీమ్ ప్రకారం టెర్మ్‌లోన్ - 59350600002300 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.05-05-2025న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.30-04-2025 నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఏ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం తేది.05.05.2025 నాటికి రూ.5,72,875/- (అక్షరాల ఐదు లక్షల డెబ్బై రెండు వేల ఎనిమిది వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) + వర్తించని వడ్డీ రూ.929.32 పై (అక్షరాల తొమ్మిది వందల ఇరవై తొమ్మిది రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే) + అన్‌సర్వీస్డ్ వడ్డీ రూ.20,185.13 పై (అక్షరాల ఇరవై వేల నూట ఎనభై ఐదు రూపాయల పదమూడు పైసలు మాత్రమే) + కాంపౌండింగ్ వడ్డీ రూ.37/- (అక్షరాల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.06-05-2025 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తి వివరములు:
శ్రీకాకుళం జిల్లా, టెక్కలి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, నందిగం మండలం, పెద్ద తామరపల్లి గ్రామం & పంచాయితీ, సర్వే నెం.28/3సి/1, ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, టెక్కలి రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, సర్వే నెం.28/3సి/1 లోని శ్రీకాకుళం జిల్లా, నందిగం మండలం, పెద్ద తామరపల్లి గ్రామం & పంచాయితీ వద్ద 79.40 చ॥గ॥లు ఖాళీ స్థల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ రూఫ్డ్ నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీ రామపాత్రుని రామారావు గారి పేరున కలదు. స్థలమునకు కొలతలు : తూర్పు నుండి పడమర : 13 అ॥లు లేదా 3.564 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం : 55 అ॥లు లేదా 16.756 మీ॥లు. మొత్తం స్థల విస్తీర్ణం : 79.40 చ॥గ॥లు., హద్దులు: తూర్పు : షెడ్యూలు స్థలమునకు వెనుక వైపున ఉన్న అతని సొంత స్థలమునకు వెళ్ళుటకు హక్కుదారు వదిలి పెట్టిన దారి, దక్షిణం : తామరపల్లికి పోవు ఆర్ & బి రోడ్డు, పడమర : తమిరే దుర్యోదన గారికి చెందిన మాగాణి భూమి, ఉత్తరం : హక్కుదారుని ఖాళీ స్థలం.
సేల్ డీడ్ నెం.2285/2017, తేది.24 అక్టోబర్, 2017 ప్రకారం శ్రీ రామపాత్రుని రామారావు, తండ్రి : కృష్ణమూర్తి గారి పేరున కలదు.
తేది : 05-05-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : టెక్కలి బ్యాంక్ ఆఫ్ బరోడా



**బ్యాంక్ ఆఫ్ బరోడా**
Bank of Baroda
టెక్కలి బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్

**డిమాండ్ నోటీసు**
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత: శ్రీ బగతి మల్లిబాబు, తండ్రి : లక్ష్మీనారాయణ, ఇంటి నెం. 1470, సాయి నగర్, వడమా, పాలకొండ, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532440.
విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, టెక్కలి బ్రాంచ్ మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - బరోడా హోమ్ లోన్ ప్రకారం టెర్మ్‌లోన్ - 59350600000203, బరోడా పర్సనల్ లోన్ - కోవిడ్ - ఎగైనెస్ట్ హోమ్‌లోన్ ప్రకారం టెర్మ్‌లోన్ - 59350600001087 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.05-05-2025న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.27-10-2021 నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఏ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం తేది.05.05.2025 నాటికి రూ.13,83,802/- (అక్షరాల పదమూడు లక్షల ఎనభై మూడు వేల ఎనిమిది వందల రెండు రూపాయలు మాత్రమే) + వర్తించని వడ్డీ రూ.4,31,531.26 పై (అక్షరాల నాలుగు లక్షల ముప్పై ఒక్క వేల ఐదు వందల ముప్పై ఒక్క రూపాయల ఇరవై ఆరు పైసలు మాత్రమే) + అన్‌సర్వీస్డ్ వడ్డీ రూ.20,042.13 పై (అక్షరాల ఇరవై వేల నలభై రెండు రూపాయల పదమూడు పైసలు మాత్రమే) + కాంపౌండింగ్ వడ్డీ రూ.2,15,766/- (అక్షరాల రెండు లక్షల పదిహేను వేల ఏడు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) + తేది.06-05-2025 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తి వివరములు:
ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, టెక్కలి గ్రామ పంచాయితీ & మండలం, టెక్కలి రిజిస్ట్రేషన్ సబ్-డివిజన్ పరిధిలో, చిన చాకలి (రజక) వీధి ఉత్తరం వైపున ప్రస్తుతం 19వ వార్డు & 10వ వార్డు (పూర్వపు), సర్వే నెం.409/1 లోని మరియు శ్రీకాకుళం జిల్లా టెక్కలి గ్రామ పంచాయితీ & మండలం, రఘునాథపురం గ్రామంలో 104.70 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి అందు నిర్మించిన అసెస్మెంట్ నెం.6038/2016-17, ఇంటి సర్వీస్ కనెక్షన్ (హెచ్‌ఎస్‌సి) నెం.9287 (పాతబూ, నెం.10349 (క్రొత్త), డోర్ నెం.19-263 (పాత), 19-248 (క్రొత్త) తో గల క్రింది మరియు మొదటి అంతస్తులతో గల నివాస ఆర్‌సిసి స్లాబ్ రూఫ్డ్ భవనం యావత్తు ఆస్తి శ్రీ బగతి మల్లిబాబు గారి పేరున కలదు. స్థలం & భవనమునకు హద్దులు : తూర్పు నుండి పడమర : 10¼ అ॥లు లేదా 3.126 మీ॥లు (తూర్పు వైపు గోడ యొక్క పూర్తి హక్కులతో & పడమర వైపు గోడ యొక్క సగం హక్కులతో సహా), ఉత్తరం నుండి దక్షిణం: 92 అ॥లు లేదా 28.060 మీ॥లు. భవన నిర్మాణ కొలతలు : క్రింది అంతస్తు : 10¼' x 52' = 533 చ॥ అ॥లు, మొదటి అంతస్తు : 10¼' x 52' = 533 చ॥ అ॥లు.
ఇంటి వెనుక ప్రాంగణంలో లెట్రీన్ & బాత్‌రూమ్ స్లాబ్ : 10'x7' = 70 చ॥అ॥లు, తదుపరి ముందు మరియు వెనుక భాగాలలో ప్రహరీ గోడ నిర్మించబడినది, ముందు భాగంలో మెట్లు, వెనుక ప్రాంగణంలో నీటి బావి & మోటారు మొ॥నవి, పైన వివరించిన విధంగా మొత్తం ఆస్తిని కలిగి ఉంటుంది. ఆస్తికి హద్దులు: తూర్పు: ఈగలాడ తవితమ్మ గారి ఖాళీ స్థలం, దక్షిణం : పంచాయితీ రోడ్డు, పడమర : దాసరి సీతమ్మ గారి స్లాబ్డ్ ఇల్లు, ఉత్తరం : ప్రభుత్వ కాలనీ.
సేల్ డీడ్ నెం.2337/2018, తేది.28 ఆగస్టు, 2018 ప్రకారం శ్రీ బగతి మల్లిబాబు, తండ్రి : లక్ష్మీనారాయణ గారి పేరున కలదు.
తేది : 05-05-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : టెక్కలి బ్యాంక్ ఆఫ్ బరోడా

# కెనడియన్ ఓపెన్‌లో ఒడిదుడుకుల్లో జెస్సికా



**న్యూఢిల్లీ:** కెనడీయన్ ఓపెన్-2025లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన జెస్సికా పెగులా ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తన తొలి మ్యాచ్‌లో మరియా సక్కారి చేతిలో జెస్సికా పెగులా పూర్తిగా ఓడిపోయింది. అయితే రెండవ రౌండ్‌లో మాత్రం సక్కారిని అధిగమించి జెస్సికా ముందుకెళ్లింది. మాంట్రియల్‌లో గురువారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఒక గంటా 32 నిమిషాల్లో 7-5, 6-4 తేడాతో విజయం సాధించి తొలి సెట్‌లో ఐదు సెట్ పాయింట్లను కాపాడుకుంది. వింబుల్డన్ మరియు వాషింగ్టన్ ఓపెన్‌లలో వరుసగా తొలి రౌండ్ పరాజయాల తర్వాత ఈ అమెరికన్ అమ్మాయి జెస్సికా ఆటలోకి అడుగు పెట్టింది. తొలి సెట్‌లోని మూడో గేమ్‌లో మూడో సీడ్ సక్కరిని బ్రేక్ చేసింది, కానీ ఆమె ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసిన పెనుగులా ఆధిక్యం సంపాదించి తదుపరి నాలుగు గేమ్‌లను గెలుచుకుంది. పెగులా ఇలా తిరిగి విజయం సాధించినప్పటికీ, సక్కరికి మొదటి సెట్‌లో సర్వ్ చేసే అవకాశం లభించింది, కానీ ప్రపంచ నాలుగో నంబర్ క్రీడాకారిణి తనను తాను సజీవంగా ఉంచుకోవడంతో ఆమె తన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. తదుపరి గేమ్‌లో సక్కరిని బ్రేక్ చేయడం ద్వారా పెగులా సద్వినియోగం చేసుకుని తర్వాత సెట్‌ను ముగించింది, రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఈమె రెండవ సెట్‌ను విరామంతో ప్రారంభించి, ఐదవ గేమ్‌లో మళ్ళీ అదే చేసింది, అయితే కొద్దిసేపటికే సక్కరి తిరిగి తన విజయాన్ని నమోదు చేసుకుంది.

# ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో 13 యేళ్ల తర్వాత భారత్‌కు కాంస్యం



**న్యూఢిల్లీ:** ప్రపంచ స్క్వాష్ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో 13 సంవత్సరాల తర్వాత భారత్ తొలి బాలుర జట్టు పతకాన్ని సాధించింది. ఈజిప్టులోని న్యూ కైరోలో గురువారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత జూనియర్ బాలుర టీం కాంస్య పతకాన్ని గెలుచుకుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన తర్వాత సెమీఫైనల్స్‌లో రెండో సీడ్ అమెరికా చేతిలో భారత్ ఓడిపోయింది. చివరికి ఈ టోర్నమెంట్ నుండి కాంస్య పతకాన్ని సాధించింది. అంతకుముందు, గత సంవత్సరం ఫైనలిస్ట్ అయిన దక్షి ణ కొరియాను క్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ జట్టు ఓడించింది, యుషా నఫీస్, కెఎస్ అరిహంత్ చేసిన రెండు మ్యాచ్‌ల విజయాలతో 2-1 ఆధిక్యంతో చివరి నాలుగు స్థానాల్లో తమ స్థానాన్ని నిర్ధారించుకుంది. ఈ టైలో ఒక్క ఆట కూడా గెలవకపోవడంతో అమెరికా భారత జట్టుకు చాలా కఠిన పరీక్షగా నిలిచింది. మరోపక్క కెఎస్ అరిహంత్, పిఆర్ సందేశ్ ఇద్దరూ వారి వారి వరుస మ్యాచ్‌లలో ఓడిపోయారు. సందేశ్ కేవలం 26 నిమిషాల్లోనే అలెగ్జాండర్ డార్ట్నెల్ చేతిలో 0-3 (3-11, 2-11, 5-11) తేడాతో ఓడిపోయాడు. అలాగే అరిహంత్ 28 నిమిషాల పాటు జరిగిన పోటీలో జాక్ ఎల్రియాని చేతిలో 0-3 (6-11, 4-11, 7-11) తేడాతో ఓడిపోయాడు. ఇంతలో, ఈజిప్ట్ చేతిలో క్వార్టర్ ఫైనల్ ఓడి పతక రేసు నుండి నిష్క్రమించిన భారత బాలికల జట్టు, కెనడాపై 5 నుండి 8వ స్థానం వరకు ప్లే ఆఫ్ టైను 2-0 తేడాతో కైవసం చేసుకుంది. అనాహత్ సింగ్ (3-0), అనికా దూబే (3-1) ఇద్దరూ వరుసగా స్ప్రింగ్ మా, జోయెల్ కిమ్‌లపై గెలిచి, భారత బాలికల టాప్6 స్థానానికి చేరారు.

# మకావు ఓపెన్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు తరుణ్, లక్ష్య

## ఆయుష్, ధ్రువ్-తనీషా జంట ఓటమి

**న్యూఢిల్లీ:** మకావు ఓపెన్-2025లో పురుషుల సింగిల్స్‌లో భారత్‌కు చెందిన మన్నేపల్లి తరుణ్, లక్ష్యసేన్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా, మిక్స్‌డ్ విభాగంలో ఆయుష్, ధ్రువ్ తనీషా జోడీ ఓటమిపాలైంది. గురువారం జరిగిన వరల్డ్ టూర్ సూపర్ 300 ఈవెంట్ మకావు ఓపెన్‌లో చైనాలోని హాంకాంగ్‌కు చెందిన టాప్ సీడ్ లీ చెయుక్ యియును ఓడించి, తరుణ్ ఈ సీజన్‌లో రెండోసారి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. గంటసేపు జరిగిన పోరాటంలో భారత ఆటగాడు 23 ఏళ్ల తరుణ్, ప్రపంచ 15వ ర్యాంకర్ లీని 19-21, 21-14, 22-20 తేడాతో ఓడించాడు. ప్రపంచ 47వ ర్యాంకర్ తరుణ్ ఈ ఏడాది సూపర్ 300 టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడం ఇది రెండోసారి. ఫిబ్రవరిలో జరిగిన జర్మన్ ఓపెన్‌లో అతను అదే దశకు చేరుకున్నాడు. సెమీఫైనల్లో స్థానం కోసం తదుపరి





ప్రపంచ నం. 87 చైనాకు చెందిన హు ఝె ఆన్‌తో తలపడతాడు. అలాగే కామన్వెల్త్ గేమ్స్ ఛాంపియన్, రెండవ సీడ్ లక్ష య్, ఇండోనేషియాకు చెందిన చికో ఆరా ద్వి వార్డోయోను 21-14, 14 -21, 21-17 తేడాతో గంటా ఏడు నిమిషాల్లో ఓడించాడు. 23 ఏళ్ల లక్ష య్ క్వార్టర్ ఫైనల్స్‌లో మరో ఇండోనేషియాకు చెందిన యోహానెస్ సౌత్ మార్సెలినో లేదా చైనాకు చెందిన జు జువాన్ చెన్‌తో తలపడతాడు. అయితే, ఏడో సీడ్ భారత ఆటగాడు శెట్టి ఆయుష్ మలేషియాకు చెందిన జస్టిన్ హోహ్ చేతిలో 21-18, 21-16 తేడాతో ఓడిపోయాడు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో ఐదో సీడ్ భారత ద్వయం ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో తొలి గేమ్‌ను గెలుచుకున్న తర్వాత మలేషియాకు చెందిన జిమ్మీ వాంగ్-లై పీ జింగ్ చేతిలో ఓడిపోయారు. అలాగే మహిళల సింగిల్స్‌లో, యువ క్రీడాకారిణి రక్షి త శ్రీ సంతోష్ రామ్‌రాజ్ 51 నిమిషాల పోటీలో ఓడిపోయే ముందు థాయిలాండ్‌కు చెందిన రెండవ సీడ్ బుసానన్ ఒంగ్‌బమ్‌రుంగ్‌ఫాన్‌ను ఓడించి నిర్ణయాత్మక రౌండ్‌కు చేరుకుంది.






# భారత్, పాక్ మ్యాచ్ రద్దు

## టోర్నీ నుంచి వైదొలగిన టీమిండియా

## ఫైనల్‌కు దూసుకెళ్లిన పాకిస్థాన్

**న్యూఢిల్లీ:** వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్)-2025 నుంచి భారత్ ఛాంపియన్స్ టీమ్ వైదొలిగింది. దాయాది పాకిస్థాన్‌తో సత్ సంబంధాలు లేకపోవడం, సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో దాయాది జట్టుతో సెమీఫైనల్ మ్యాచ్ ఆడటానికి టీమిండియా ఆటగాళ్లు నిరాకరించారు. ఈ నేపథ్యంలో గురువారం భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగలేదు. దీంతో పాకిస్థాన్ నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్‌లో మరోసారి పాకిస్థాన్‌తో తలపడాల్సి రావడంతో టీమిండియా కెప్టెన్ యువరాజ్ సింగ్, శిఖర్ ధావన్, హర్భజన్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్, యూసుఫ్ పఠాన్ తదితర ఆటగాళ్లు తమ పాత వైఖరికే కట్టుబడి తాము పాక్‌తో ఆడబోమని స్పష్టంచేశారు. ఈ పరిణామం ఇప్పటికే ఉత్కంఠగా మారిన ఈ టోర్నమెంట్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో ఈ నెల 31న భారత్ ఛాంపియన్స్, పాకిస్థాన్ ఛాంపియన్స్ మధ్య సెమీఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఇటీవల పహల్గాం దాడి అనంతరం భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రికత్తలు నెలకొన్న విషయం తెలిసిందే. అప్పటినుంచి భారత్, పాకిస్థాన్ మధ్య ఎలాంటి మ్యాచ్‌లు జరగడం లేదు. డబ్ల్యూసీఎల్ 2025 టోర్నీలో లీగ్ దశలో కూడా పాకిస్థాన్‌తో ఆడేందుకు భారత్ ప్లేయర్స్ నిరాకరించారు. దాంతో ఆ మ్యాచ్‌ను రద్దు చేసి ఇరు జట్లకూ చెరో పాయింట్ ఇచ్చారు. ఇప్పుడు సెమీఫైనల్ మ్యాచ్ కూడా ఆడబోమని స్పష్టం చేయడంతో పాటు, భారత జట్టు అధికారికంగా టోర్నీ నుంచి తనంతతానుగా వైదొలిగింది. టోర్నీ స్పాన్సర్ ఈజ్‌మైట్రిప్ కూడా మ్యాచ్ స్పాన్సర్షిప్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. ఇక యువరాజ్ సింగ్ నాయకత్వంలోని భారత్ ఛాంపియన్స్ టీమ్ వెస్టిండీస్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో గెలిచి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంను దక్కించుకుని సెమీస్‌కు దూసుకొచ్చింది. దీంతో తదుపరి పాకిస్థాన్‌తో సెమీఫైనల్ మ్యాచ్ భారత్ ఆడాల్సి ఉండగా, అది రద్దయింది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య రెండో సెమీఫైనల్ జరగనుంది. ఆగస్టు 2న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. టోర్నీలో మొత్తం ఆరు టీమ్స్ తలపడ్డాయి.

# వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో.. ఫైనల్స్‌కు భారత్ మహిళలు

## ఖాతాల్లో నాలుగు పతకాలు ఖరారు

**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో నలుగురు భారతీయ మహిళలు ఫైనల్స్‌కు చేరుకుని బంగారు పతక పోటీలకు దూసుకెళ్లారు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లో జరిగిన అండర్ 17 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళల ఫ్రీస్టైల్ రెజ్లర్లు అద్భుతమైన ఆరంభాన్ని సాధించారు. ఐదుగురు రెజ్లర్లలో నలుగురు తొలి రోజున ఫైనల్స్‌కు చేరుకున్నారు. రచన (43 కిలోలు), మోని (57 కిలోలు), అశ్విని విష్ణోయ్ (65 కిలోలు), కాజల్ (73 కిలోలు) తమ ప్రాథమిక రౌండ్ పోటీలలో ఆధిపత్య విజయాలతో ఫైనల్స్‌కు చేరుకున్నారు. అండర్ 17 ప్రపంచ ఛాంపియన్ (69 కిలోల) తదుపరి, కాజల్ వరుసగా రెండవ ఎడిషన్‌లో అండర్ 17 ఫైనల్‌కు చేరుకుంది. నాలుగు బౌట్‌లలో మూడింటిని పిన్‌ఫాల్ నిర్ణయంతో గెలుచుకోవడం, నాల్గవ బౌట్‌లో కూడా, ఆమె సెమీస్‌లో అమెరికాకు చెందిన ఎల్లా జో పాలిల్లోపై 11-0 తేడాతో ఆధిపత్య సాంకేతిక ఆధిపత్యాన్ని నమోదు చేసింది. మరోవైపు, అశ్విని సాంకేతిక ఆధిపత్యంలో రెండు విజయాలతో ప్రారంభించింది. క్వార్టర్ ఫైనల్‌లో పిన్‌ఫాల్ విజయంతో, సెమీస్‌లో లిలి ఎర్మోఖినాపై 7-0 తేడాతో విజయం సాధించింది. ఆసియా అండర్ 17 ఛాంపియన్ మోని కూడా క్వార్టర్ ఫైనల్‌లో తన రొమేనియన్ ప్రత్యర్థిని ఓడించి, సెమీ ఫైనల్‌లో అలీనా బరోవాపై 7-0 తేడాతో మరో సునాయాస విజయాన్ని సాధించింది. ఇక రచనా క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో ఈజిప్ట్‌కు చెందిన మారేమ్ అబ్దేలాల్‌పై విజయాన్ని సాధించింది. కానీ సెమీస్‌లో అమెరికాకు చెందిన మాడిసన్ హీలేపై 1-1 తేడాతో విజయాన్ని నమోదు చేయడానికి తీవ్రంగా పోరాడాల్సి వచ్చింది. ఏకైక భారతీయ రెజ్లర్ కోమల్ వర్మ (49 కిలోలు) ఫైనల్స్‌కు చేరుకోలేకపోయింది. ఆమె ప్రత్యర్థి, అమెరికాకు చెందిన మోర్గాన్ టర్నర్ ఫైనల్‌కు చేరుకోవడంతో, రెపెచేజ్ ద్వారా కోమల్ కాంస్య పతకాన్ని గెలుచుకునే రెండవ అవకాశం ఉంటుంది.



# ఐదేళ్ల కనిష్టానికి పసిడి డిమాండ్!

**న్యూఢిల్లీ, జూలై 31:** అధిక ధరల కారణంగా పసిడి వన్నె తగ్గుతోంది. 2025లో బంగారం వినియోగం ఐదేళ్ల కనిష్ఠానికి పడిపోనుందని ప్రపంచ స్వర్ణ మండలి గురువారం వెల్లడించింది. పసిడి పెట్టుబడుల్లో స్వల్ప డిమాండ్ ఉన్నప్పటికీ.. పెద్దగా ప్రభావం చూపడం లేదని పేర్కొంది.ప్రపంచంలోనే రెండో అతిపెద్ద వినియోగదారు అయిన భారత్‌లో ఈ ఏడాది గోల్డ్ డిమాండ్ 600 నుంచి 700 మెట్రిక్ టన్నుల వరకూ ఉండొచ్చని అంచనా వేసింది. ఇది 2020 నాటి కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. గతేడాది బంగారం గిరాకీ 802.8 టన్నులుగా ఉందని స్వర్ణమండలి రీజినల్ సీఈఓ సచిన్ జైన్ వెల్లడించారు. ధరలు స్థిరంగా ఉంటే.. 2025లో డిమాండ్ 700 టన్నుల వరకూ ఉండొచ్చని, అయితే భౌగోళిక, రాజకీయ అంశాల ప్రభావంతో అది సాధ్యం కాకపోవచ్చని చెప్పారు. జూన్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర లక్ష దాటింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 28 శాతం పెరుగుదల కనిపించింది. మునుపటి ఏడాదితో పోల్చుకుంటే.. ఈ ఏప్రిల్-జూన్‌లో బంగారం వినియోగం 10



శాతం పడిపోయింది. ఆభరణాల డిమాండ్ 17 శాతం తగ్గగా, అదే సమయంలో పెట్టుబడి డిమాండ్ 7శాతం పెరిగింది. 2024లో సెప్టెంబర్ త్రైమాసికంతో 248.3 టన్నుల గిరాకీ ఉండగా.. ఈ ఏడాది ఇదే సమయానికి ఆ మొత్తంలో తగ్గుదల ఉండొచ్చని పేర్కొంది. మరోపక్క.. ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న అస్థిర పరిస్థితుల్లో ఇన్వెస్టర్లకు ఇది ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గంగా ఉంది. ఈ డిజిటల్ యుగంలో గోల్డ్ ఈటీఎఫ్‌లకు మంచి ఆదరణ ఉందని జైన్ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. రికార్డు ధరల కారణంగా వినియోగదారులు చిన్నపాటి, తేలికైన ఆభరణాల వైపు మొగ్గుచూపుతున్నారు. వివాహాల కారణంగా కొనుగోళ్లు పెరగొచ్చనే అంచనాలు న్నాయి.

# భారత్ వృద్ధికి ఢోకా లేదు: ఐఎంఎఫ్ అంచనా

**న్యూఢిల్లీ, జూలై 31:** భారత వృద్ధి రేట్లపై క్రమంగా అంచనాలు పెరుగుతున్నాయి. ఇటీవల ఐఎంఎఫ్ దేశ జిడిపి 6.4శాతం మేర పుంజుకోగలదని అభిప్రాయపడింది. తాజాగా పలువురు ఆర్థికవేత్తలు కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వృద్ధి 6.5శాతం పెరుగుతుందని అంచనా వేసింది. ఇందుకు ప్రధానంగా అనుకూలమైన వడ్డీ రేట్లు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఆదాయ పన్ను తగ్గింపు, పట్టణ డిమాండ్ పెరిగే అవకాశం వంటివి సహకరిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 3.7శాతం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉంటుందని భారతీయ రిజర్వ్ బ్యాంకు తెలిపింది. ఫలితంగా ఆర్‌బిఐ ఎంపిసి కీలక రేట్లలో మరో 25-50 బేసిస్ పాయింట్ల కోతకు నిర్ణయం తీసుకోవచ్చని పిడబ్ల్యూసి ఆర్థికవేత్తలు రానెన్ బెనర్జీ, మనోరంజన్ పటానాయక్ తెలిపారు. వడ్డీరేట్ల తగ్గింపు, పన్ను ఉపశమనం ఆర్థిక వ్యవస్థపై ఇప్పటికిప్పుడు కాకపోయినా ఆలస్యంగానైనా




సానుకూల ప్రభావం చూపుతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ పరిణామాల కారణంగా 2025-26 రెండో త్రైమాసికంలో కార్పొరేట్ త్రైమాసిక ఫలితాలు అంతకుముందు కంటే మెరుగ్గా నమోదయ్యే అవకాశాలున్నాయి. ఆర్థిక వృద్ధి స్థిరంగా ఉండేలా చూసుకోవడానికి ప్రభుత్వం వచ్చే దశాబ్దం పాటు మౌలిక సదుపాయాల పెట్టుబడుల విషయంలో ఇదే ఊపును కొనసాగించాల్సిన అవసరం ఉందని బెనర్జీ స్పష్టం చేశారు. మరోవైపు, గ్రామీణంలో పెరుగుతున్న వేతనాలు ఆ ప్రాంతాల్లో వినియోగాన్ని పెంచుతుందని, తద్వారా మొత్తం ఆర్థిక కార్యకలాపాలకు ది మద్దతు ఇస్తుందని రానెన్ బెనర్జీ తెలిపారు. సాధారణం కంటే ఎక్కువ రుతుపవనాలు వ్యవసాయ రంగానికి ప్రయోజనం చేకూరుస్తాయని, గ్రామీణ డిమాండ్‌ను మరింత పెంచుతాయని ఆయన అన్నారు. అయితే ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చితి వల్ల ఈ రంగం ఎగుమతులపై ఒత్తిడి ఉందని ఆయన పేర్కొన్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, జూలై 31:** భారత ఎగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో బెంచ్ మార్క్ ఇండియన్ ఈక్విటీ సూచీలు గురువారం అస్థిర సెషన్‌లో ప్రతికూలంగా ముగిసాయి. సెన్సెక్స్ 296.28 పాయింట్లు నష్టపోయి 81,185.58 పాయింట్ల వద్ద నిలిచింది. గురువారం ఈ సూచి 81,803.27 నుంచి 80,695.15 పాయింట్ల శ్రేణిలో ట్రేడ్ అయింది. నిఫ్టీ50 కూడా 86.70 పాయింట్లు నష్టపోయి 24,768.35 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా స్టీల్, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.70-1.34 శాతం రేంజ్‌లో ముగిశాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఎటర్నల్, ఐటిసి, కోటాక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్ల 3.61శాతం వరకు లాభపడ్డాయి. నిఫ్టీ స్మాల్ క్యాప్ 100, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీలు వరుసగా 1.05 శాతం, 0.93శాతం నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఎఫ్ఎంసిజి ఇండెక్స్ మార్కెట్ ధోరణులను అధిగమించి ఇమామీ, హిందుస్థాన్ యూనిలీవర్ నేతృత్వంలో 1.44శాతం లాభాలతో స్థిరపడింది. నిఫ్టీ ఫార్మా మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, హెల్త్ కేర్ సూచీలు ఒక శాతానికి పైగా నష్టాల్లో ముగిసాయి.


# పేటిఎం, గూగుల్‌పేకు ఐసిఐసిఐ ఝలక్

**ముంబై, జూలై 31:** యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. గల్లీ దుకాణాల దగ్గర్నుంచి మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు సిద్ధమైంది ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలిసింది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్‌పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలు చేయనున్నట్లు సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్ లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్‌పేమెంట్లు నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు ఐసీఐసీఐ తమ నోటీసులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐబ్యాంకు భరిస్తోంది. ఈక్రమంలోనే ఖర్చులభారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ, యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు.




# అదానీ ఎంటర్‌ప్రైజెస్ రాబడులు రూ.28 వేల కోట్లు!

**ముంబయి, జూలై 31:** అదానీ ఎంటర్‌ప్రైజెస్ తొలి త్రైమాసికంలో 49.5శాతం సమిష్టిలాభంలో క్షీణత చూపించింది. తొలి త్రైమాసికంలో కంపెనీకి 734.41కోట్లు మాత్రమే వచ్చిందని ప్రకటించింది. ఏడాదిక్రితం ఇదేకాలంలో రూ.1454.50 కోట్లు నికరలాభం ఆర్జించిన సంస్థ ఈ ఏడాది గణనీయంగా క్షీణించింది. క్రమానుగతంగా చూస్తే లాభాలు సుమారు 80శాతానికిపైగా తగ్గాయని నిపుణులు చెపుతున్నారు. గత త్రైమాసికంలో కంపెనీ అనూహ్యంగా లబ్దిపొందింది. 3286 కోట్లు తన కోశా గారానికి రావడంతో లాభాలు పెరుగుదలను దోహదం చేసింది. ఇక మొత్తం రాబడులు పరంగాచూస్తే 9.7శాతం పెరిగి 27,961 కోట్లకు చేరాయి. అదే త్రైమాసికం వారీగాచూస్తే స్వల్ప వృద్ధి నమోదుచేసింది. 3.6శాతం మాత్రమేనని తేలింది. మొత్తంగా రాబడులుపరంగా వార్షిక పద్ధతిలో చూస్తే 13.7శాతం తగ్గాయి. ధరల్లో హెచ్చుతగ్గులు, సమీకృతవనరుల యాజమాన్యం, వాణిజ్య గనుల తవ్వకాలు వంటి వాటిలో నెలకొన్న ఒడిదొడుకులే రాబడులు కొంతమేర తగ్గాయి. ఇక నిర్వహణలాభం వరకూ చూస్తే 12శాతం తగ్గి 3786 కోట్లుగా ఉంది. ఈ మొత్తంలో 74శాతం అంటే 2800 కోట్లు అదానీ ఎంటర్ ప్రైజెస్ ఇంక్యుబేటిక్ బిజినెస్‌ల నుంచి వచ్చిందే. గ్రీన్ హైడ్రోజెన్, ఎయిర్ పోర్టులు,రోడ్లు, డేటా సెంటర్ ప్లాట్‌ఫామ్‌ల బిజినెస్‌లలో ఐదుశాతం పెరిగినట్లు కంపెనీ వెల్లడించింది. జూన్ మాసాంతానికి కంపెనీ బాహ్యరుణాలు 52,667 కోట్లుగా ఉన్నాయి. అదే గత మార్చిలో 49,306 కోట్లనుంచి గణనీయంగా సమీకరించింది. మొత్తం రుణాల్లో 60శాతం ఎయిర్‌పోర్టులు, రోడ్లు, కొత్త పారిశ్రామిక పార్కుల్లోనే పెట్టుబడులుగా పెట్టింది. ఈ విభాగంలో 2026 నుంచి రాబడులు నగదు లభ్యత పెరుగుతుందన్న అంచనాలతో ఈ విభాగాలకు ఆదాని ప్రాధాన్యతనిచ్చింది.




# వాణిజ్యం

## భారీ ఆఫర్లు వచ్చినా 'థింక్ మిషన్'కే మొగ్గు

**వాషింగ్టన్, జూలై 31:** ఇప్పుడిది కృత్రిమ మేధ యుగం. ఏఐ టాలెంట్ ఎక్కడ ఉన్నా లాగేసేందుకు టెక్ దిగ్గజాలు భారీ ఆఫర్లతో ఊరిస్తున్నాయి. కానీ ఓ ఏఐ స్టార్టప్ ఉద్యోగులు మాత్రం ఆ వలలో చిక్కలేదు. తమ సంస్థను నడిపిస్తోన్న మీరా మురాటీని ఒక్కరు కూడా విడిచివెళ్లలేదు. 2025 ఫిబ్రవరిలో థింకింగ్ మెషిన్స్ ల్యాబ్‌ను మీరా మురాటీ ఏర్పాటు చేశారు. మెటా, మిస్ట్రాల్, ఓపెన్‌ఏఐ వంటి కంపెనీల్లో పనిచేసిన 30 మంది పేరు పొందిన ఏఐ నిపుణులను ఆమె నియమించుకుంది. ఈ సంస్థలోని నైపుణ్యం మెటా (ఫేస్‌బుక్) దృష్టిని ఆకర్షించింది. దాంతో అక్కడ పనిచేసే ఏఐ నిపుణులను తనవైపు లాగేసుకునేందుకు మెటా ప్రయత్నించిందని, 10 మందికి పైగా ఉద్యోగులకు భారీ ఆఫర్లు ఇచ్చిందని ఓ కథనం వెల్లడించింది. ఈ ఏఐ నిపుణులకు 200 మిలియన్ల డాలర్ల నుంచి 500 మిలియన్ల డాలర్ల వరకు



మెటా ఆఫర్ చేసింది. ఓ ఉద్యోగికైతే ఏకంగా 1 బిలియన్ డాలర్లు (రూ.8,755 కోట్లు) ఇచ్చేందుకు కూడా సిద్ధమైంది. కొంతమందితో మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ నేరుగా సంప్రదింపులు జరిపారట కూడా. ఆ థింకింగ్ మెషిన్స్ ల్యాబ్‌ను పెట్టి సంవత్సరం కూడా కాలేదు. దాని నుంచి ఏ ఒక్క ఉత్పత్తి కూడా ఇంతవరకు మార్కెట్‌లోకి విడుదలవలేదు. కానీ ఆ సిబ్బంది మాత్రం మురాటీపై విశ్వాసం ప్రదర్శించారని ఆ కథనం వెల్లడించింది. ఇప్పుడు ఆ సంస్థ మార్కెట్ విలువ 12 బిలియన్ డాలర్లుగా ఉంది. మీరా మురాటీ అల్బేనియాలోని వ్లోర్ అనే పట్టణంలో జన్మించారు. స్కూలింగ్ అంతా అక్కడే పూర్తిచేసిన ఆమె.. పైచదువుల కోసం తన 16వ ఏట కెనడాలోని వాంకోవర్ ఐస్లాండ్‌కు వెళ్లిపోయారు. ఆ దేశంలోనే పైచదువులు పూర్తి చేశారు. చదువు పూర్తయ్యాక 2011లో గోల్డ్‌మన్ శాక్స్‌లో ఇంటర్న్‌గా కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత టెస్లాలో మూడేళ్ల పాటు పనిచేసింది ఆమె.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.